RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




26 నవంబర్ 2024 మంగళవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:150

# అదానీ ఫౌండేషన్ ప్రకటించిన నిధులను బదిలీ చేయొద్దు

**కేంద్రం వద్ద ఉన్న పెండింగ్ అంశాలపై మంగళవారం రాష్ట్ర ఎంపీలతో ఢిల్లీలో చర్చిస్తాం సీఎం రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధుల కింద ఆదానీ ఫౌండేషన్ ప్రకటించిన వంద కోట్ల రూపాయల విరాళాన్ని స్వీకరించకూడదని నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. అదానీ గ్రూపునకు సంబంధించి ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు, వివాదాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు.

మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , దుద్దిళ్ల శ్రీధర్ బాబు , పొంగులేటి శ్రీనివాసరెడ్డి , సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ఎమ్మెల్యే మందుల సామేల్ , ఇతర నేతలతో కలిసి ముఖ్యమంత్రి మీడియా సమావేశంలో మాట్లాడారు.

అదానీ గ్రూపునకు సంబంధించి దేశ విదేశాల్లో దుమారం చెలరేగడం, ఆరోపణలు, ప్రత్యారోపణలు, చర్చోపచర్చలకు దారితీసిన తరుణంలో అలాంటి వివాదాల్లో తెలంగాణను చేర్చడం ఇష్టంలేక మంత్రులందరం కలిసి అదానీ ఫౌండేషన్ విరాళాన్ని స్వీకరించరాదని నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు.

పభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు... యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ కి ప్రకటించిన నిధులను బదిలీ చేయరాదని అదానీ ఫౌండేషన్ చైర్ పర్సన్‌కు పరిశ్రమల శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి గారు ఈనెల 24 వ తేదీన లేఖ రాశారు.

అదాని ఫౌండేషన్‌కు ఇప్పటికే లేఖ రాసిన విషయాన్ని సీఎంగారు ప్రస్తావిస్తూ, స్కిల్స్ యూనివర్సిటీ సీఎస్ఆర్ నిధుల కింద అనేక సంస్థలు విరాళం ప్రకటించినప్పటికీ ఇప్పటికి ఒక్క రూపాయి కూడా తెలంగాణ ఖాతాకు బదిలీ కాలేదన్నారు.

స్కిల్స్ యూనివర్సిటీకి అవసరమైన కార్పస్ ఫండ్ కోసం ఆయా సంస్థలు ఇచ్చే నిధులపై 80జీ కింద ఆదాయపన్ను మినహాయింపు నిన్నమొన్ననే వచ్చిందని చెప్పారు. ఆ కారణంగా ఇప్పటివరకు ఏ సంస్థ నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని అన్నారు. తాజా వివాదాల నేపథ్యంలో అదానీ ఫౌండేషన్ ప్రకటించిన నిధులను బదిలీ చేయొద్దని లేఖ రాయడం జరిగిందని తెలిపారు.

తెలంగాణ యువత ప్రపంచంతో పోటీ పడాలన్న సదుద్దేశంతో ఒక గొప్ప ఆలోచనతో ప్రారంభించిన స్కిల్స్ యూనివర్సిటీపై వివాదాలు రాకూడదనే అదానీ గ్రూపు విరాళం వద్దనుకుంటున్నట్లు చెప్పారు. అయితే, ఈ నిధుల విషయంలో కూడా రాజకీయ కోణంలో ఆరోపణలు చేయడం నిరుద్యోగ యువకులకు నష్టపరిచే విధంగా కొందరు వ్యవహరిస్తున్న తీరును ప్రజలు గమనించాలని కోరారు.

చట్ట బద్ధంగా, రాజ్యాంగ బద్ధంగా ఏదైనా కార్యక్రమంపై టెండర్లు పిలిచినా, పెట్టుబడులు పెట్టినా కచ్చితమైన నియమ నిబంధనలతో అన్ని సంస్థలు పాల్గొనేలా అవకాశం కల్పిస్తామని, నిబంధనల ప్రకారం ఏ సంస్థకు దక్కితే వారికి కాంట్రాక్టులను కేటాయించడమన్న విధానం అనుసరిస్తున్నామని స్పష్టం చేశారు.

ఎవరికీ ఆయాచిత లబ్ధి చేకూర్చే నిర్ణయాలను ప్రజా ప్రభుత్వం తీసుకోబోదని పునరుద్ఘాటించారు. అదానీ అయినా, అంబానీ అయినా, టాటా బిర్లాలైనా మరే ఇతర సంస్థ అయినా పెట్టుబడులు పెట్టడానికి అవకాశం ఉంటుందనే కాంగ్రెస్ విధానం రాహుల్ గాంధీ ఇదివరకే తేల్చిచెప్పినట్లు సీఎం గుర్తుచేశారు.

ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణకు సంబంధించి కేంద్రం వద్ద ఉన్న పెండింగ్ అంశాలపై మంగళవారం రాష్ట్ర ఎంపీలతో ఢిల్లీలో చర్చిస్తామని తెలిపారు.

ఎయిర్ పోర్టు, మెట్రో విస్తరణ, సాగునీటి కేటాయింపుల వంటి ప్రధానమైన అనేక పెండింగ్ అంశాలలో కేంద్రంపై ఒత్తిడి తెస్తామని,



అనుకూలతను బట్టి పెండింగ్ ప్రాజెక్టుల విషయంలో కేంద్ర మంత్రులను కలుస్తామని సీఎం గారు పేర్కొన్నారు.

# తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ గా డా. వెన్నెల బాధ్యతల స్వీకరణ

## శుభాకాంక్షలు తెలిపిన మంత్రి జూపల్లి కృష్ణారావు, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ గా గద్దర్ కుమార్తె డాక్టర్ వెన్నెలబాధ్యతలు స్వీకరించారు. సోమవారం మాదాపూర్‌లోని సాంస్కృతిక సారథి కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీలు పట్నం మహేందర్ రెడ్డి, ప్రొఫెసర్ కోదండరాం, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, సినీ నటుడు ఆర్, నారాయణ మూర్తి, విమల గద్దర్, భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. మామిడి హరికృష్ణ, తదితరులు హాజరయ్యారు

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ... ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి, సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం కల్పించడంతో పాటు సమాజాన్ని జాగృతం చేయడంలో వెన్నెల సారథ్యంలోని తెలంగాణ సాంస్కృతిక సారథి కృషి చేయాలని అన్నారు. ప్రజలను చైతన్యవంతం చేయడంతో పాటు తెలంగాణ సాంస్కృతిక ఔనత్యాన్ని ఇనుమడించే విధంగా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. డా.వెన్నెల నేతృత్వంలో తెలంగాణ సాంస్కృతిక సారథి మరింత బలోపేతం కావాలని అకాంక్షించారు.

టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజా గాయకుడు గద్దర్ కీలక పాత్ర పోషించారని, తెలంగాణ కోసం అహర్నిషలు కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. సీయం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం ప్రజా యుద్ధనౌక గద్దర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తుందని అన్నారు. గద్దర్ అడుగుజాడల్లో నడుస్తున్న ఆయన కూతురు డా. వెన్నెలను సాంస్కృతిక కళా సారథి చైర్ పర్సన్ గా నియమించి... సముచిత స్థానం కల్పించారని తెలిపారు. డా.వెన్నెల సారథ్యంలోని తెలంగాణ సాంస్కృతిక సారథి మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఆట, పాటకు ఆదరణ దక్కలేదని, కళాకారులకు సరైన గుర్తింపు దక్కలేదని చెప్పారు. ప్రజా ప్రభుత్వంలో కళాకారులందరికి సముచిత గౌరవం లభిస్తున్నందని వెల్లడించారు.



# రైతులతో పెట్టుకున్న రేవంత్ కు బుద్ది చెప్పాలి



మహబూబాబాద్ లగచర్ల బాధిత రైతులకు మద్దతుగా మహబూబాబాద్ లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహాధర్నా జరిగింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇతర పార్టీ నేతలు పాల్గోన్నారు.

కేటీఆర్ మాట్లాడుతూ 14 ఏళ్ల కిందట ఇదే మనుకోట ఆనాడు తెలంగాణ ఉద్యమంలో ఓ కీలకమైన మలుపునకు కారణమైంది. మళ్లీ అదే మనుకోట ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ భూములు గుంజుకుంటా ఏం చేసుకుంటారో చేసుకోండి అంటున్న కొత్త నియంతకు బుద్ధిచెప్పేందుకు సిద్దమైంది. అసలు ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్ లో లగచర్లలో ఏం జరిగిందో ప్రజలు తెలుసుకోవాలి. అక్కడ ఉండే బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులు ఈ ముఖ్యమంత్రి మీద తిరగబడ్డారు. వారి భూములను తీసుకుంటామని చెబితే మా ఆడ బిడ్డలు 9 నెలల పాటు ధర్నా చేసి నిరసన తెలిపారు. 9 నెలలుగా సొంత నియోజకవర్గంలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఈ ముఖ్యమంత్రి కి సమయం లేదు. కానీ ఎక్కే విమానం దిగే విమానం అన్నట్లుగా 28 సార్లు ఢిల్లీకి పోయిండు. కనీసం 28 పైసలు కూడా తేలేదు. సొంత నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి పై ప్రజలు తిరగబడుతున్నారు. మొన్న అధికారులు పోతే ప్రజలు నిరసన తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికించి, ఉరికించి కొట్టేవారు. ఎందుకంటే ఢిల్లీలో రైతులు ఏడాది పాటు ఆందోళన చేసి మోడీ లాంటి వ్యక్తినే నల్ల చట్టాల నుంచి వెనక్కి తగ్గేలా చేశారు. రైతుల పవర్ అంటే ఆ విధంగా ఉంటుంది. అలాంటి పవర్ ఉన్న రైతులతో రేవంత్ రెడ్డి పెట్టుకున్నాడు. సన్నకారు, బక్క చిక్కిన రైతులతో పెట్టుకున్న ఈ రేవంత్ రెడ్డికి తప్పకుండా బుద్ధి చెప్పే సమయం వస్తుంది. మా గిరిజన రైతుల కోసం కదులుతూ మనుకోటలో ధర్నా చేస్తామంటే...లగచర్లలో జరిగిన సంఘటన కు మనుకోటలో ధర్నా ఎందుకు అని డీజీపీ గారు ప్రశ్నించారు. కొండగల్ రైతుల కోసం ఒక్క మనుకోటలోనే కాదు రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఎక్కడక్కడ దళితులు, బీసీలు, గిరిజనులు ఉన్నారో అక్కడ ధర్నా చేస్తాం. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కుకటి వేళ్లతో పెకిలించే దాకా వదిలిపెట్టమని చెబుతున్నా. ఎవనీ కోసం ఫార్మా విలేజ్. తన అల్లుడి కోసం పేదవాళ్ల భూములను గుంజుకుంటున్నాడు. ఈ ముఖ్యమంత్రి తన సొంత అల్లుడు, అదానీ, అన్నగాడు, తమ్ముని కోసం తప్ప రాష్ట్ర ప్రజల కోసం పని చేస్తలేదని అన్నారు.మరో 10 రోజులైతే రేవంత్ రెడ్డి పాలనకు ఏడాది అవుతుంది. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. 420 హామీలు ఇచ్చారా? ఒక్క హామీనైనా నెరవేర్చారా? ఇక్కడున్న డోర్నకల్, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు దీనికి సమాధానం చెప్పాలి. కేసీఆర్ ఉన్నప్పుడు రైతుబంధు టైమ్ వస్తుండేనా, రైతు బీమా వచ్చిందా, 24 గంటలు కరెంట్ వస్తుండేనా? రేవంత్ రెడ్డి వచ్చాక రైతుబంధు ఎగ్గొంట్టిండు. ఫించన్ పెంచలేదు. బోనస్ బోగస్ అయ్యింది. ఆడ బిడ్డలకు మహాలక్ష్మి స్కీం వచ్చిందా? మహారాష్ట్రకు పోయి కూడా ఆడబిడ్డలను మోసం చేసే ప్రయత్నం చేస్తే అక్కడి ఆడబిడ్డలు బుద్ధి చెప్పారని అన్నారు.

వీడు పచ్చి లంగా, తెలంగాణలో ఆడబిడ్డలను మోసం చేశాడని చైతన్యం ప్రదర్శించి తన్ని తన్ని తరిమేశారు. నేను ఇక్కడి వస్తుంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతమని అంటున్నారు. నేను డీజీపీ, ఎస్పీ గారిని అడుగుతున్నా రాళ్లతో కొడతామంటే పోలీసులు ఏం చేస్తున్నారు. కేసులు మా మీద మాత్రమే పెడుతారా? కాంగ్రెస్ ఎమ్మెల్యే ల మీద కేసులు ఉండవా? కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతమంటే, పెట్రోల్ పోస్తామంటే భయపడతామా? మేము కేసీఆర్ తయారు చేసిన దళం. భయపడే ప్రసక్తే లేదు. మనుకోట రాళ్ల మహత్యం ఏందో తెలంగాణను అడ్డుకున్న వాళ్లందరికీ తెలుసు. మనుకోటలో 14 ఏళ్ల క్రితమే నిప్పు పుట్టి ఆ తర్వాత తెలంగాణ వచ్చింది. ఇవ్వాళ మీరు పర్మిషన్ ఇవ్వకుంటే హైకోర్టుకు వెళ్లి పర్మిషన్ తెచ్చుకున్నామని అన్నారు. వెయ్యి మంది అనుకుంటే 25 వేల మంది వచ్చారు. అంటే ప్రభుత్వం మీద ఎంత కోపం, వ్యతిరేకత ఉందో ఈ మనుకోట మహాధర్నా చూస్తే అర్థమవుతోంది. తప్పు జరిగింది. పొరపాటు జరిగింది. ఏం బాధలేదు. 4 ఏళ్ల పాటు ప్రజలకు ఎక్కడ అన్యాయమైన కొట్లాడదాం. లగచర్లలో 30 మంది రైతులను జైల్లో పెడితే మా బంజారా ఆడబిడ్డలు భయపడలేదు. జ్యోతి అనే గర్భిణీ సోదరి ఢిల్లీ కి వద్దమ్మ అంటే కూడా రేవంత్ రెడ్డి భరతం పడతా అంటూ ఢిల్లీకి వరకు వచ్చింది. అక్కడ ఎన్ హెచ్ఆర్సీ, ఎస్సీ, ఎస్టీ కమిషన్, మహిళ కమిషన్ సభ్యులకు వాళ్ల బాధలు చెబుతుంటే కమిషన్ సభ్యుల కళ్లలో నీళ్లు వచ్చాయి. కానీ రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలకు గిరిజన బిడ్డల కష్టాలు కనిపించటం లేదు. మాత్రం ఏమాత్రం బాధ అనిపించటం లేదు. లగచర్లలో జరిగినట్లే రేపు మన అందరికీ రాష్ట్రంలో ఎక్కడైనా జరగవచ్చు ఒక దగ్గర అన్యాయం జరిగితే రాష్ట్రమంతా కదం తొక్కాలి. తెలంగాణలో ఏ గిరిజన బిడ్డ కు అన్యాయైన రాష్ట్రమంతా గిరిజన బిడ్డలు కదం తొక్కాలని అన్నారు.

ప్రజాబలం

26 నవంబర్ 2024 మంగళవారం

# ఆ గ్రామంలో భయం... భయం...

వరంగల్, నవంబర్ 25, కొన్ని ఘటనలు చూస్తే భయపడతాం.. మరికొన్నింటిని చూస్తే జాగ్రత్తపడతాం.. ఇంకొన్నింటితో ఉద్వేగానికి లోనవుతుంటాం. కానీ ఈ ఘటన చూస్తే ఊరే ఉలిక్కిపడింది. ఏం కీడు జరగనుందోనని గ్రామస్థులు భయపడుతున్నారు. అసలు అది మానవ తప్పిదమా.. ప్రకృతి పంపిన సంకేతామా.. అని జనాలు ఆలోచిస్తున్నారు. అసలు ఆ ఘటన దేనికి సంకేతమని బుర్రలు బద్దలుకొట్టుకుంటున్నారు. ఇంతలా ఏం జరిగిందీ అంటే.. ఏకంగా దేవుడికి మంటలంటుకున్నాయి. విగ్రహం మొత్తాన్ని అగ్ని దేవుడు ఆవహించాడు. ఉగ్రరూపంతో అగ్ని జ్వాలలు ఎగిసిపడుతుండటం చూసి జనాలు హతాశులయ్యారు. భయంతో వణికిపోయారు. ఈ అపశ్రుతి.. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అంబటిపల్లిలోని శ్రీ అమరేశ్వరాలయంలో జరిగింది.తెలంగాణలోని జైశంకర్ భూపాలపల్లి జిల్లా అంబటిపల్లి గ్రామంలో ఓ షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. గ్రామంలో హనుమాన్ విగ్రహాన్ని దగ్ధం చేయడంతో గ్రామం మొత్తంగ్రామంతికి గురైంది. ఆలయంలోని గర్భగుడిలో విగ్రహాన్ని దహనం చేసిన ఘటన మిస్టరీగా మిగిలిపోయింది. మంటలు ఎలా చెలరేగాయోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అదే సమయంలో, అగ్నిప్రమాద ఘటనను కొందరు అవాంఛనీయంగా భావిస్తున్నారు. హనుమాన్ విగ్రహాన్ని దగ్ధం చేయడంతో గ్రామస్తులంతా ఆందోళన చెందుతున్నారు. హనుమంతుడు మమ్మల్ని రక్షించేవాడని ప్రజలు చెబుతున్నారు. అటువంటి పరిస్థితిలో ఆయన విగ్రహాన్ని దహనం చేయడం గ్రామానికి అశుభమని ప్రజలు భయపడుతున్నారు.ఘటన మహదేవ్‌పూర్ మండలం అంబటిపల్లిలో చోటుచేసుకుంది. మంటలు చెలరేగడంతో హనుమంతుని విగ్రహం దగ్ధమైంది. మంటలు మొత్తం విగ్రహానికి వ్యాపించాయి. సమాచారం ప్రకారం.. గ్రామంలోని అమరేశ్వర ఆలయ సముదాయంలో హనుమంతుని విగ్రహం ఉంది. ఏమైందో తెలియదని, 3 రోజుల క్రితం హనుమంతుడి విగ్రహానికి మంటలు అంటుకున్నాయని ప్రజలు తెలిపారు. హనుమాన్ విగ్రహం మొత్తం మంటల్లో చిక్కుకుంది.హనుమాన్ విగ్రహం మంటల్లో కాలిపోవడం చూసిన స్థానికులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. కానీ విజయం సాధించలేకపోయారు. క్రమంగా విగ్రహం మొత్తం మంటల్లో చిక్కుకుని గర్భగుడి అంతా పొగతో నిండిపోయింది. ఈ అగ్నిప్రమాదం ఎలా జరిగిందో ఎవరికీ తెలియదని ప్రజలు అన్నారు. అగ్ని ప్రమాదం తర్వాత అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇప్పుడు గుడి గర్భగుడిలో మంటలు ఎలా చెలరేగాయి అని జనాల్లో ఇవే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. విగ్రహంపై మంటలు ఎలా వ్యాపించాయి? ఎవరికీ ఏమీ అర్థం కావడం లేదు. అదే సమయంలో ఏదో దైవశక్తి వల్లే ఇలా జరిగిందని అంటున్నారు. ఇలా అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అయితే అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. మంటల్లో గర్భగుడి మొత్తం దగ్ధమైంది. అక్కడ ఉన్న వస్తువులు, పూజ సామాగ్రి పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. దేవుడి బట్టలు కాలిపోయాయి. ఇది ప్రమాదమా? లేక ఎవరైనా ఇలాంది దుశ్చర్యకు పాల్పడ్డారా అనేది స్పష్టం కాలేదు. ఎవరైనా కావాలనే నిప్పంటించారా? లేక దీపాల వల్ల మంటలు వ్యాపించాయా? ఇది తేలలేదు.ఒక్క హనుమంతుడి విగ్రహం మంటల్లో చిక్కుకుపోయిందని గ్రామస్తులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అంజన్న విగ్రహం దగ్ధం చేయడం గ్రామానికి అశుభసూచకమని ఆందోళన వ్యక్తం చేశారుఎవరైనా దుండగులు ఆలయంలోకి ప్రవేశించి.. ఈ ఘటనకు పాల్పడ్డారా.. లేదా అనుకోకుండా ఈ ప్రమాదం జరిగిందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. హనుమంతుడి విగ్రహం దగ్గర నిత్యం గరుడ దీపం వెలుగుతూనే ఉంటుంది. అయితే.. నూనె ఏమైనా కారటం వల్ల మంట చెలరేగటమో.. లేదా అగర్‌బత్తీల లాంటి వాటి నుంచి నిప్పురవ్వలు పడటమో.. గాలికి ఏదైనా కొట్టుకొచ్చి అంటుకోవటమో జరిగి ఉంటుందని.. ఆ మంట కాస్త విగ్రహానికి అంటుకుని ఉంటుందన్న చర్చ కూడా జరుగుతోంది. అయితే.. ఎలాగూ హనుమంతుడికి నిత్యం చందనాభిషేకం ఎలాగూ చేస్తుంటారు కాబట్టి.. చందనం, నూనె మిశ్రమాన్నే విగ్రహానికి పట్టిస్తుండటం వల్ల మంటలు అంటుకోగానే ఒక్కసారిగా అగ్ని కీలలు ఎగిసిపడి పూర్తిగా వ్యాపించి ఉంటాయన్న రకరకాల చర్చ జరుగుతోంది. ఇదిలా ఉంటే.. ఇప్పటికే ఈ ఘటనపై పోలీసులకు గ్రామస్థులు ఫిర్యాదు చేయటంతో.. కేసు నమోదు చేసుకుని అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.ఇదిలా ఉంటే.. మహిమ గల ఆలయంలో హనుమంతుడి విగ్రహం మొత్తానికి మంటలు అంటుకోవటం తీవ్ర అపశ్రుతిగా గ్రామస్థులు భావిస్తున్నారు.. కాగా, ఈ ఘటనపై గ్రామస్తులు, ఆలయ పూజారులు, ఆలయ కమిటీ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.హనుమాన్ విగ్రహాన్ని మంటల్లో దహనం చేయడం ఊరికి అశుభమని కాదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సంఘటనల వల్ల గ్రామ ప్రజలు నష్టపోయే అవకాశం ఉంది. అగ్ని ప్రమాదంపై గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. ఆ తర్వాత గ్రామస్తులంతా సమావేశమై తదుపరి ఏం చేయాలనే విషయమై సమిష్టి నిర్ణయం తీసుకున్నారు. ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే, దానిని ఎలా నివారించవచ్చు? అయితే అగ్నిప్రమాదం జరగడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఊరంతా ఆందోళన చెందుతున్నారు

## కార్మికుల కల సాకారమైన వేళ...

కార్మికవర్గం చేయిచేయి కలిపింది. శ్రేయోభిలాషుల మమకారం తోడైంది. ఇంకేముంది పదేండ్ల నిరీక్షణ ఫలించింది. శ్రామికుల కల సాకరమైంది. ఆదిలాబాద్ జిల్లాలో సీఐటీయూ భవన నిర్మాణం పూర్తయింది. ఈనెల 28న సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యురాలు కామ్రేడ్ బృందాకారత్ చేతుల మీదుగా ప్రారంభం కానుంది. ఆ రోజున కార్మికులు కదం తొక్కేందుకు సిద్ధమవుతున్నారు. ఎదులాపురం ఇక ఎరుపెక్కనుంది. తమ హక్కుల సాధనతో పాటు కార్మిక, కర్షక, సామాజిక ఐక్య పోరాటాలను ముమ్మరం చేయడానికి భవనం వేదిక కానుంది. పాలకుల విధానాలపై పోరాడే ఎవరికైనా ఇది నిలయంగా ఉంటుంది. సరిగ్గా పదేండ్ల కిందట 2014 సెప్టెంబర్ 22న ఈ భవనానికి శంకుస్థాపన జరిగింది. ఆ ఏడాదిలోనే భవనం పూర్తి చేయడానికి ప్రయత్నించినప్పటికీ సఫలం కాలేదు. నాటి పరిస్థితుల్లో ఒక ఫ్లోర్ పూర్తిచేసుకుని రెండు ఆఫీస్ రూములు నిర్మించి కార్యాలయాన్ని పనిలోకి తీసుకురాగలిగాం. జిల్లాల విభజనతో ఉమ్మడిగా ఉన్న ఉద్యమం నాలుగు జిల్లాలుగా విడిపోవడం.. తదనంతరం జరిగిన వివిధ పరిణామాల నేపథ్యంలో భవన నిర్మాణం అనుకున్న విధంగా పూర్తి కాలేకపోయింది. అయినప్ప టికీ ఈ భవనం ఆర్టీసీ కార్మికుల యాభైరోజుల సమ్మెకు వేదికైంది. పోరుబాట పట్టిన కుండిషేకుగూడ ఆదివాసులను అక్కున చేర్చుకుంది. సీసీఐ సాధన పోరాట కమిటీ ఇక్కడే రూపుదాల్చింది. కార్మిక, కర్షక పోరాటాలకు కేంద్ర బిందువైంది. ఈ మధ్యకాలంలో జిల్లా పర్యటనకు వచ్చిన పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు, సీఐటీయూ ఆల్ ఇండియా కోశాధికారి కామ్రేడ్ ఎం.సాయిబాబు ప్రోత్స హించిన తీరు మాలో స్థైర్యాన్ని నింపింది. మరోమారు బిల్డింగ్ నిర్మాణం వైపు దృష్టి సారించేందుకు ఊతమిచ్చింది. పార్టీ జిల్లా ఇన్‌చార్జి కామ్రేడ్ బండారు రవికుమార్ ప్రతినిధ్యం వహిస్తూ, అందిస్తున్న సలహాలు, సూచనలు ఎంతగానో ఉపయోగపడ్డాయి. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ రోజువారిగా ఆన్‌లైన్ సమావేశం నిర్వహించి ప్రోత్సాహం అందించడం పనిచేయడానికి దోహదం చేశాయి. యావత్తు జిల్లా ఆఫీస్‌బేరర్స్ అందరూ బిల్డింగ్ నిర్మాణం తమ భుజ స్కందాలమీద వేసుకొని పూర్తి చేయడానికి సంకల్పించారు. సహజంగానే పోరాటాల్లో అందరికీ ఆద ర్శంగా నిలిచే అంగన్వాడీ యూనియన్ బిల్డింగ్ నిధుల సేకరణలో కూడా అదే స్ఫూర్తిని కన బరిచింది. తదుపరి ఆశా యూనియన్ అండగా నిలిచింది. మహిళలకు అవకాశాలిస్తూ..ప్రోత్సాహం అందిస్తే పట్టు దలతో ఎంతటి కఠిన ఫలితాలైనా అవలీలగా సాధిస్తారనడానికి ఈ రెండు రంగాల్లోని మహిళా కామ్రేడ్స్ ఉదాహరణగా నిలిచారు. గ్రామపంచాయతీ, రిమ్స్ తదితర సంఘాలు అన్ని తమ శక్తికి తగ్గట్టు ఆర్థిక సహకారమందించాయి. కార్మికవర్గాన్ని అక్కున చేర్చుకున్న దాతల సహకారం తోడై భవన నిర్మాణం పూర్తి చేసుకోగలిగాం. చివరి శ్వాసవరకు ఎర్రజెండానే ఆయువుపట్టుగా జీవించి అమరుడైన కామ్రేడ్ బాశెట్టి మాధవ రావు పేరు ఈ భవనానికి పెట్టాలని నిర్ణయించాం. ఈ భవనాన్ని పోరాటాలకు నిలయంగానే కాకుండా ఒక విజ్ఞాన కేంద్రంగా నడపాలని సీఐటీయూ భావించింది. బాశెట్టి మాధవరావు 1978లో ఆదిలా బాద్‌లో కార్మిక సంఘాన్ని స్థాపించారు. కట్టెలు మోసేవారి నుండి మొదలుకొని సినిమా కార్మికులు, హమాలీ, రిక్షా తదితర సంఘాల్ని నిర్మించారు. అగ్రకులంలో పుట్టినా అణగారిన ప్రజల హక్కుల కోసం ఉద్యమించారు. నిరాడంబర జీవితానికి మారుపేరుగా నిలిచి మరణించే వరకు సైకిల్‌పైనే తన ప్రయాణం సాగించారు. వ్యాపార కుటుంబం నుండి వచ్చినా ఆయన అటువైపు వెళ్లకుండా పేదల అభ్యు న్నతి కోసం అహర్నిశలు శ్రమించారు. దోపిడీలేని సమసమాజ స్థాపనే తన లక్ష్యంగా మరణించే వరకు ఎర్ర జెండాను వదల్లేదు. సమాజాన్ని రాజకీయ చైతన్యం చేయాలనే సంకల్పంతో ప్రజాశక్తితో పాటు ఇతర పత్రికలు, మ్యాగ్జిన్‌లను అభ్యుదయ వాదులు, పాఠకులు, ప్రజలకు చేరవేశారు. ఈ వృత్తినే తన ఇంటి పేరుగా మార్చుకొని 'పేపర్ మాధవరావు'గా పేరు గడించారు. అందుకే అయన విజ్ఞాన ప్రధాత కాబట్టే ఈ కార్యాలయానికి కామ్రేడ్ బాశెట్టి మాధవరావు విజ్ఞాన కేంద్రం అని నామకరణం చేశాం. ఆయన ఆశ యాలకు అనుగుణంగా భవిష్యత్తులో ఈ కార్యాలయం పనిచేయనుంది. ఆయన ఉద్యమ సహచరుడు ఏడు పదుల వయసులోనూ నవయువకుడిలా ఉద్యమ రణం సాగిస్తున్న కామ్రేడ్ బండి దత్తాత్రి కార్యా లయ నిర్మాణ పనులు దగ్గరుండి పూర్తిచేయించారు. మరో ఉద్యమ సహచరుడు కామ్రేడ్ లంక రాఘవులు తనవంతు సహకారమందించారు. ఈ కార్యాలయం ప్రారంభానికి విచ్చేస్తున్న మాజీ ఎంపీ మిడి యం బాబురావు, సాయిబాబు, మాజీ ఎమ్మెల్సీ చెరుపెల్లి సీతారాములు, పాలడుగు భాస్కర్, బండారు రవికుమార్‌లకు కామ్రేడ్ మాధవరావుతో ప్రత్యక్ష ఉద్యమ అనుబంధం ఉంది. ఉద్యమాలే ఊపిరిగా.. ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా జీవిస్తున్న ఇలాంటి నాయకులు కార్యాలయం ప్రారంభోత్స వానికి రావడం జిల్లాలో భవిష్యత్తు ఉద్యమాలకు మరింత ఊతమిస్తుంది. కొండలను సైతం పిండి చేయగల సామర్థ్యం కలిగిన శ్రామికులు తలుచుకుంటే కానిది ఏముం టుంది..? ఖర్చుతో కూడుకున్న పని మనతో సాధ్యం అవుతుందా? అని ఆలోచిస్తున్న సందర్భంలో కార్మికవర్గం తామున్నామంటూ భరోసా కల్పించింది. బిల్డింగ్ నిర్మాణం ప్రారంభించాలని నిర్ణయించి నప్పుడు సీఐటీయూ దగ్గర రోజువారి కార్యకలాపాలకు సైతం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి. కానీ, కార్మికుల మీద ఉన్న ప్రగాఢ విశ్వాసమే నాయకత్వాన్ని ముందుకు నడిపించింది. కార్మికులు చేస్తున్న రంగాల్లో నెలల తరబడి వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్న దుస్థితి. ఇలాంటి సమయంలో కూడా భవన నిర్మాణం తమదిగా భావించి విరివిగా విరాళాలు అందించారు. వారి దగ్గర లేకుంటే ఇతరుల దగ్గర అప్పు తీసుకుని మరీ బిల్డింగ్‌కు తమ వంతు చేయూతనందించారు. అందరి కృషితో ఐక్య పోరాటాలకు కేంద్రబిందువైన సీఐటీయూ కార్యాలయ నిర్మాణం పూర్తయింది. కార్మికుల కల సాకారమైంది. ఇక భవిష్యత్తు ఉద్యమాలకు వేదికగా మారనుంది. భవవ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు, విప్లవ జేజేలు.

## కేటీఆర్ స్థానాన్ని కవిత రీ ప్లేస్ చేస్తారా...

## లిట్మస్ టెస్ట్ లో ఫెయిలా...

హైదరాబాద్, నవంబర్ 25, (న్యూస్ పల్స్) బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత మళ్లీ రాజకీయాల్లో యాక్టివ్ అయ్యారు. అటు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూనే ఇటు ప్రజాక్షేత్రంలోనూ అడుగుపెట్టారు. ఇటీవల అదానీ కేసు విషయంలో కవిత కేంద్రంపై విమర్శలు కురిపించిన సంగతి తెలిసిందే. ఆ తరవాత గురుకులలో ఫుడ్ పాయిజన్ కు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినిని పరామర్శించి కాంగ్రెస్ సర్కార్ పై విమర్శలు కురిపించారు. దీంతో కవితక్క ఈజ్ బ్యాక్ అని ఆ పార్టీ నేతలు, జాగృతి తమ్ముళ్లు సంబురాలు చేసుకుంటున్నారు. అయితే కవిత రీఎంట్రీ పార్టీ కార్యకర్తల్లో జోష్ పెంచినా అన్న కేటీఆర్ కు మాత్రం పోటు తప్పదనే వార్తలు గుప్పుమంటున్నాయి.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి కవిత జైలులోనే ఉన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీని ముందుండి నడిపిస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం ఏర్పడి నెల తిరగకముందే ఆయన విమర్శలు చేయడం పార్టీకి నెగిటివిటీని తెచ్చిపెట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రతి పథకంలో బొక్కలు వెతకడం.. ఏ పని ముందేసుకున్నా ప్రెస్ మీట్ పెట్టి విమర్శించడంతో కేటీఆర్ పై ప్రజలకే కాకుండా సొంతపార్టీ నేతలకు సైతం విసుగు వచ్చిందట.కేవలం సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానళ్ల కారణంగానే తాము ఓడిపోయామని ఆయన చెప్పడంతో పాటూ ఇప్పుడు కేవలం సోషల్ మీడియానే నమ్ముకుని రాజకీయాలు చేయడం ఆ పార్టీ నేతలకు సైతం నచ్చడంలేదట. ఇక లోక్ సభ ఎన్నికల సమయంలో ఉద్యమ పార్టీకి ఘోరపరాభవం కలగటానికి కూడా ఆయనే కారణమని విమర్శలు వచ్చాయి. కేటీఆర్ కు అర్బన్ కు రూరల్ కు తేడా తెలియదని బీఆర్ఎస్ సోషల్ మీడియా బహిరంగంగా కామెంట్లు చేసింది. కేటీఆర్ హైదరాబాద్ లో ఇచ్చిన స్పీచ్ నే ఆదిలాబాద్ లో ఇచ్చి విమర్శలపాలయ్యారు.లోక్ సభ ఎన్నికల్లో ఘోరపరాభవం తరవాత కూడా ఆయన తీరుమారలేదు. తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎలా వ్యవహరించారో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ఆ తీరుగానే వ్యవహరిస్తున్నారు. దీని ఫలితంగా పార్టీకి చాలా మంది సీనియర్లు దూరం అయ్యారు. జిల్లాలు, గ్రామస్థాయిలోనూ బీఆర్ఎస్ చాలా మంది కార్యకర్తలను కోల్పోవాల్సి వచ్చింది. ఈ పరిణామాల నేపథ్యంలో కేసీఆర్ కొడుకు కేటీఆర్ ను కాకుండా కవితను ముందుంచి రాజకీయాలు చేయాలని భావిస్తున్నారట. ఈ నేఫథ్యంలోనే జైలుకు వెళ్లొచ్చిన గ్యాప్ లో కేసీఆర్ కూతురుకు రాజకీయ పాఠాలు భోదిస్తున్నారని అప్పట్లో వార్తలు వినిపించాయి.అంతే కాకుండా కవితను మందుంచి రాజకీయాలు చేసేందుకు త్వరలోనే పార్టీలో కీలక పదవి అప్పగించబోతున్నట్టు ప్రచారం జరగుతోంది. గతంలో బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలిగా గుండు సుధారాణి వ్యవహించిన సంగతి తెలిసిందే. ఆమె పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ లో చేరారు. చాలా కాలం నుండి బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలి స్థానం ఖాళీగానే ఉంది. ఇప్పుడు ఆ స్థానంలో కవితను నియమించబోతున్నట్టు తెలుస్తోంది. అదే జరిగితే కవిత పార్టీలో మరింత కీలకంగా మారే అవకాశం ఉంది. అంతే కాకుండా ఇప్పటికే కేటీఆర్ పై పార్టీలో వ్యతిరేకత నెలకొనగా కవిత జాగ్రత్తగా వ్యవహరిస్తే కేసీఆర్ తరవాత తానే కీలకంగా మారే అవకాశాలు సైతం ఉన్నాయి.

## అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం....

### 100% రాయితీతో చేప పిల్లల పంపిణీ సీఎం రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు...మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

### చేప పిల్లల పంపిణీ మత్స్యకారులకు వరం- గడప దేవేందర్





మెదక్ తూప్రాన్ ప్రాజబలం న్యూస్ :-మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చెరువులో సోమవారం చాప పిల్లల పంపిన కార్యక్రమానికి గడప దేవేందర్ అధ్యక్షతన ముఖ్యఅతిథిగా హాజరైన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తుందని చేప పిల్లలను పంపిణీ చేయడం వల్ల మత్స్యకారులకు ఉపాధి ఉంటుందని అలాగే అన్ని వర్గాల సంక్షేమ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని 100% సబ్సిడీతో చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి ఈరోజు తూప్రాన్ పెద్ద చెరువులో వదిలేయడం సంతోషకరమని తూప్రాన్ మండలంలో అన్ని చెరువులలో వంద శాతం రాయితీతో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి మాజీ హౌసింగ్ బోర్డ్ చైర్మన్ భూమ్ రెడ్డి మెదక్ జిల్లా మత్స్యశాఖ చైర్మన్ రామకృష్ణయ్య అక్షయ్ పుట్టి తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిళ్ల జ్యోతి కృష్ణ వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కర్ రెడ్డి గడం మహేందర్ రెడ్డి తూప్రాన్ పాలకవర్గం సభ్యులు కోడిపాక నారాయణ గుప్తా పల్లెల రవీందర్ భగవాన్ రెడ్డి శ్రీశైలం గౌడ్ రవీందర్ రెడ్డి రాజు నర్సోజి రఘుపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు విశ్వరాజ్ దొర నాగరాజ్ గౌడ్ తిమ్మాపురం నరసింహులు ఉమర్ దుర్గం నగేష్ గంగపుత్ర సభ్యులు బిక్షపతి పోచయ్య సత్తయ్య యాదగిరి ధర్మేష్ శంకర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నవ్వుల పూలంగి రేలంగి

కమెడియన్‌గా, విలన్‌గా, క్యారెక్టర్ నటుడిగా, తన ప్రతిభను అన్ని కోణాల్లో ఆవిష్కరించిన హాస్య చక్రవర్తి రేలంగి. తెలుగు సినీ హాస్య నటుల్లో తొలి పద్మశ్రీ పురస్కారం అందుకున్న కామెడీ కింగ్. తెలుగు సినీ హాస్య సామ్రాజ్యాన్ని దాదాపు రెండు దశాబ్దాలు ఏకఛత్రాధి పత్యంగా ఏలిన హాస్యపు రారాజు రేలంగి. తెలుగు ప్రజల ఆదరాన్ని చూరగొన్నారు. 'మా రేలంగోడు' అని అభిమానంగా పిలిపించు కున్నారు. చెప్పులు లేకుండా నడచిన పాండీ బజారులో ఏనుగు అంబారీమీద ఊరేగాడు. పుట్టి పెరిగిన నేలమీద ఆయన గజారోహణం చేయించు కున్నారు. అసాధ్యాలను సాధ్యాలుగా మలుచు కున్నారు. అగ్రశ్రేణి హీరో రామారావు చేత బావా' ' అని ప్రేమతో, ఆదరంగా పిలిపించు కున్నారు. నటీనటుల చేత, జర్నలిస్టుల చేత సత్కారాలు పొందారు. దేశాధ్యక్షుని చేతి మీదుగా పద్మశ్రీ పురస్కారం అందుకొని తొలి హాస్యనటుడిగా చరిత్ర పుటల కెక్కారు... పుట్టిన నేలతల్లిని మరవకుండా చివరి దశలో అక్కడే తనువు చాలిం చారు. అంతటి గొప్ప పాత తరం నటుడైన రేలంగి వెంకట రామయ్య ( 13 ఆగస్టు 1910 – 26 నవంబర్ 1975) వర్ధంతి సందర్భంగా ఆయన జీవన ప్రస్థానంలో ప్రత్యేకతల గురించి తెలిపే చిరు ప్రయత్నం ఇది. రేలంగి తొలిరోజుల్లో తనపాటలు తనే పాడు కునేవారు. 'పాతాళ భైరవి'లో 'వినవే బాలా నా ప్రేమ గోలా', 'తాళలేనే నే తాళలేనే అమ్మలారా ఓయమ్మలారా', పాటలుబీ విప్ర నారాయణ సినిమాలో 'ఆడది అంటే లయంలయం ఆ నీడంటేనే భయం భయం' పాటబీ మిస్సమ్మ సినిమాలో 'ధర్మం చెయ్ బాబూ కాణీ ధర్మం చెయ్ బాబూ', ' సీతారాం సీతారాం, సీతారాం జై సీతారాం'బీ ఎత్తుకు పైఎత్తు చిత్రంలో 'ఎవడను కున్నావు' పాటలు వాటిలో కొన్ని మాత్రమే. సినిమాలన్నిటి లోనూ వైవిధ్యమైన పాత్రలు పోషిస్తూ, పాత్రోచితంగా సంభాషణలు నొక్కి వక్కాణించడం హాస్యనటుడిగా ఒక్క రేలంగికే సాధ్యమైంది. అందుకే హీరోతో సమాన ప్రాధా న్యంగా ఉండేలా రచయితలు రేలంగి పాత్రలను తీర్చిదిద్దారు. ఒక హీరో మరియు హీరోయిన్‌కు లభించే జీతం వలె రేలంగి వెంకట రామయ్యకు భారీ మొత్తాన్ని అందించారు. జెమినీ వారు నిర్మించిన 'బాల నాగమ్మ' (1942) చిత్రంలో తలారి రాముడు పాత్ర పోషించిన రేలంగి మళ్ళీ పదిహేడు సంవత్సరాల తరువాత శ్రీవేంకట రామణా వారు నిర్మించిన 'బాల నాగమ్మ' (1959) చిత్రంలో అదే పాత్రను పోషించడం విశేషం. అలాగే 'గొల్లభామ' (1947) చిత్రంలో ధరించిన విదూషకుడి పాత్రనే ఇరవై ఏళ్ల తరవాత 'భామా విజయం' (1967) చిత్రంలో తిరిగి పోషించారు. రేలంగి పోషించిన ఏ పాత్రైనా కథలో ప్రధాన భాగంగా ఉండేదే కానీ, అతికించినట్లు వుండేది కాదు. 'చెంచులక్ష్మి' చిత్రంలో నారదునిగా 'నీలగగన ఘన శ్యామా దేవా' అనే హరినామ కీర్తన చేస్తూ నటిస్తుంటే ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. రేలంగి కోసం 'సరదా సరదా సిగిరెట్టు ఇది దొరల్ తాగు బల్ సిగిరెట్టు' (సిరి సంపదలు), అయ్యయ్యో చేతిలో డబ్బులు పోయెనే (కులగోత్రాలు), హరి గోవింద గోవింద (వెలుగు నీడలు), ఇంగ్లీషులోన మ్యారేజి (ఆరాధన), గనగజా తనయం సహృదయం (వాగ్దానం), చెక్కిలి మీద చెయ్యి జేర్చి చిన్నదానా (మాంగల్యబలం), ఆ దేవుడు మనిషిగ పుట్టాలిరా (అంతస్తులు), నీసోకు చూడకుండ నవనీతమ్మో'%శ్రీ% (తోడికోడళ్ళు), భలే చాన్సులే బలే చాన్సులే (ఇల్లరికం) వంటి ఎన్నో సరదా పాటలు ఆరోజుల్లో సినిమాల్లో పెడితే ప్రేక్షకులు ఎంతబాగా ఆదరించారో చెప్పాల్సిన పనే లేదు. రేలంగి నటించిన చివరి సినిమా ఎన్టీఆర్ నటించిన 'నిప్పులాంటి మనిషి. 1970లో భారత ప్రభుత్వం రేలంగికి 'పద్మశ్రీ' అవార్డు ఇచ్చి సత్కరిం చింది. పద్మ పురస్కారం అందు కున్న తొలి హాస్య నటుడు రేలంగి కావడం విశేషం. శ్రీవేంకటేశ్వర విశ్వ విద్యాలయానికి రేలంగి సెనేట్ సభ్యుడుగా వ్యవహరించారు. ఆంధ్ర నాటక కళాపరిషత్తు, హైదరాబాదు వారు 1955లో రేలంగికి ఘనసత్కారం చేశారు. తనవద్ద పనిచేసిన డ్రైవరుకు వృద్ధాప్యం వలన కళ్లు కనుపించక పోతే, అతనికి ఒక ఇల్లు కట్టించి నెలనెలా పించను వచ్చేలా కొంత పెద్ద మొత్తాన్ని బ్యాంకులో వేసి ఆదుకున్న మానవతా మూర్తి ఆయన. రేలంగి వృద్ధిలోకి వచ్చాక కష్టాలను, కష్టాలలో ఆదుకున్న మిత్రులను మరచి పోలేదు. తను తిండితిప్పలు లేకుండా అవస్థ పడిన వాడు కనుక, తను భోజనం చేసేటప్పుడు కనీసం పాతిక మందికి భోజనం పెట్టే సదాచారాన్ని పాటించారు. నాటి అగ్ర కథా నాయకులు రామారావు, నాగేశ్వరరావు కన్నా ముందే చిత్రసీమలో అడుగు పెట్టినవాడు కావడంతో ఇద్దరూ రేలంగిని ఎంతగానో గౌరవించేవారు. వర విక్రయం సినిమాలో భానుమతి నటించ డానికి కారకులు రేలంగి. అలాగే అంజలీదేవి 'గొల్లభామ'లో నటించడానికి ఆమెను పుల్లయ్యకు పరిచయం చేసిన వ్యక్తి రేలంగి.రేలంగి కాస్టింగ్ ఏజంటుగా పనిచేస్తుండడంతో కృష్ణవేణి, పుష్పవల్లి, హైమవతి, భానుమతి, అంజలీదేవి వంటి నటీమణుల్ని సినిమాల్లో పరిచయం చేసే గొప్ప అవకాశం రేలంగికి దక్కింది. 1910 వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ లోని రావులపాలంలో జన్మించి, 65 వ ఏట 1975 సంవత్సరంలో మరణించిన రేలంగి తెలుగు సినిమా మనగలిగినంత కాలం హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోతారు.

# ప్రతి పౌరునికి సమన్యాయం జరగాలి

నవంబర్ 26 ప్రత్యేకతను సంతరించుకుంది. దీనిని జాతీయ "న్యాయ దినోత్సవం"గా జరుపు కుంటున్నారు. భారత రాజ్యాంగ ఆమోదిత దినంగా జరుపుకునే ఈ దినాన్ని రాజ్యాంగ దినోత్సవమని, సంవిధాన్ దివస్ అని కూడా పిలుస్తారు. పొట్టకూటికోసం, వ్యాపారం పేరుతో, మన దేశంలో అడుగు పెట్టిన శ్వేత జాతీయులు, చివరకు మన దేశాన్ని, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యంలో భాగంగా చేసుకోగా, సుదీర్ఘకాలం పరాయి పాలనలో మగ్గిన దేశం భారతదేశం. ఎందరో స్వాతంత్ర్య సమర యోధుల త్యాగ ఫలితాలతో 1947 ఆగస్టు 15న స్వతంత్ర భారత మాత స్వేచ్ఛా వాయువులు పీల్చ గలిగింది. స్వయం పాలనాధి కారాన్ని దక్కించుకున్న దేశంలోని అన్ని మతాలు, తెగలు, నిమ్న దళితులు, గిరిజనులు, వెనుక బడిన కులాల తదితర వర్గాలకు సైతం న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సార్వ భౌమాధికారాన్ని దక్కించు కొనేందుకు వీలుగా రాజ్యంగాన్ని రూపొందించాల్సిన బాధ్యత అప్పటి ప్రభుత్వంపై పడింది.రాజ్యాంగం అంటే దేశానికి, ప్రజలకు, ప్రభుత్వానికి కరదీపిక లాంటిది. ఆ దీపస్తంభపు వెలు గుల్లో సర్వసత్తాక సౌర్వభౌమా ధికార దేశంగా ప్రగతి వైపు అడుగులు వేయాలి. అందుకనే రాజ్యాంగానికి ఆధునిక ప్రజా స్వామ్య చరిత్రలో అంతటి విశిష్టమైన స్థానముంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మన దేశం కంటే ముందు అనేకదేశాలు రాజ్యాంగాలను రచించాయి. అయితే భారత రాజ్యాంగ రచన ఒక సంక్లిష్టం. దేశంలో అనేక మతాలు, తెగలు, ఆదీవాసీలు, దళితులు, అణగారిన, పీడనకు గురైన వర్గాలు... తదితరులు ఎందరో ఉన్నారు. సదరు వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యాంగ రచన నిస్సందేహంగా ఒక పెద్ద సవాలే. ఇందుకు భారత తొలి రాష్ట్రపతి బాబు రాజేంద్ర ప్రసాద్ నేతృత్వంలో డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. రాజ్యాంగాన్ని తయారు చేసు కోవడానికి దేశంలోని సుప్రసిద్ధ నాయకులు, అనుభవజ్ఞులు, విద్యావేత్తలు, న్యాయ కోవిదులు, వివిధ రంగాల ప్రముఖులతో రాజ్యాంగ నిర్మాణ సభను నిర్వహించు కున్నారు.రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ భిన్నత్వ సమ్మేళితమైన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడంలో ప్రముఖ పాత్రలో ఎంతగానో శ్రమించారు. ప్రభుత్వ విధివిధానాలు, శాసనసభల రూపకల్పనతో పాటు కోట్లాది మంది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింభించేలా రాజ్యాంగాన్ని లిఖించారు. కులాలు, విభిన్న మతాలు, రకరకాల కట్టూ బొట్టు ఆచార వ్యవహారాల సంఘటిత భారతావనికి స్వపరిపాలనా రూపకల్పనను రాజ్యాంగ బద్దం చేశారు. రాజ్యాంగ మంటే కేవలం ప్రభుత్వ విధివిధానాలు, శాసనసభల రూపకల్పనే కాదు... కోట్లాది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింభిం చాలన్నది బాబా సాహెబ్ ప్రధానాశయం. ఆయన కృషి ఫలితంగానే ప్రపంచంలోనే కొత్తదైన రాజ్యాంగం రూపు దిద్దుకుంది. అందుకనే ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారత రాజ్యాంగం ఉన్నత విలువలు కలిగిందంటూ మన్ననలు పొందింది. అంబేద్కర్ చైర్మన్‌గా, జవహర్‌లాల్ నెహ్రూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, సర్దార్ పటేల్, ఆచార్య జె.బి.కృపలానీ, డా.రాజేంద్ర ప్రసాద్, సరోజినీ నాయుడు, రాజాజీ, వల్లబ్ పంత్, బి.ఆర్. అంబేద్కర్, టంగుటూరి ప్రకాశం పంతులు, పట్టాభి సీతారామయ్య మొదలైన వారు ఈ సభలో సభ్యులు.2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు కష్టించి, రాజ్యాంగ సభ మొదటి సమావేశం 1946, డిసెంబర్ 9తో ప్రారంభించి 11 సార్లు, 165 రోజుల పాటు సమావేశాలు జరగగా, ఇందులో 114 రోజులు రాజ్యాంగం రాత ప్రతిపై వెచ్చించింది. రాజ్యాంగ రాత ప్రతిని తయారుచేసే క్రమంలో రాజ్యాంగ సభ ముందుకు 7,635 సవరణ ప్రతిపాదనలు వచ్చాయి. వీటిలో 2,473 ప్రతిపాదనలను పరిశీలించి, చర్చించి, పరిష్క రించింది. ఏడు దశాబ్దాల కిందట 26నవంబర్ 1949నాడు డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన సర్దార్ వల్లభాయి పటేల్ ప్రతిపాదించి ప్రవేశ పెట్టారు. అందమైన చేతిరాతతో హిందీ, ఇంగ్లీషు ప్రతులను, 24 జనవరి 1950న 284 మంది సభ్యుల సంతకాలతో అమోదించారు. రెండు రోజుల తర్వాత 26 జనవరి 1950నుంచి మన రాజ్యాంగం అమలులోకి వచ్చింది. రాజ్యాంగాన్ని సభలో ప్రవేశపెట్టే ముందు అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్... మహాత్మాగాంధీకి నివాళులు అర్పించి ప్రసంగించారు. రాజ్యాంగాన్ని ఆమోదించిన తర్వాత జాతీయ గీతం 'జనగణమన'ను స్వాతంత్ర్య సమర యోధురాలు పూర్ణిమా బెనర్జీ ఆలపించారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగానికి ఆమోదముద్ర పడినా... రాజ్యాంగ దినోత్సవం నిర్వహించ లేదు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ రాజ్యాంగం ఏర్పడిన 66ఏళ్ల తర్వాత తొలిసారిగా రాజ్యాంగ ఆమోదిత దినోత్సవాన్ని నవంబర్ 26, 2015న జరుపుకుంది. ప్రతీ ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం జరుపు కోవాలని భారత ప్రభుత్వం 2015 నవంబర్ 19న గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. అలా 26న రాజ్యాంగసభ రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజు కనుకనే ఏటా ఈ రోజును రాజ్యాంగ దినోత్సవంగా నిర్వహిస్తున్నాం. రాజ్యాంగ మౌలిక లక్ష్యం... సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందరరికీ అంచించడం. ఈ లక్ష్యము ప్రజల హక్కులకు రూపాన్ని ఇచ్చింది. ప్రజాస్వామ్య సంప్రదాయాలను పరిరక్షించేందుకు స్వతంత్ర ప్రతిపత్తి గల, సమర్ధ వంతమైన న్యాయాన్ని ఇవ్వగల వ్యవస్థ రూప కల్పనే రాజ్యాంగం. చట్టము ముందు సమాన పరిగణన, వ్యక్తిగత స్వేచ్ఛ వంటి అంశాల అధ్యయనము ద్వారా బారతీయ న్యాయవ్యవస్థ పాత్రను బలోపేతము చేయడం జరిగింది. రాజ్యాంగ అమలు ద్వారా పౌర హక్కుల అవగా హనను వివిధ దశల్లో విస్తృత పరిచారు. ప్రాధమిక హక్కులకు పెద్దపీట వేశారు. వీటన్నింటికీ రక్షణ న్యాయవవస్థ కాబట్టి రాజ్యాంగ ముసాయిదా సంతకాల రోజును జాతీయ న్యాయ దినోత్సవాన్ని జరపడానికి ఎంచుకున్నారు .ప్రభుత్వాలు చట్టాలు ప్రజా వ్యతిరేకముగా ఉన్నా, రాజ్యాంగాన్ని అతిక్రమించేవిగా ఉన్నా, అవి చెల్లవని చెప్పే అధికారము రాజ్యాంగ ధర్మాసనాలకు ఉన్నది .. సుప్రీం కోర్టు ఇచ్చే తీర్పులకు కూడా చట్ట హోదా ఉంటుంది. అయితే కోర్టులలో కేసుల నమోదు రేటు రాను రాను పెరుగుతున్నది. న్యాయమూర్తుల కొరత ఉన్నందున కేసుల పరిష్కారము సత్వరము జరుగక, చాలా కాల వ్యవధి పడుతున్నది. ఒక్క అమాయకుడికి కూడా అన్యాయము జరగ కూడదన్న సూత్రము న్యాయ వ్యవస్థకు పునాది. అందుకే న్యాయము అందడంలో జాప్యము కారణంగా చాలా మంది కోర్టుల్ని ఆశ్రయించడానికి సందేహిస్తున్నా రనేది వాస్తవం.

# చేనేతకు చేయూత అవసరం

భారత స్వాతంత్ర్యోద్యమంలో ప్రధాన భూమిక పోషించి, స్వాతంత్ర్య సమపార్జనకు ఒక సాధనంగా నిలిచింది చేనేత. గాంధీజీ కూడా రాట్నంపై నూలు వడకడానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. అంతటి ప్రాధాన్యత కలిగిన చేనేత రంగానికి ఒకరోజు ఉండాలన్న ఉద్దేశ్యంతో జాతీయ చేనేత దినోత్సవంను ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన యర్రమాద వెంకన్న నేత చేనేత దినోత్సవానికి సరైన తేదీ కోసం అధ్యయనం చేశారు. భారత స్వాతంత్ర్య ఉద్యమం జరుగుతున్న సమయంలో విదేశీ వస్త్రాలను బహిష్కరించాలన్న లక్ష్యంతో స్వదేశీ ఉద్యమం వచ్చింది. మొదటిసారిగా 1905లో బెంగాల్ రాష్ట్ర రాజధాని కలకత్తాలోని టౌన్‌హాల్‌లో 1905 ఆగస్టు 7న భారీ సమావేశం నిర్వహించి విదేశీ వస్త్రాలను బహిష్కరించడంతో పాటూ దేశీయోత్పత్తుల పునరుద్ధరణకు పిలుపునిచ్చారు. భారతీయ చేనేతకు వేల సంవత్సరాల చరిత్ర ఉంది, ప్రపంచంలో అతి కొద్ది దేశాలకు మాత్రమే ఈ ఘనత ఉంది. పురాతన కాలంనుంచి భారతీయ చేనేత వస్త్రాలు ప్రపంచమంతా ఎగుమతులు చేయబడేవి. భారతదేశంలో అతి ప్రాచీన పరిశ్రమ ఇది. ఒకప్పుడు దేశానికి పేరు, డబ్బు తెచ్చిన, వందల ఏళ్ల క్రితం నుంచీ విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించిన ఘనత ఈ పరిశ్రమకు ఉంది. శాతవాహనుల కాలంలో ఇక్కడి వస్త్రాలు యూరప్‌కి ఎగుమతి అయిన ఆధారా లున్నాయి. రెండువేల సంవత్సరాల క్రితం -హంస' డిజైన్లతో ఉన్న భారతీయ వస్త్రాలు ఈజిప్టు కైరో నగరంలో లభ్యమయాయి. కాలక్రమేణా బ్రిటిష్ పాలనలో, ఆ తరువాత పారిశ్రామికీకరణలో ఈ రంగం భారీగా దెబ్బతిన్నది. అగ్గిపెట్టెలో పట్టే మస్లిన్ చీరలను నేసిన ఘనచరిత్ర ఉన్న దేశం మనది. తరతరాలుగా చేనేత కుటుంబాలలో వారసత్వ కళగా ఇది కొనసాగుతోంది. కొన్ని కుటుంబ సభ్యులంతా కలిసి మగ్గాల మీద బట్ట నేస్తుండడం మనకు కనిపిస్తుంది. ప్రముఖ చేనేత కేంద్రాలలోని గ్రామాలలో, మొత్తంగా నేతపనిలో నిమగ్నమై ఉంటారు. ఉపాధి విషయంలో వ్యవసాయం తరువాత చేనేతది రెండవ స్థానం, కుటీర పరిశ్రమల కింద కోట్లాది మందికి ఉపాధి కల్పిస్తున్నది చేనేత పరిశ్రమ. ప్రత్యక్షంగా, పరోక్షంగా 70లక్షల మందికి పైగా ఈ పరిశ్రమ ఉపాధి కల్పిస్తోంది, వీరు మగ్గాల మీద నేసిన వస్త్రాలు, దేశం మొత్తం వస్త్రాల ఉత్పత్తిలో 20% పైగా ఉంటాయి. ప్రపంచ చేనేత వస్త్రాలలో 90% పైగా భారత దేశంలో నేయబడతాయి. భారత దేశంలో దాదాపు 150 చేనేత కేంద్రాలు ఉన్నాయని అంచనా. నూలు, కాటన్, సిల్క్, పట్టు, ఇతర సహజంగా ఉపలబ్ధమయ్యే నార, పీచులతో అద్భుతమైన వస్త్రాలు తయారు చేస్తారు చేనేత కళాకారులు. 2008 నుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా జరుపుతుంది. 2008, ఆగస్టు 7న హైదరాబాదు లోని రవీంద్రభారతిలో జరిగిన చేనేత దినోత్సవ వేడుకలకు నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి హాజరైనారు. 2012, ఏప్రిల్ 6న రవీంద్ర భారతిలో వెంకన్న సారధ్యంలో చేనేత దినోత్సవ చరిత్ర, ఆవశ్యకతను వివరిస్తూ స్వదేశీయం సంగీత నృత్య రూపకం ప్రదర్శించారు. 2012, ఆగస్టు 7న దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట నుండి రాజ్ ఘాట్ వరకు చేనేత వాక్ చేసి జాతీయ స్థాయిలో ఈ దినోత్సవంపై ఆసక్తిని కలిగించారు. 2014లో అదే రాజ్ ఘాట్ లో చేనేత దినోత్సవ ర్యాలీకి ముఖ్య అతిథిగా వచ్చిన అప్పటి కేంద్ర జౌళీ శాఖ మంత్రి సంతోష్ కుమార్ గంగ్వార్ ప్రధానితో చర్చించి చేనేత దినోత్సవాన్ని అధికారికం చేస్తామని మాటిచ్చారు. అన్ని రాష్ట్ర ప్రభుత్వాల, కేంద్ర ప్రాంత ప్రభుత్వాల అంగీకారంతో 2015, జూలై 29న భారత ప్రభుత్వం ఆగస్టు 7ను జాతీయ చేనేత దినోత్సవంగా అధికారిక గెజిట్ విడుదల చేసింది. 2015,ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని భారత ప్రధాని నరేంద్ర మోడీ చెన్నైలో అధికారికంగా ప్రారంభించారు. చేనేత పరిశ్రమ నేడు కుంటుపడింది. అనేక లోటుపాట్ల కారణంగా చేనేత కుటుంబాలకి గిట్టుబాటు ధర లభించడం లేదు. ముడి సరుకు అందుబాటులో లేకపోవడం %-% దారం, నూలు, చెట్ల పూల రంగులుబీ కొనుగోలు చేయడానికి ఎంతో దూరాలు వెళ్ళాల్సిరావడంబీ ముడి సరుకు ధరలు పెరుగుదల- కాటన్/నూలు, సిల్క్, జనప ధరలు పెరగడంబీ ఎరువులు పురుగు మందులు, రసాయనాల ధరలు పెరగడం వల్ల కాటన్ ధరలు విపరీతంగా పెరిగాయి. చేనేత రంగంలో మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు లేకపోవడంబీ ఎన్నో ప్రాంతాల్లో పరిశ్రమ కనీసావ సరాలైన స్థలం, నీళ్ళు, విద్యుత్తు కూడా అందుబాటులో ఉండవు. రంగులు డిజైన్లు క్షణక్షణం మారుతుంటాయి. కొత్త డిజైన్ల కొరత పరిశ్రమను దెబ్బతీస్తోంది. ఇది చేనేత కళాకారులు చేయలేక కాదు, డబ్బు పెట్టేవాళ్ళు -రిస్క్' లేకుండా వ్యాపారం చేయాలను కోవడం కారణం. మార్కెట్ల వ్యవస్థ సదుపాయాలు లేకపోవడం. చేనేత పరిశ్రమ ఉత్పత్తులకు -పేటెంట్' లేకపోవడం వల్ల రక్షణ లేదు, అన్ని సంప్రదాయ డిజైన్లు అనుకరించి నకళ్ళు చేస్తున్నారు. చేనేత సహకార సంస్థలు రాజకీయ జోక్యం వల్ల, అవినీతి వల్ల నష్టాల పాలయాయి. కేంద్ర రాష్ట్ర బడ్జెట్లలలో సరైన నిధుల కేటాయింపులు లేకపోవడం, చేనేత డిజైన్లు నకలు/ కాపీ చేసి, పవర్లూమ్లులు అవే చేనేత అని చెప్పుకుని చెలామణి అయిపోతున్నాయి. తెలంగాణలో చేనేత రంగంలోని 40 వేల కుటుంబాలకు సంక్షేమ కార్యక్రమాలు అమల వుతున్నాయి. పోచంపల్లి, ఆలేరు, కనుకుల, శాయంపేట, కమలా పూర్, ఆర్మూర్, వెల్టూర్, వేములవాడలో బ్లాక్ లెవల్ క్లస్టర్లు ఏర్పాటు అయ్యాయి. పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్కు అభివృద్ధికి రూ.15 కోట్లు కేటాయించారు. లాక్ డౌన్ మరింత ప్రమాదంలోకి తోసింది. చేనేత, మరనేత రంగాలు ఇప్పుడు ఇదే ఇబ్బందుల్లో ఉన్నాయి. లాక్ డౌన్ వల్ల బట్టల వ్యాపారం పూర్తిగా ఆగిపోయింది. దీని ప్రభావం నేత కార్మికులపై తీవ్రంగా ఉంది.ప్రస్తుతం నేత కార్మికులుగా... ఒకరు చేతితో మగ్గంపై నేతనేసే వారు, చేనేత కార్మికులు. రెండోవారు, కరెంటు మెషీన్ల మీద నేతనేసేవారు మరనేత కార్మికులు. లాక్ డౌన్ ఇప్పుడు ఇద్దర్నీ ఇబ్బంది పెడుతోంది. ప్రభుత్వాలు చేనేత రంగానికి తగు ప్రోత్సాహం అందించడంతో పాటు, ప్రతి భారతీయుడు, తాము కొనే వస్త్రాలలో, దుప్పట్లు, తువాళ్ళు, కర్టెన్లు మొదలైన నిత్యం వాడే వస్తువుల్లో, కనీసం 15-20 చేనేత తయారీలు వాడగలిగితే, మన ప్రాచీన సాంస్కృతిక సంపద, వారసత్వం మన గలుగుతుంది. చేనేత మీద ఆధారపడ్డ లక్షలాది కుటుంబాలు మనుగడ సాగించ గలుగుతాయి. రెండున్నర దశాబ్దాలు చట్టసభలలో సభ్యులుగా ఉండి, చేనేతనే తన ధ్యాసగా శ్వాసగా జీవించి, చేనేత కార్మికుల స్థితి గతుల మెరుగుదలకు ఎన్నో పోరాటాలు చేసిన చేనేత పితామహుడు ప్రగడ కోటయ్య వర్ధంతి సందర్భంగా చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరాన్ని గుర్తు చేసు కోవాలి.

## విశాఖ లో ఏకకాలంలో హోటల్స్, లాడ్జీలు, మెన్ హాస్టళ్లపై పోలీసుల తనిఖీలు..

విశాఖపట్నం విశాఖ నగరంలోని జోన్ 1, జోన్ 2 పరిధిలో 80 బృందాలతో 270 మంది పోలీసులతో 80 హాస్టళ్ళు, లాడ్జీలు, 5 మెన్ హాస్టళ్లలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. 80 హాస్టళ్లు, లాడ్జిలు, 5 మెన్ హాస్టళ్లలో పోలీసులు తనిఖీలు జరిపారు. 47 హోటల్స్, లాడ్జీలలో అగ్నిమాపక ఎన్వోసీ (ఔనీఇ)లు లేవని గుర్తించారు. 22 హోటల్స్, లాడ్జీలలో జీఎస్టీ పత్రాలు లేవని, 8 హోటల్స్, లాడ్జీలలో ట్రేడ్ లైసెన్సులు లేనట్లు పోలీసులు గుర్తించారు. హోటల్స్, లాడ్జిలలో ఎఫ్ఎస్ఎస్ఏఐ (ఈటూాంఎ) సర్టిఫికెట్స్ లేవని... 5 హోటల్స్లో సందర్శికులకు సంబంధించి రికార్డులు మెంటైన్ చేయడం లేదు. 5 హోటళ్లలో సీసీటీవీలను పర్యవేక్షించడం లేదు. 36 హోటల్స్, లాడ్జీలలో లగేజ్ స్కానర్, అండర్ వెహికల్ చెక్ మిర్రర్ వంటి యాక్సెస్ లేదని గుర్తించారు. హోటల్స్, లాడ్జీలలో నిబంధనలు పాటించకపోతే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఆదాని ఒప్పందాలు రద్దు చేయాలి

విశాఖపట్నం సేకి నుంచి విద్యుత్ ఒప్పందాలు చేసుకునేందుకు భారీ ముడుపులు చెల్లించిన ఆదానీ ని వెంటనే అరెస్ట్ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వంతో ఆదానీ గ్రూపు చేసుకున్న ఒప్పందాలను అన్నింటిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం నేతలు విశాఖలో నిరసన వ్యక్తం చేశారు.జీవిఎంసీ వద్ద ఆదానీ ఫ్లెక్సీని దహనం చేసి నిరసన తెలిపారు.అంతర్జాతీయంగా ప్రధాని మోడీకి అత్యంత ఆప్తుడైన ఆదానీ అవినీతి, అక్రమాల బాగోతం అమెరికాలో బయటపడినా ఇప్పటివరకు ప్రధాని మోడీ ఈ సంఘటనపై పెదవి మెదపకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.

# శ్వేత విప్లవ పితామహుడు

అందాల పాపను చూసి "అముల్ బేబీ" అని ముద్దుగా పిలవడం మనకు అలవాటు. అముల్ బ్రాండ్ అంటే తెలియని భారతీయులు ఉండరు. అంతటి మహత్తర అముల్ సృష్టికర్త వర్గీస్ కురియన్‌ను గుర్తు చేసుకోవడం మన కనీస కర్తవ్యం. భారత శ్వేత విప్లవ పితామహుడు (ఫాదర్ ఆఫ్ వైట్ రెవొల్యూషన్) డా: వర్గీస్ కురియన్ జన్మదినం 26 నవంబర్ రోజున ప్రతి ఏట దేశవ్యాప్తంగా "జాతీయ క్షీర దినోత్సవం లేదా నేషనల్ మిల్క్ డే" పాటించుట ఆనవాయితీగా మారింది. పాలు, పాల ఉత్పత్తుల్లో పోషక విలువలు, నిత్యం పాలు తాగడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, పాల ఉత్పత్తులను పెంచే మార్గాలు, పాడి పరిశ్రమల లాభసాటి నిర్వహణ, పాల ఉత్పత్తిదారులను కొనియాడడం, పాడి పరిశ్రమను వ్యవసాయ అనుబంధ పరిశ్రమగా రైతులకు పరిచయం చేయడం లాంటి ప్రధాన అంశాలను ప్రచారం చేయడమే లక్ష్యంగా జాతీయ క్షీర దినం వేదికలను వినియోగిస్తారు. భారత్‌లో శ్వేత విప్లవానికి నాంది పలికిన డా: వర్గీస్ కురియన్ కృషితో నేడు పాల ఉత్పత్తుల్లో మన దేశాన్ని అగ్ర స్థానంలో నిలిచింది. కోట్ల పేద రైతుల కుటుంబాల దృష్టిని పాడి పరిశ్రమ వైపుకు మరల్చి, వారి కుటుంబాల్లో/జీవితాల్లో వెలుగులు నింపి, పాల ఉత్పత్తులను ప్రజలకు చేరువ చేసి, భారతీయుల ఆరోగ్యాలను కాపాడిన మహోన్నతుడిగా కురియన్ సేవలను కొనియాడాల్సిందే. కురియన్ దూరదృష్టి, దార్శనికత ఫలితంగా "నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డు" ఏర్పడడం, దాని వ్యవస్థాపక చైర్మన్‌గానే కాకుండా గుజరాత్‌లో "కోఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్(అముల్ డైరీ)" స్థాపన, "ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్" స్థాపన, "అల్లహాబాదు సెంట్రల్ యూనివర్సిటీ" విసీగా పని చేయడం లాంటి అమూల్య సేవలతో తన జీవితాన్ని ఆసాంతం దేశాభివృద్ధికి అంకితం చేశారు. తను చూపిన సహకార పాల ఉత్పత్తుల ఉద్యమం ప్రపంచ దేశాలకు, ముఖ్యంగా అల్పాదాయ దేశాలకు కూడా దారి దీపంగా మారడం హర్షదాయకం. దార్శనికుడు, విలక్షణ ఆలోచనాపరుడు, సామాజిక ఔత్సాహికవేత్త, పేదల పక్షపాతి, నిరంతర శ్రామికుడు, మేధావి అయిన వర్గీస్ కురియన్ 26 నవంబర్ 1921న కోజికోడ్, కేరళలో జన్మించారు. అకుంఠిత దీక్షతో సహకార పాల ఉత్పత్తి సంఘాన్ని ఏర్పాటు చేసి, 1946లో అముల్ డైరీ రూపంలో ప్రపంచంలోనే అతి పెద్ద పాల సహకార సంఘాన్ని స్థాపించిన మహానుభావుడు కురియన్. ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తి చేసిన కురియన్ కృషితో పాల ఉత్పత్తిదారులు ఊపిరి పీల్చుకోవడం, పాల ఉత్పత్తులతో తమ జీవన ప్రమాణాలను మెరుగు పరుచుకోవడం, పాడి పరిశ్రమను లాభాల బాటన నడిపించడం, మధ్యవర్తుల ఆగడాలను అరికట్టడం, మార్కెటింగ్ సౌకర్యాలు పెంచడం, పాడి రైతులకు దిశ నిర్దేశనం చేయడం లాంటి సత్కార్యాలను సుసాధ్యం చేసిన కురియన్ సేవలు మరువలేనివి. కురియన్ కృషితో ప్రపంచంలోనే అతి పెద్ద "ఆపరేషన్ ఫ్లడ్" కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. కురియన్ చొరవతో దాదాపు 30 సంస్థలు ఏర్పడడం, వాటిని రైతులు/శ్రామిక వర్గాలు నడపడం జరుగుతోంది. అముల్ బ్రాండ్ విజయవంతం కావడంలో వర్గీస్ సేవలే ప్రధానం. కురియన్ కృషిని గుర్తించిన పౌర సమాజం ఆయనకు పద్మశ్రీ, పద్మభూషన్, పద్మ విభూషన్, రామన్‌మెగసెసె, కృషి రత్న, వరల్డ్ ఫుడ్ ప్రైజ్ లాంటి పురస్కారాలను అందజేశాయి. జాతీయ క్షీర దినోత్సవం వేదికగా కురియన్ అమూల్య సేవలను గుర్తు చేసుకుంటూ వారు చూపిన బాటలో నడిచే ప్రయాత్నాలను చేయడం, సదస్సుల నిర్వహణ, పాడి రైతులకు శిక్షణలు, పాలలో ఉన్న పోషక విలువలను ఏకరువు పెట్టడం, పౌర సమాజ ఆరోగ్య పరిరక్షణలో పాడి రైతుల పాత్రను శ్లాఘించడం, పాల సరఫరా శృంఖలాలను పటిష్ట పరచడం, డైరీ పరిశ్రమలను నెలకొల్పడం, విద్యాలయాల్లో యువత/పిల్లలకు పోటీలను నిర్వహించడం, పాల ఉత్పత్తిలో ప్రగతి సాధించిన రైతులను ప్రస్తుతించడం లాంటి పలు అంశాలను చర్చించడం జరుగుతుంది. తల్లి ముర్రు పాలే ఏకైక అమృతాహారంగా మన జీవితాలు ప్రారంభమై, తొలి ఒకటి లేదా రెండేళ్లు రొమ్ము పాలును ప్రధాన పోషకాహారంగా తీసుకొని ఎదిగిన మనిషికి పాల ప్రాధాన్యాన్ని విడమర్చి చెప్పాల్సిన పని లేదు. పాల ఉత్పత్తిదారుల ఆరాధ్య దైవంగా నిలిచిన వర్గీస్ కురియన్ చూపిన దారిలో నడుస్తూ, కుటుంబాల ఆదాయాలను/ఆరోగ్యాలను/సుఖసంతోషాలను పెంచుకుంటూ పాడి పరిశ్రమను అనుబంధ ఆదాయ వనరుగా మార్చుకుంటూ దేశ పౌరుల ముంగిట పాలు, పాల ఉత్పత్తులను అందుబాటులో ఉంచుదాం, మానవాళి ఆయురారోగ్య శ్రేయస్సుకు క్షీరాన్ని పునాదిగా మార్చుదాం.

# రైతుల కోసం 9 రిజిస్ట్రేషన్ కేంద్రాలు

విజయవాడ, నవంబర్ 25, అమరావతి నిర్మాణం కోసం చాలామంది రైతులు స్వచ్ఛందంగా తమ భూములను ఇచ్చేందుకు ముందుకొస్తున్నారు. ఇది శుభ పరిణామమని ఏపీ సీఆర్‌డీఏ అదనపు కమిషనర్ మల్లారపు నవీన్ వ్యాఖ్యానించారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులకు శుభవార్త చెప్పారు. వారికి కేటాయించిన ప్లాట్ల రిజిస్ట్రేషన్‌కు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు నవీన్ వెల్లడించారు.తాజాగా.. గవర్నర్‌పేటలోని సీఆర్‌డీఏ కార్యాలయంలో గతంలో రిటర్నబుల్ ప్లాట్లు అందుకోని రైతులకు.. లాటరీ ద్వారా ప్లాట్లు కేటాయించారు. రిటర్నబుల్ ప్లాట్లు పొందిన రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం 9 రిజిస్ట్రేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసింది. లాటరీలో ప్లాట్లు పొంది ప్రొవిజనల్ సర్టిఫికెట్లు అందుకున్న రైతులు వారం లోపు సంబంధిత కేంద్రాలకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.లాటరీకి హాజరైన రైతులకు ఆన్‌లైన్ ర్యాండమ్ సిస్టం ద్వారా నివాస, వాణిజ్య ప్లాట్లకు లాటరీ తీశారు. ముందు ట్రయల్ రన్ వేసి, ఆ తర్వాత ప్రత్యక్ష లాటరీ నిర్వహించారు. ప్లాట్లు పొందిన రైతులకు వారి ప్లాట్లు ఎక్కడ కేటాయించారో వివరించేందుకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేశారు.ఇటీవల నవులూరు, బోరుపాలెం, నెక్కల్లు, కృష్ణాయపాలెం, తుళ్లూరు, వెలగపూడి, నిడమర్రు, అనంతవరం, మందడం గ్రామాలకు చెందిన 37 మంది రైతులకు 120 నివాస, 49 వాణిజ్య ప్లాట్లు అందించారు. భూములిచ్చిన రైతులకు దశల వారీగా రిటర్నబుల్ ప్లాట్లు కేటాయిస్తామని సీఆర్డీఏ అధికారులు చెబుతున్నారు. రాజధాని నిర్మాణానికి భూములు ఇవ్వడం ద్వారా.. అమరావతి ప్రాంతం అభివృద్ధి చెంది రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అధికారులు వివరిస్తున్నారు.అమరావతి అవుటర్ రింగ్ రోడ్ నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయి. జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) అధికారులు.. ఫైనల్ ఎలైన్‌మెంట్, డీపీఆర్, భూసేకరణపై ఫోకస్ పెట్టారు. ఇదే సంవత్సరంలో ఈ ప్రాజెక్టును ప్రారంభించాలని ప్లాన్ చేస్తున్నారు. 2018 లోనే ఈ ప్రాజెక్టు కోసం అడుగులు పడినా.. 2019లో ప్రభుత్వం మారడంతో.. ఆగిపోయింది. ఇప్పుడు మళ్లీ అడుగులు పడటంతో.. ప్లాట్లు పొందిన రైతులకు లబ్ధి చేకూరనుంది.రింగ్ రోడ్డు ప్రాజెక్టును రెండు భాగాలుగా విభజించి అభివృద్ధి చేయనున్నారు. తూర్పు భాగం 78 కి.మీ వరకు ఉంటుంది. పశ్చిమ భాగం 111 కి.మీ ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ప్రాజెక్ట్ మొత్తం పొడవు 189 కి.మీ ఉండనుంది. ఆరు లేన్లుగా ఓఆర్ఆర్‌ను నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టులో 150 మీటర్ల ఆర్‌వోడబ్ల్యూ, మూడు సొరంగాలు, తొమ్మిది ఇంటర్‌ఛేంజీలు, కృష్ణా నదిపై 2 వంతెనలు ఉండనున్నాయని తెలుస్తోంది. ఇది అన్ని ప్రధాన ఎక్స్‌ప్రెస్‌వేలు, జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, మచిలీపట్నం ఓడరేవుకు లింక్ కానుంది.

# మళ్లీ మొదలైన సోషల్ మీడియా వార్

విజయవాడ, నవంబర్ 25, నిజం గడప దాటేలోపు అబద్ధం ప్రపంచాన్ని చుట్టివస్తుంది. ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో ఇది నిజమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఇప్పుడు సోషల్ మీడియా యుగం ప్రారంభమయింది. ఉన్నది లేనట్లు.. లేనిది ఉన్నట్లు చెప్పడానికి ఇది ఎంతో ఉపయోగపడుతుంది. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు రానున్న కాలంలో మరింత వేడెక్కనున్నాయి. సోషల్ మీడియా వేదికగా ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకోవడం గ్యారంటీగా కనిపిస్తుంది. ఎవరూ ఎవరికీ తగ్గని పరిస్థితుల్లో ప్రజలను ఆకట్టుకునేందుకు సోషల్ మీడియా ద్వారా రాజకీయ పార్టీలు తమ ప్రయత్నాలను ఇప్పటికే ఏపీలో ప్రారంభించాయి. ఉదయం నుంచి రాత్రి వరకూ ఏ అంశం పై సోషల్ మీడియాలో పోస్టు చేస్తారో? ఎవరిని లక్ష్యంగా చేసుకుని పోస్టులు పెడతారన్నది రాజకీయ నేతలకు టెన్షన్ పట్టుకుంది. ఒకరకంగా ఏపీలో సోషల్ మీడియా వార్ నడుస్తుందని చెప్పాలి. అధికార టీడీపీ కూటమితో పాటు విపక్ష వైసీపీ కూటములు ఎవరికి వారు ప్రత్యేకంగా తమకంటూ సోషల్ మీడియా టీంలను ఏర్పాటు చేసుకుని అవతలివారిని ఇబ్బంది పెట్టే విధంగా పోస్టులు పెట్టడం గత కొద్ది రోజుల నుంచి ప్రారంభమయింది. ఎన్నికలు ఇప్పుడే లేకపోయినప్పటికీ సోషల్ మీడియా వేదికగా అధికార, విపక్షాల మధ్య వార్ మొదలయిందనే చెప్పాలి. ఫేక్ న్యూస్ ను నిజమని నమ్మించే ప్రయత్నం చేస్తూ ప్రజలను తమ వైపునకు తిప్పుకునే ప్రయత్నంలో రాజకీయ పార్టీలున్నాయి. అయితే ఇందులో కొందరు శృతి మించి పోతున్నారు. వ్యక్తిగత విషయాలను కూడా ప్రస్తావిస్తూ వావీ వరస లేకుండా పోస్టులు పెట్టడం కూడా కనిపిస్తుంది. దీంతో ఇటీవల కాలంలో అధికార పార్టీ సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసే వారిపై చర్యలను ప్రారంభించింది. వైసీపీకి చెందిన సోషల్ మీడియా కార్యకర్తలపై ఇప్పటికే అనేక మందిపై కేసులు నమోదయ్యాయి. అలాగే అనేక మంది అరెస్ట్ కాగా, చాలా మందికి నోటీసులు జారీ చేశారు. అదే సమయంలో వైసీపీ కూడా తమ అధినేత జగన్ పైనా, పార్టీ నేతలపైన టీడీపీ సోషల్ మీడియా అకౌంట్ ద్వారా వచ్చే పోస్టులపై పోలీసులకు రాష్ట్రంలోని పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేసింది. అయితే ఒకరినొకరు పోలీసులకు ఫిర్యాదు చేసుకుంటున్నప్పటికీ పోస్టులు మాత్రం ఆగడం లేదు. వైసీపీ అధినేత జగన్ కూడా తనను ముందుగా అరెస్టు చేయాలని, వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలకు పార్ట అండగా ఉంటుందని, అవసరమైన న్యాయసాయం అందించేందుకు సిద్ధంగా ఉందని ప్రకటించి మరింత రెచ్చిపోయేలా చేశారు. హామీలు అమలు చేయడం లేదంటూ వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులు పోస్టు పెడుతున్నారు. అదే సమయంలో జగన్, అదానీ సంబంధాలు, అవినీతి కార్యక్రమాలంటూ టీడీపీ సోషల్ మీడియా కార్యకర్తలు పోస్టుల మీద పోస్టులు పెడుతున్నారు. అయితే రెండు పార్టీలదీ ఒకటే ధ్యేయం.

తప్పుడు ప్రచారాన్ని జనంలోకి తీసుకెళ్లడం అవతలవారిని డ్యామేజీ చేయడం ముఖ్యంగా కనిపిస్తుంది.

వచ్చే ఎన్నికల్లో లబ్ది పొందడానికి ఇప్పటి నుంచే సోషల్ మీడియావార్ ఏపీలో ప్రారంభమయిందని చెప్పాలి. కూటమి లోని పవన్ కల్యాణ్ ను కూడా కొందరు టార్గెట్ చేసుకుంటున్నారు. ఇలా మొత్తం మీద ఏపీలో సోషల్ మీడియా వార్ ముదిరి ఏ దారికి తీస్తుందోనన్న ఆందోళన ఇరుపార్టీల నతేల్లో నెలకొంది. కానీ రాజకీయ పార్టీల అధినేతలు ఆదేశిస్తేనే ఈ సోషల్ మీడియా వార్ కు తెరపడుతుందని చెప్పవచ్చు.

# యువరైతుల పెళ్లి కోసం బండి యాత్ర

అనంతపురం, నవంబర్ 25,స్వలాభం కోసమో? పార్టీల మైలేజ్ కోసమో? రాజకీయ నాయకులు చేసే పాదయాత్రలు.. బస్సు యాత్రలు ఇప్పటివరకు మనం చూసాం? కొందరుతమ అభిమాన తారలను కలిసేందుకు చేసే సైకిల్ యాత్ర? బైక్ యాత్రలు కూడా చూశాం. కానీ ఎద్దుల బండిపై యాత్ర మీరు ఎప్పుడైనా చూసారా? శ్రీ సత్యసాయి జిల్లా పరిగి మండలం శాసనకోటకు చెందిన యువ రైతు నవీన్ ఎద్దుల బండిపై యాత్ర చేపట్టాడు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను కలిసేందుకు యువరైతు నవీన్ హిందూపురం నుంచి అమరావతికి ఎద్దుల బండిపై యాత్ర మొదలుపెట్టాడు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు? మహిళలపై జరుగుతున్న అకృత్యాలు? డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వివరించేందుకు యాత్ర చేపడుతున్నట్లు నవీన్ చెబుతున్నాడు. అన్నింటికంటే ముఖ్యమైనది? వ్యవసాయాన్ని నమ్ముకున్న యువ రైతులకు పిల్లనిచ్చే వాళ్ళు లేరని? పెళ్లిళ్లు కావడం లేదని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తాను అంటున్నాడు నవీన్. యువ రైతులకు పెళ్లిళ్లు కావాలంటే వ్యవసాయాన్ని లాభసాటిగా చేసే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని? ఈ అన్ని వివరాలు సమగ్రంగా పవన్ కళ్యాణ్‌కు వివరించేందుకు ఎద్దుల బండి యాత్ర చేపట్టినట్లు నవీన్ వెల్లడించాడు.మొత్తం నెలరోజుల పాటు సాగే ఎద్దుల బండి యాత్రలో? రోజుకు 15 నుంచి 20 కిలోమీటర్లు యాత్ర చేపట్టి నెల రోజుల్లో అమరావతిలోని పవన్ కళ్యాణ్‌ను కలుస్తాను అంటున్నాడు. ఎద్దుల బండిలో తన తిండికి కావలసిన పదార్థాలు, సామాన్లతో పాటు? దారిపొడవున వెళ్లే చోట ఎద్దుల కోసం రైతులను అడిగి పశుగ్రాసం తీసుకుంటున్నట్లు యువ రైతు నవీన్ చెబుతున్నాడు. అన్నింటికంటే ముఖ్యంగా నేటి యువతకు, సమాజానికి సందేశాన్ని అందించే విధంగా ఎద్దుల బండి చుట్టూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశాడు. రైతుల సమస్యలు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని కలవడానికి ఎద్దుల బండి యాత్ర చేస్తున్నానని చెప్పడం వరకు బాగానే ఉంది?. యువ రైతులకు పిల్లనిచ్చే వాళ్ళు లేరని? పెళ్లిళ్లు కావడం లేదని కూడా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తాననడంతో? వ్యవసాయం చేస్తున్న పెళ్లికాని ప్రసాదులకు యువ రైతు నవీన్ ఓ టార్చ్ బ్యారర్‌లా కనిపిస్తున్నాడట

# టాప్ లిస్ట్ లో జగన్ సన్నిహితులు

విజయవాడ, నవంబర్ 25, ఈ శాఖ..ఆ శాఖ అని ఏం లేదు. అవకాశం ఉందనుకున్న చోట..అవకాశమే లేదనుకున్న చోట..అన్నింటా ఓ రేంజ్‌లో ఊడ్చేశారట. ల్యాండ్, స్యాండ్, మైనింగ్, లిక్కర్, స్పోర్ట్స్ లాస్ట్‌కు రేషన్ బియ్యాన్ని కూడా వదలలేదట. ఇదంతా గత వైసీపీ సర్కార్ హయాంలో జరిగిన స్కామ్‌ల చిట్టా అని చెప్తోంది ఏపీ ప్రభుత్వం. అయితే కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఏపీలో హాట్ టాపిక్‌గా ఉన్న ఇష్యూస్..ఇప్పుడు మరోసారి తెరమీదకు వస్తున్నాయి. రేపోమాపో యాక్షన్ ఉండబోతుందన్నట్లుగా మారిపోయింది సీన్. ఐదు నెలలుగా డైలీ ఎపిసోడ్‌గా కంటిన్యూ అవుతున్న సిరీస్‌లో.. ఒక్కో ట్విస్ట్‌ను రివీల్ చేస్తారట.స్కామ్‌లు..వాటి సూత్రధారులపై యాక్షన్‌కు టైమ్ వచ్చేసిందంటున్నారు ఏపీ సీఎం చంద్రబాబు. ఇక వరుసపెట్టి కారుమబ్బులు కమ్మేయడం ఖాయమంటున్నారు. ఈ స్కామ్‌లపై చర్యల విషయంలో డైరెక్టుగా చంద్రబాబే రంగంలోకి దిగినట్లు కనిపిస్తోంది. కుంభకోణాలు..వాటి వెనుకున్న కీలక నేతలే టార్గెట్‌గా..పోలీస్ ఆఫీసర్లకు కీలక ఆదేశాలు ఇచ్చారట చంద్రబాబు. ఏ శాఖలో ఏం జరిగిందో..ఏ స్కామ్ కథేంటో అన్నీ తెలిసి కూడా యాక్షన్ తీసుకోకపోతే ప్రజల ఏమనుకుంటున్నారో మీరే చెప్పాలంటూ పోలీస్ ఉన్నతాధికారులనే ప్రశ్నించారట. దీంతో పోలీస్ బాస్‌లు ఉరుకులు పరుగులు పెట్టే పరిస్థితి వచ్చిందంటున్నారు.చంద్రబాబు చెప్తున్న ఐదారు స్కామ్‌లల్లో..వైసీపీ కీలక నేతల హస్తం ఉందన్నది ఓపెన్ సీక్రెట్ అలిగేషన్. ఆడుదాం ఆంధ్రాలో అప్పటి క్రీడా శాఖమంత్రి ఆర్కే రోజా, మైనింగ్ విషయంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రేషన్ బియ్యం ఇష్యూలో కొడాలి నాని, మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, భూ కబ్జాలు, లిక్కర్ లింకుల్లో వైసీపీ పెద్ద నేతల హస్తం ఉందని కూటమి నేతలు చెప్తున్నారు. ఇప్పటివరకు ఆరోపణల వరకే పరిమితమైన ఈ వ్యవహారంలో..కొన్ని లీడ్స్ దొరికినట్లు తెలుస్తోంది. అందుకే యాక్షన్ స్టార్ట్ చేయాలని.. స్లోగా ఉంటే కుదరదంటూ అధికారులకు ఆదేశాలిచ్చారట సీఎం చంద్రబాబు.పెద్ద పెద్ద స్కామ్‌ల వెనక ఉన్న కీలక నేతలు ఎవరో ఎక్స్‌పోజ్ చేసి యాక్షన్ తీసుకోవాల్సిందేనని ఆర్డర్స్ ఇచ్చారట. ప్రత్యేకంగా సీఐడీ, ఏసీబీతో పాటు ఐదుగురు అత్యున్నత స్థాయి ఆఫీసర్లతో వన్ టు వన్ మీటింగ్ పెట్టిన బాబు..ఏ కేసు దర్యాప్తు ఎంతవరకు వచ్చింది.. దర్యాప్తులో అసలేం జరుగుతోందో క్లారిటీ తీసుకున్నారట. ఇప్పటివరకు పలు కేసుల్లో జరిగిన దర్యాప్తు మీద అసంతృప్తి వ్యక్తం చేశారట చంద్రబాబు.చంద్రబాబు రంగంలోకి దిగడంతో నెక్ట్స్ ఏం జరగబోతుందన్నది ఆసక్తికరంగా మారింది. భూకబ్జాలు, ఇసుక దోపిడీ, మద్యం కుంభకోణం, మైనింగ్ అక్రమాలు, రేషన్ బియ్యం మాఫియా, ఆడుదాం ఆంధ్రా..లాంటి స్కామ్‌లలో..గత ప్రభుత్వంలో మంత్రులుగా చేసిన వారిలో కొందరిని రాబోయే వారం రోజుల్లోనే అరెస్ట్ చేసే అవకాశాలు ఉన్నాయంటున్నారు. ఐదారుగురు కీలక నేతల్లో కనీసం ఒకరిద్దరు అయినా జైలుకు వెళ్లడం ఖాయమన్న టాక్ వినిపిస్తోంది. అయితే ముందుగా అరెస్ట్ అయ్యేదెవరనే దానిపై మాత్రం సస్పెన్స్ కంటిన్యూ అవుతోంది.ఇప్పటికే సోషల్ మీడియా పోస్టులు అంటూ అరెస్టులు కంటిన్యూ అవుతున్నాయి. అడ్డగోలుగా పోస్టులు పెట్టడమే కాదు అసభ్యంగా మాట్లాడిన వైసీపీ మద్దతుదారులను కేసులు వెంటాడుతున్నాయి. ఇలా ఒక్కొక్కరిని ఒక్కో కేసులో ఇరికించేస్తోంది కూటమి ప్రభుత్వం. కొడాలి నాని, వల్లభనేని వంశీ చుట్టూ ఉచ్చు బిగిస్తోంది టీడీపీ. ఇక నెక్ట్స్ టార్గెట్‌గా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేరు కీలకంగా వినిపిస్తోంది. ఆయనను ఏదో ఒక కేసులో కార్నర్ చేయడం పక్కాగా కనిపిస్తోంది. స్యాండ్, మైనింగ్ విషయంలో పెద్దిరెడ్డి మీద తీవ్ర స్థాయిలో ఆరోపణలు ఉన్నాయి. ఆ దిశగా పావులు కదుపుతున్నట్లు చర్చ జరుగుతోంది.అంతేకాదు వైసీపీ టాప్ లీడర్లు, జగన్‌కు సన్నిహితంగా ఉన్నవారు కూడా కూటమి టార్గెట్ లిస్ట్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. లిక్కర్ స్కామ్ వెనక జగనే ఉన్నారని ఆరోపిస్తున్నారు కూటమి నేతలు. వీటన్నింటి మీద వరుస కేసులు నమోదు చేయడమే కాదు..సూత్రధారులు ఎంత పెద్దోళ్లు అయినా విడిచి పెట్టొద్దని ఆదేశాలు ఇచ్చారట సీఎం చంద్రబాబు. దీంతో ఈ మూడు నాలుగురోజుల్లో ఏదో బ్లాస్టింగ్ న్యూస్ రాబోతుందన్న చర్చ అయితే జరుగుతోంది.

# లోకల్ టూ గ్లోబల్ అంటున్న విశాఖ కుర్రాళ్లు...

విశాఖపట్టణం, నవంబర్ 25, విశాఖకు చెందిన తారమండల్ టెక్నాలజీస్ స్పేస్ టెక్ రంగంలో ప్రపంచంలో తనదైన ముద్ర వేస్తుందని ఫోర్బ్స్ ఇండియా గుర్తించింది. తాజాగా రిలీజ్ చేసిన డి గ్లోబలిస్ట్ లిస్టులో టాప్ 200 స్టార్టప్ జాబితాలో తారమండల్ టెక్నాలజీస్‌కు చోటు కల్పించింది. గ్లోబల్ బిజినెస్ పొటెన్షియల్, ఇన్నోవేషన్, విస్తరణ ప్రణాళికలను గుర్తించి జాబితాలో చోటు కల్పించింది. ఫోర్బ్స్ ఇండియా ఎలైట్ గ్లోబలిస్ట్ జాబితాలో చోటు అంత సామాన్యంగా దక్కదు. కొన్ని వేల స్టార్టప్‌లు తమ ప్రణాళిక్ని ఆశయాలను..స్టార్టప్ పురోగతిని వివరిస్తూ నామినేషన్లు పంపిస్తారు. అందులోనుంచి కొన్నింటిని ఎంపిక చేస్తారు. అలా ఫోర్బ్స్ కు వచ్చిన కొన్ని వేల నామినేషన్ల నుంచి తారమండల్ టెక్నాలజీస్ ఎంపిక అయింది. ఆంధ్రప్రదేశ్ నుంచి ఫోర్బ్స్ డి గ్లోబలిస్ట్ జాబితాలో చోటు దక్కించుకున్న స్టార్టప్ తారమడంల్ టెక్నాలజీస్ ఒక్కటే. అంతే కాదు మొత్తం జాబితాలో స్పేస్ టెక్నాలజీ, శాటిలైట్ టెక్నాలజీ రంగంలో పని చేస్తున్న ఏకైక స్టార్టప్ కూడా తారమండల్ టెక్నాలసీస్‌నే. ఈ నామిషన్ల పరిశీలనకు ఫోర్బ్స్ ఇండియా విభిన్నరంగాల ప్రముఖులతో ఓ కమిటీని నియమిస్తుంది. వారు ఈ స్టార్టప్‌లు ఆయా రంగాల్లో చేస్తున్న కృషిని ఎసెస్ చేస్తారు. తారమండల్ బృందం చేస్తున్న కృషిని ఫోర్బ్స్ ఇండియా ప్రశంసించింది. భవిష్యత్‌లో ప్రపంచ స్పేస్ టెక్నాలజీ రంగంలో తమదైన ముద్ర వేస్తారని అంచనా వేసింది.ఫోర్బ్స్ ఇండియా జాబితాలో చోటు దక్కించుకోవడం.. తమకు గౌరవం కల్పించడంతో పాటు మరింత గౌరవం పెంచిందని తారమండల్ టెక్నాలజీస్‌కు చెందిన విలీన్ జడ్సన్ అంటున్నారు. తమ స్టార్టప్ సస్టెయినబుల్ శాటిలైట్ టెక్నాలజీ మీద పని చేస్తోంది.. నెట్ జీరో ఆర్బిట్స్ టార్గెట్ సాధించాలనుకుంటున్నామని చెబుతున్నారు. స్పేస్ డెబ్రిస్‌ను తొలగించే మిషన్‌లో తాము మెరుగైన పాత్ర పోషిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. స్పేస్ మిషన్స్ లో భవిష్యత్ కు ఉపయోగడే ఎన్నో రకాల సొల్యూషన్స్‌ను రూపొందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వినీల్ జడ్సన్ అంటున్నారు. ఇది తమ కంపెనీకి ఓ మైల్ స్టోన్ మాత్రమే కాదని ఆంధ్రప్రదేశ్‌కు కూడా గర్వకారణం అన్నారు. మేక్ ఇన్ వైజాగ్ ఫర్ ది వరల్డ్ అనేలా తమ స్టార్టప్ ఉంటుందన్నారు. ఫోర్బ్స్ ఇచ్చిన గుర్తింపుతో మరింత ఆత్మవిశ్వాసంతో ముందు ముందు మరిన్ని అంతర్జాతీయ కంపెనీలతో కొలాబరేట్ అయ్యేందుకుప్రయత్నాలు చేస్తున్నారు. స్పేస్ టెక్నాలజీస్‌కు ఆంధ్రప్రదేశ్‌ను ఓ హబ్‌గా చేయాలని అనుకుంటున్నామని.. విశాఖ కేంద్రం నుంచే గ్లోబల్ల టాలెంట్‌ను ఇన్వెస్ట్ మెంట్‌ను ఆకర్షిస్తామని నమ్మకం వ్యక్తం చేస్తున్నారు.తారమండల్ టెక్నాలజీస్‌కు ఫోర్బ్స్ గుర్తింపు రావడం భారత టెక్నాలజిల్, ఇండస్ట్రియల్ ల్యాండ్ స్కేప్ ఏపీ ప్రజెన్స్‌ను మరింత పెంచుతుందని వినీల్ చెబుతున్నారు. ప్రస్తుత గుర్తింపుతో తారమండల్ టెక్నాలజీస్ కు అంతర్జాతీయ గుర్తింపు వచ్చినట్లే. తారమండల్ టెక్నాలజీస్‌ను ఆంధ్రా యూనివర్సిటీ విద్యార్థులు 2023లోనే ప్రారంభించారు. వినీల్ జడ్సన్ సీఈవో, ఫౌండర్ గా వ్యవహరిస్తున్నారు. డాక్టర్ రాజేష్, రామరాజ్యలక్ష్మి, గౌతం, నీలకంటేశ్వరరెడ్డి టీమ్‌గా మారి.. స్పేస్ టెక్నాలజీతో పని చేస్తున్నారు.

ఏయూ యూనివర్శిటీ ప్రొఫెసర్ మల్లిఖార్జున రావు మెంటార్ గా ఉంటున్నారు. శాటిలైట్ టెక్నాలజీలో అత్యున్నత సాంకేతికతను అభివృద్ధి చేసే విషయంలోతమకు హద్దులు ఉండవని ఈ టీం నమ్మకంతో ఉంది.

# కార్తీక మాసంలో ఆఖరి సోమవారం కీసర గుట్టకు పోటెత్తిన భక్తులు

మేడ్చల్ జిల్లా కార్తీక మాసంలో ఆఖరి సోమవారం కావడంతో తెల్లవారుజామునుండే శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి కీసరగుట్టకు భక్తులు పోటెత్తారు.. స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు.. స్వామివారికి కార్తీక మాసంలో అత్యంత ప్రీతికరమైన దీపారాధన చేస్తూ మహిళలు తమ మొక్కలను చెల్లించుకుంటున్నారు.

## ఢిల్లీ ఎన్నికల్లోనూ బాబు, పవన్

న్యూఢిల్లీ, నవంబర్ 25, (న్యూస్ పల్స్) మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ సాధించిన సంచలన విజయానికి కారణాలేమిటన్నదానిపై అందరూ రకరకాలుగా విశ్లేషిస్తున్నారు.అందరూ ఓ కారణం చెబుతున్నారు. అదేమిటంటే ఎన్డీఏ నేతల ప్రచారం. మహారాష్ట్రతో సంంబధం లేకపోయినప్పటికీ పవన్ కల్యాణ్ లాంటి ఎన్డీఏ నేతలు ప్రచారం చేశారు.చంద్రబాబు రెండు రోజుల ప్రచారం ఆయన సోదరుడి మరణం కారణంగా రద్దు అయింది. కానీ ప్రచారానికి మాత్రం సిద్దమయ్యారు. ఇలా కలసికట్టుగా ప్రచారం చేయడం వల్ల మంచి ఫలితాలు వచ్చాయని ఇక ముందు ఇదే ట్రెండ్ కొనసాగించాలని ఎన్డీఏ కూటమి నిర్ణయించే అవకాశం ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో పార్లమెంట్ ఎన్నికల్లో ఎప్పటికప్పుడు స్వీప్ చేస్తున్న బీజేపీ అసెంబ్లీ ఎన్నికల దగ్గరకు వచ్చే సరికి పూర్తిగా వెనుకబడిపోతోంది. గత మూడు సార్లు అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీనే విజయం సాధించింది.ఈ క్రమంలో ఈ సారి అయినా ఆ పార్టీని ఓడించాలని లకష్యంగా పెట్టుకున్నారు. ఈ సారి బిన్నమైన పోల్ స్ట్రాటజీని అనుసరించాలని ఎన్డీఏ కూటమి ప్లాన్ చేసుకునే అవకాశం ఉంది. కేజ్రీవాల్ తనను అరెస్టు చేశారని సానుభూతి కోసం రాజకీయాలు చేస్తున్నారు. దాన్ని తిప్పికొట్టే వ్యూహంతో బీజేపీ ముందుకు వెళ్లే అవకాశం ఉంది. ఢిల్లీలో ఉండేవారంతా ఇతర రాష్ట్రాలకు చెందినవారే. ఉపాధి కోసం వచ్చి స్థిరపడిన వారు ఉంటారు. ఉత్తరాదిలో ఉంటుంది కాబట్టి ఉత్తరాది ప్రజలు ఎక్కువగా వస్తారు. దక్షిణాది వారు కాస్త తక్కువగా ఉంటారు. అయితే వారు గెలుపోటముల్ని ప్రభావితం చేసేంత స్థాయిలోనే ఉంటారని అంచనా వేస్తున్నారు. పలు నియోజకవర్గాల్లో తెలుగు ప్రజలు ఉంటారు.వీరందర్నీ ఈ సారి ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి బీజేపీ వైపు మళ్లించేలా పవన్ తో పాటు చంద్రబాబుతోనూ ప్రచారం చేయించుకునే అవకాశాలు ఉన్నాయి. ఎన్డీఏ కూటమి ఎప్పుడూ లేనంత బలంగా కనిపిస్తోంది. బీజేపీకి పూర్తి స్థాయి మెజార్టీ ఉన్నప్పుడు మిత్ర పక్షాలకు పెద్దగా ప్రాధాన్యత ఉండేది కాదు.కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. బీజేపీ మిత్రపక్షాలపై ఆదారపడింది. అలాగని మిత్రపక్షాలు బెట్టు చేయడం లేదు. కలసిపోయి పని చేస్తున్నాయి. ప్రచారం కూడా ఒకరికొకరు చేసుకుంటున్నారు.


# టీడీఆర్ బాండ్స్ లో అవకతవకలు

తిరుపతి, నవంబర్ 25,తిరుపతి కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవారి పాదాల చెంత వెలిసిన నగరం.. ప్రతి రోజు లక్షల మంది రాకపోకలు సాగిస్తుంటారు. తిరుపతి అభివృద్ధికి ఏ ప్రభుత్వం వచ్చినా అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటుంది. అయితే వైసీపీ ప్రభుత్వ హయాంలో.. ఈ నగరానికి ఏమైంది. అన్నట్లు తయారైంది పరిస్థితి.. 5 సంవత్సరాలు అడ్డగోలు నిర్ణయాలతో, పాలకుల ఓంటెద్దు పోకడతో తిరుపతి సిటీ స్థాయి దిగజారింది. ప్రజల సమస్యల పరిష్కారానికంటే తమ సొంత లాభం కోసం ప్రజా ప్రతినిధులు పనిచేశారన్న ఆరోపణలున్నాయి.కార్పోరేషన్ కు జరిగిన ఎన్నికలలో ప్రతిపక్షం గెలవ కూడదని.. అప్పటి వైసీపీ నేతలు అధికారాన్ని అడ్డంపెట్టుకుని ప్రత్యర్థులతో అసలు నామినేషన్లు కూడా వేయనివ్వలేదు.. వేసిన చోట బెదిరించి మరీ ఉపసంహరింప చేసి ఏకగ్రీవం చేసారు. కొన్నిచోట్ల నామినేషన్లు అనర్హత వేటుతో అడ్డు తొలగించారు.. తర్వాత మేయర్‌ను కేవలం కీలుబొమ్మగా మార్చి అప్పటి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి , అయన కూమారుడు అభినయ్‌రెడ్డిలు చక్రం తిప్పారని పెద్ద ఎత్తున అరోపణలు వచ్చాయి. గతంలో ఎన్నడూ లేని విదంగా ఇద్దరు డిప్యూటీ మేయర్ల సంస్కృతి వైసీపీ పాలనలో ప్రారంభమైంది. అందులో దులో బాగంగా బీసీ సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ శీరిష మేయర్‌గా ఎంపిక కావడంతో డిప్యూటీ మేయర్‌గా మొదట ముద్ర నారాయణను ఎంపిక చేసారు. తర్వాత ఎమ్మెల్యే కూమారుడు భూమన అభినయ్ రెడ్డి రెండవ డిప్యూటీ అయ్యాడు. అప్పటికే పాలక వర్గం మొత్తం అభినయ్ కనుసన్నలలో నడుస్తుంది. తర్వాత అతను డిప్యూటీ మేయర్ కూడా కావడంతో మేయర్ పూర్తిగా దమ్మి అయ్యారు.పాలకమండలి సమావేశాలలో మేయర్ మాత్రమే ఉన్నతాసనంలో కూర్చోవాల్సి ఉండగా.. తిరుపతిలో మాత్రం ఎమ్మల్యే, కమిషనర్ కూడా సభ్యులకు ఎదురుగా వేదిక మీద ఉండేవారు.. అయితే ప్రభుత్వం మారిన తర్వాత ప్రస్తుత జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఎక్కడా లేని ఆ సంప్రదాయానికి తెర దించారు. మేయర్ మాత్రమే సభ్యుల ఎదురుగా కూర్చొనేలా చర్యలు తీసుకున్నారు.ఆ క్రమంలో జూపార్క్ రోడ్ లో టూరిజం శాఖ ముంతాజ్ హోటల్ కు అనుమతి ఇచ్చింది. ఎస్వీ యూనివర్సిటి మధ్య నుంచి ఆ హోటల్ వరకు రహదారి వెళ్ళే విధంగా నగర పాలక సంస్థ మాస్టర్ ప్లాన్ రూపొందించి పనులు ప్రారంభించాలని చూసింది. అయితే విద్యార్థి సంఘాలు తీవ్ర స్థాయిలో వ్యతిరేకించడంతో వారిని అణచి వేయడానికి ప్రయత్నించారు. అయితే పూర్వ విద్యార్థులు కోర్టుకు వెళ్ళడంతో పాటు స్థానిక ప్రతిపక్షాలు వ్యతిరేకించాయి. చివరి వరకు ఎస్వీ యూనివర్సిటిలో రహదారులు వేయడానికి ప్రయత్నించి విఫలం అయ్యారు. ఇది అప్పటి పాలక మండలికి తగిలిన మొదటి దెబ్బ అని చెప్పవచ్చు.ముంతాజ్ హోటల్ వ్యవహారంతో మొదటి సారిగా వైసీపీ నాయకుల పై తిరుపతిలో బహిరంగంగా వ్యతిరేకత కనిపించింది. తర్వాత బలవంతంగా తిరుపతి చుట్టు పక్కల మాస్టర్ ప్లాన్ రహదారుల పనులు ప్రారంభించారు. వాటికి సంబంధించి టీడీఅర్ బాండ్స్ ఇష్యూతో రాష్ట వ్యాప్తంగా నగర పాలక సంస్థ పరువు గంగలో కలసి పోయింది. టీటీడీ పాలకమండలిలో సైతం చక్రం తిప్పిన భూమన.. టీటీడీ నిధుల్లో ఒక శాతం తిరుపతి లో స్కావెంజర్స్ నియామాకానికి ఇవ్వాలని పాలక మండలిలో తీర్మానం చేసినప్పుడు పెద్ద ఎత్తున విమర్శలు పాలయ్యారు. ఆ సందర్భంగా తమ మందిమాగదుల ద్వారా సెల్ఫ్ ప్రొటెక్షన్ చేయించుకోవడానికి ప్రయత్నించి మరింత అభాసు పాలయ్యారు.అయితే తాము అనుకున్నవన్నీ చేయడానికి.. తమకు అనుకూలమైన సిబ్బందిని తెచ్చుకున్నారు. గతంలో విశాఖ తో పాటు అత్యంత ఖరీదైన ప్రాంతాల్లో పనిచేసిన వివాదాస్పద అధికారిని డిప్యూటేషన్ మీద తెప్పించుకుని మాస్టర్ ప్లాన్ రహదారుల దందా చేయించారు. అదే విదంగా పుంగనూరు, కుప్పంలో పనిచేసిన వివాదాస్పద అధికారి వర్మను సైతం తిరిగి తెప్పించుకున్నారు. మున్సిపల్ కమిషనర్, డిప్యూటీ కమషనర్‌లను ఏరికోరి నియమించుకున్నారు. వీరందరి సాయంతో ఓటర్ల జాబితా ను సైతం అడ్డగోలుగా మార్చి వేసారు.స్మార్ట్ సిటీ నిధులను మంచి నీళ్ళలా ఖర్చు పెట్టారు. అందుకు ప్రత్యక్ష ఉదాహరణ.. నిబంధనలు తుంగలో తొక్కి కపిల తీర్థం సర్కిల్‌లో ట్రాఫిక్ కు ఇబ్బంది అయినప్పటికి నిర్మించిన హోటల్.. స్మార్ట్ సిటీ నిధులు సుమారు 2కోట్లకు పైగా ఖర్చు పెట్టి విలాసవంతమయిన హోటల్ నిర్మింప చేసిన భూమన తన అనుచరుడుడికి లీజుకు ఇచ్చారు. అయితే మారిన ప్రభుత్వం కూడా ఎందుకో దాని పైన చర్య తీసుకోలేదు..ఇలాంటి వ్యవహారాలు పెద్ద ఎత్తున గత ఐదు సంవత్సరాలలో నడిచాయయంట.మాజీ ప్రజా ప్రతినిధులకు సహాకరించిన అదికారులపై గత మూడు నెలలుగా విజిలెన్స్ తో పాటు శాఖ పరమైన విచారణ కొనసాగుతుంది. గత వారంలో మూడు రోజుల పాటు అనంతపురం రీజనల్ డైరెక్టర్ విశ్వనాథ్ నేతృత్వంలో మూడు బృందాలు తిరుపతిలో విచారణ చేపట్టాయి. ఆ తర్వాత మళ్లీ తిరుపతికి చేరుకున్న విచారణ బృందం తమ పని చేసుకుపోతోంది. ఇటీవల బదిలీ అయిన రెవెన్యూ అధికారి కేఎల్ వర్మ, మేనేజర్ చిట్టిబాబు, డీఈ విజయకుమార్ రెడ్డిపై అక్రమ ఆరోపణలపై లోతుగా విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది.వైసీపీ ప్రభుత్వంలో పుంగనూరు మున్సిపల్ కమిషనర్‌గా కూడా పనిచేసిన వర్మ అవకతవకలపై ప్రత్యేక దృష్టిపెట్టినట్టు సమాచారం. ఇప్పటికే విచారణ కమిటీ బృందంపై తీవ్రస్థాయిలో ఒత్తిళ్లు వస్తున్నట్టు తెలిసింది. అయితే ఆర్డీ విశ్వనాథ్ ముక్కుసూటిగా వ్యవహరిస్తారన్న పేరుండడంతో విచారణ ఎదుర్కొంటున్న వారి ఎత్తులు పారడం లేదన్న ప్రచారం జరుగుతోంది. మరో రెండు రోజుల్లో విచారణ పూర్తికానుందని, నివేదికను డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు అందజేయనున్నట్టు సమాచారం.ఓ వైపు శాఖ పరమైన విచారణ.. మరో వైపు విజిలెన్స్ విచారణ జరగుతున్న నేపథ్యంలో నగర పాలక సంస్థ అధికారులు భయపడుతున్నారంట. తాము ఊడిగం చేసిన వార అధికారం కోల్పోవడంతో.. తమను బయటపడేసే వారి కోసం అమరావతి చుట్టు తిరుగుతున్నారంట. మొత్తం మీద పాపాలకు సహాకరిస్తే పరిస్థితి ఇలాగే ఉంటుందని అంటున్నారు. అయితే ప్రస్తుతం కూడా తిరుపతిలో వైసీపీ నేతల పెత్తనమే నడుస్తుండటంపై టీడీపీ కేడర్ రకరకాల అనుమానాలు వ్యక్తం చేస్తుంది. ప్రస్తుత కార్పొరేషన్ కమిషనర్‌పై అధికార పార్టీ వర్గాలు ఇన్చార్జ్ మంత్రికి ఫిర్యాదు చేశాయి. అయితే ఇంత వరకు ఆయన్ని బదిలీ చేయలేదు, ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు తిరుపతి అక్రమాలపై సీరియస్‌గా దృష్టి పెట్టకపోతే.. గత ప్రభుత్వ హయాంలో జరిగిన పాపాలన్నీ గంగలో కలిసిపోతాయని తెలుగు తమ్ముళ్లు గగ్గోలు పెడుతున్నారు.

## గిరిజన తండాల కోసం కంటైనర్ ఆస్పత్రి

విశాఖపట్టణం, నవంబర్ 25,గిరిజన ప్రాంతాల్లో డోలీ మోతలకు స్వస్తి పలకాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులు వినూత్నంగా ఆలోచించారు. కంటెయినర్ ఆసుపత్రిని ఆందుబాటులోకి తెచ్చారు. మొదట పైలట్ ప్రాజెక్ట్‌గా పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మండలం తోణాం పీహెచ్‌సీ పరిధి కరడవలసలో.. 3 గదుల కంటెయినర్ ఆసుపత్రిని సిద్ధం చేశారు.కొండపైనున్న కరడవలస గ్రామానికి సరైన దారి లేదు. దీంతో మైదాన ప్రాంతంలో తయారుచేసిన కంటెయినర్‌ను అక్కడికి తరలించేందుకు రూ.15 లక్షల వరకు వెచ్చించారు. ఈ కంటెయినర్‌లో వైద్యుడి గది, రోగులకు నాలుగు పడకలతో మరో గది, టీవీ, బాల్కనీ ఉన్నాయి. దీంట్లో 15 రకాల వైద్యపరీక్షలు చేయనున్నారు. ఇది 10 గ్రామాల గిరిజనులకు సేవలు అందిచనుంది.దీనికి సంబంధించిన వీడియోను తెలుగుదేశం పార్టీ విడుదల చేసింది. 'పార్వతీపురం జిల్లాలోని కొండ శిఖర గ్రామాల్లో ప్రతి ఒక్కరికీ వైద్యం అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో.. కూటమి ప్రభుత్వం గిరి వైద్య కేంద్రాల పేరిట కంటెయినర్ ఆస్పత్రుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది' అని టీడీపీ స్పష్టం చేసింది.'అనార్యోగానికి గురైన వారిని, ప్రసవాల కోసం గర్భిణులను డోలీలో మోసుకుంటూ కొండల నుంచి కిందకు తీసుకు వెళ్ళాల్సిన పరిస్థితి ఉండేది. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత డోలి మోతలకు స్వస్తి పలకాలని సీఎం చంద్రబాబు ఆదేశాలతో, తొలుత పైలట్ ప్రాజెక్టుగా సాలూరు మండలం తోణాం పీహెచ్‌సీ పరిధి గిరిశిఖర పంచాయతీ కరడవలసలో కంటైనర్ ఆస్పత్రిని నెలకొల్పారు. కంటైనర్ ఆసుపత్రికి గిరి ఆరోగ్య కేంద్రం అని నామకరణం చేశారు' అని టీడీపీ వెల్లడించింది.ఈ కంటెయినర్ ఆసుపత్రి సేవలను పరిశీలించిన తర్వాత.. మరికొన్నింటిని అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యంగా రోడ్డు సౌకర్యం లేని గ్రామాల్లో దీన్ని ఏర్పాటు చేయాలని యోచిస్తోంది. మన్యంలో మరికొన్ని ప్రాంతాల్లో కంటెయినర్ ఆసుపత్రులను ఏర్పాటు చేసే అవకాశం ఉంది. మరికొన్ని అందుబాటులోకి వస్తే.. గిరిబిడ్డలకు కష్టాలు తప్పనున్నాయి

## నేడు జాతీయ న్యాయ దినోత్సవం



భారతదేశంలో జాతీయ న్యాయ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నవంబర్ 26 న జరుపుకుంటారు. 1979 లో నాటి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రతి సంవత్సరం నవంబర్ 26 న నేషనల్ లా డే నిర్వహించాలని ప్రకటించారు . 1949లో భారత రాజ్యాంగ కమిటి రాజ్యాంగ ముసాయిదాను చేపట్టింది. కమిటీ సభ్యులు 1949 నవంబరు 26 వ తేదీన తొలి ముసాయిదా ప్రతులపై సంతకాలు చేశారు. అది 1950 జనవరి 26 వ తేదీ నుంచి అమల్లోకి వచ్చింది. రాజ్యాంగ మౌలిక లక్ష్యం సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందరికీ అందించడం, కాబట్టి రాజ్యాంగ ముసాయిదా ప్రతుల తొలి సంతకాల రోజైన నవంబరు 26 తేదిని జాతీయ న్యాయదినోత్సవముగా ఎంచుకున్నారు. ఈ దినోత్సవము నాడు న్యాయవాదులు సమావేశమై న్యాయాన్ని కాపాడుతామని న్యాయ ప్రతిజ్ఞ చేస్తారు

# అచ్చెన్న వర్సెస్ కూన రవి

శ్రీకాకుళం, నవంబర్ 25, ఒకరేమో మంత్రి అచ్చెన్నాయుడు. మరొకరేమో ప్రభుత్వ మాజీ విప్ కూన రవి.. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకులైన ఆ ఇద్దరి మధ్య కోల్డ్ వార్ నడుస్తోందట. పార్టీకి వీరవధేయులైన ఆ ఇద్దరు నేతలు జిల్లా వ్యవహారాల్లో స్వపక్షంలో విపక్షంలా వ్యవహరిస్తున్నారట. దాంతో జిల్లా టీడీపీశ్రేణులు, ప్రభుత్వ యంత్రాంగం కొంత ఇబ్బంది పడుతున్నాయట. జిల్లాలో తెలుగు తమ్ముళ్లు ఒకరిని సపోర్ట్ చేయలేక..మరొకరికి దూరంగా ఉండలేక తలలు పట్టుకుంటున్నారంట.

సిక్కోలు జిల్లా టిడిపిలో గ్రూప్ పొలిటిక్స్ కొత్తేమీ కాదు. దశాబ్దాలుగా జిల్లా వాసులు ఆ గ్రూప్ పొలిటిక్స్‌ను, ఆ గ్రూపుల మధ్య ఆధిపత్య పోరును ప్రత్యక్షంగానో, పరోక్షంగానో చూస్తునే ఉన్నారు. జిల్లా టీడీపీలో నిన్న మొన్నటి వరకు కిమిడి కళావెంకట్రావ్ గ్రూపు , వర్సెస్ కింజరాపు ప్యామిలీగా వార్ ఉండేది. అయితే 2024 ఎన్నికల ముందు శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గ టిడిపి సమన్వయకర్తగా ఉన్న కళా వెంకట్రావుకు విజయనగరం జిల్లా చీపురుపల్లి టికెట్ కేటాయించి శ్రీకాకుళం జిల్లా నుంచే పంపించేశారు.ఇక కళావెంకట్రావు గ్రూపుకే చెందిన మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ దంపతులకు శ్రీకాకుళం టికెట్ దక్కలేదు. అలాగే మాజీ స్పీకర్ ప్రతిభ భారతిని కాదని రాజాం టికెట్‌ను కొండ్రు మురళికి కేటాయించారు. ఇలా మొత్తంగా ఈసారి ఎన్నికలలో కళా వెంకట్రావు గ్రూపుకు గట్టిగానే చెక్ పడింది. అయితే కళా వెంకట్రావు విజయనగరం జిల్లాకు వెళ్లిపోయినప్పటికీ ఇప్పుడు ఆయన ప్లేసును ఆమదాలవలస టిడిపి ఎమ్మెల్యే కూన రవికుమార్ భర్తీ చేస్తున్నారన్న టాక్ వినిపిస్తుంది.కూన రవికుమార్ రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. 2014లో టీడీపి ప్రభుత్వ విప్ గా పని చేశారు. టిడిపి జిల్లా అధ్యక్షుడిగా వ్యవహరించారు. జిల్లాలో బలమైన సామాజిక వర్గాలలో ఒకటైన కలింగ సామాజికవర్గానికి చెందిన నేత కూన రవి. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంపై విజయం సాధించడంతో కూన రవికుమార్ కు క్యాబినెట్ బెర్త్ కన్ఫర్మ్ అని అందరూ భావించారు. కానీ అనూహ్యంగా కింజరాపు ప్యామిలికే కేంద్ర , రాష్ట్ర మంత్రి పదవులు దక్కాయి.


అమాత్య యోగం దక్కని కూనరవికుమార్ కి మంచి నామినేటెడ్ పోస్ట్ లభిస్తుందని ఆయన వర్గం ఆశించింది. అది కూడా దక్కలేదు. పైపెచ్చు ఇటీవల కూన రవి సామాజిక వర్గానికే చెందిన ఇచ్చాపురం ఎమ్మెల్యే బెందాళనీ అశోక్ కు ప్రభుత్వ విప్ గా స్థానం కల్పించి పార్టీ అధిష్ఠానం రవికి ఝలక్ ఇచ్చింది. రవికి పదవులు అందినట్టే అంది చేజారటం వెనుక అదృశ్య శక్తులుగా శ్రీకాకుళం జిల్లాకి చెందిన కేంద్ర రాష్ట్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, అచ్చం నాయుడు ఉన్నారని జిల్లాలో గుసగుసలు వినిపిస్తున్నాయి.జిల్లాలో పొలిటికల్ గా మరో పవర్ సెంటర్ తయారు కాకుండా జాగ్రత్త పడటంలో భాగంగా అధినేత వద్ద బాబాయ్, అబ్బాయి తమ పలుకుబడిని కూన రవికుమార్ కి వ్యతిరేకంగా ఉపయోగిస్తున్నారట. అది తెలిసి కూన రవికుమార్ సైతం కింజరాపు కుటుంబంపై గుర్రుగా ఉన్నారంటున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో మినహా ఆయన వీలైనంతవరకు అచ్చన్నాయుడు, రామ్మోహన్ నాయుడుల కార్యక్రమాలకు దూరంగానే ఉంటున్నారు. కొన్ని సందర్భాలలో ఎదురు పడిన పెద్దగా మాట మంతి కూడా ఉండటం లేదు. ప్రభుత్వం కేటాయించిన గన్ మెన్ల వద్దని తిరస్కరించారు రవి. తనకు సింపులుగా ఉండటమే ఇష్టమని రవి పైకి చెప్పినప్పటికి..మంత్రి పదవి దక్కని కారణనీగా గన్ మెన్లను తిరస్కరించి తన అసంతృప్తిని వెళ్లగక్కారు అని అంతా భావిస్తున్నారు.మంత్రి పదవులు దక్కాక మొదటిసారి జిల్లాకి వచ్చిన రామ్మోహన్ నాయుడు, అచ్చంనాయుడులకి విశాఖ నుంచి శ్రీకాకుళం వరకు భారీ ర్యాలీతో స్వాగతం పలికారు అభిమానులు.

దానికి ఏమాత్రం తీసిపోని విధంగా ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి జిల్లా కి వచ్చిన రవికి ఆయన స్వాగతం పలికి బలప్రదర్శన చేశారు. జిల్లా సమీక్ష సమావేశాల్లో ఎమ్మెల్యేగా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న ఒక ఆముదాలవలస నియోజకవర్గ సమస్యలే కాకుండా సీనియర్ నేతగా, మిగతా నియోజకవర్గాలు, జిల్లా సమస్యల పైన గళం విప్పుతున్న కూన రవి పార్టీలో పెద్దన్న పాత్ర పోషించే ప్రయత్నం చేస్తున్నారు.సమయం సందర్భం వచ్చినప్పుడల్లా కూన రవి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న అచ్చెన్నాయుడుని టార్గెట్ చేస్తున్నారు. జిల్లాలో జరిగిన మొదటి జెడ్పీ సమీక్ష సమావేశంలో రైతులకు ఎక్కడ ఎరువులు అందలేదని తీవ్ర అవస్థలు పడుతున్నారని ధ్వజమెత్తారు. ఇక ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో సైతం స్వపక్షంలో విపక్షంలవ మంత్రి అచ్చం నాయుడును టార్గెట్ చేస్తూ శ్రీకాకుళం జిల్లాలో జీడి, కొబ్బరి రైతులను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయంటూ విరుచుకుపడ్డారు. ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు లేవనెత్తుతున్న అంశాలను మంత్రులు కనీసం రాసుకోవడం లేదని డైరెక్ట్‌గా అచ్చెన్నాయుడ్నే టార్గెట్ చేయడంతో.. ఆయన లెగిసి వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది.అసలే శ్రీకాకుళం జిల్లా రాజకీయాలలో కుల ప్రధాన్యత అధికం. కాలింగ, తూర్పుకాపు, వెలమ సామాజిక వర్గాల హవా జిల్లాలో ఎక్కువగా నడుస్తుంది. ఈ మూడు బిసి కులాల మద్య అన్ని పార్టీల్లో ఆధిపత్యపోరు నడుస్తుంటుంది.

ఆ క్రమంలో పార్టీ అధిష్ఠానం జిల్లా రాజకీయాలను ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలించి అడుగులు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలా కాదని సామాజిక వర్గాల సమతుల్యం పాటించకపోతే తగిన మూల్య చెల్లించుకోక తప్పదని విశ్లేషకులు అంటున్నారు.

## నేడు భారత రాజ్యాంగం దినోత్సవం

## -భారత రాజ్యాంగం వర్ధిల్లాలి




సుదీర్ఘకాలం పరాయి పాలనలో మగ్గిన దేశం భారతదేశం. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలితాలతో 1947 ఆగస్టు 15న స్వతంత్ర భారత్‌గా అవతరించింది. ఆ తర్వాత ప్రతి స్వతంత్ర దేశానికి ఒక రాజ్యాంగం వుండాలి. రాజ్యాంగం అంటే దేశానికి, ప్రజలకు, ప్రభుత్వానికి కరదీపిక వంటిది. ఆ దీపస్తంభపు వెలుగుల్లో సర్వసత్తాక సౌర్వభౌమాధికార దేశంగా ప్రగతి వైపు అడుగులు వేయాలి. అందుకనే రాజ్యాంగానికి ఆధునిక ప్రజాస్వామ్య చరిత్రలో అంతటి విశిష్టమైన స్థానముంది. కోట్లాదిమంది ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మన దేశం కంటే ముందు అనేకదేశాలు రాజ్యాంగాలను రచించాయి. అయితే భారత రాజ్యాంగ రచన ఒక సంక్లిష్టం. దీనికి కారణం... దేశంలో అనేక మతాలు, తెగలు, ఆదీవాసీలు, దళితులు, అణగారిన, పీడనకుగురైన వర్గాలు... తదితరులున్నారు. వీరి ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యాంగ రచన ఒక సవాల్‌లాంటిదే. ఈ నేపథ్యంలో భారత మొదటి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ నేతృత్వంలోని రాజ్యాంగ సభ డా.బాబాసాహెబ్ అంబేద్కర్ సారథిగా డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటైంది. రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ భిన్నత్వ సమ్మేళితమైన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడంలో ఎంతగానో శ్రమించారు. రాజ్యాంగమంటే కేవలం ప్రభుత్వ విధివిధానాలు, శాసనసభల రూపకల్పనే కాదు కోట్లాది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింభించాలన్నది ఆయన ప్రధానాశయం. ఆయన కృషి ఫలితంగానే ప్రపంచంలోనే కొత్తదైన రాజ్యాంగం రూపుదిద్దుకుంది. అందుకనే ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారతరాజ్యాంగం ఉన్నతవిలువలు కలిగిందంటూ మన్ననలు పొందింది. భారత రాజ్యాంగానికి 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ ఆమోదం తెలిపింది. 2015లో అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా నవంబర్ 26న ఏటా రాజ్యాంగ దినోత్సవం నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. మన దేశంలో ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకొంటున్నారు. 1949లో ఇదే రోజున భారత రాజ్యాంగానికి రాజ్యాంగ సభ ఆమోదం తెలిపింది. తర్వాత 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. నవంబర్ 26ను నేషనల్ లా డే లేదా సంవిధాన్ దివస్‌గానూ పిలుస్తారు. నేటికి భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 74 ఏళ్లు పూర్తవుతుంది. ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవాలని నవంబర్ 19, 2015న భారత ప్రభుత్వం ప్రకటించింది. ముంబైలో అంబేద్కర్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఈ ప్రకటన చేశారు. 2015లో అంబేద్కర్ 125వ జయంతి వేడుకలను నిర్వహించారు. అంబేద్కర్‌కు నివాళిగా రాజ్యాంగ దినోత్సవం జరుపుతున్నట్టు కేంద్రం ప్రకటించింది. రాజ్యాంగ దినోత్సవం పబ్లిక్ హాలిడే కాదు. కానీ ప్రభుత్వం విభాగాల్లో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిస్తారు.

## కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు

హైదరాబీఆద్‌కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సంచలన వ్యాఖ్యాలు చేసారు. కూకట్ పల్లి నియోజక వర్గంలో నెల రోజులుగా 550 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు నిలిపివేసారని అన్నారు. మంత్రి చేతుల మీదగా లబ్ధిదారులకు అందజేస్తామని నెల రోజులుగా అధికారులు చెబుతున్నారు. చెక్కుల కోసం కోసం ఎమ్మెల్యే ఇంటి చుట్టూ లబ్ధిదారులు తిరుగుతున్నారు. కళ్యాణ లక్ష్మి షాది ముభరక్ చెక్కులు ఎమ్మెల్యే పంపిణీ చేసే ఆనవాయితీ వుంది. కానీ ప్రభుత్వ అధికారులు మాత్రం మంత్రి వస్తేనే లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని అంటున్నారు నెల రోజులుగా కలెక్టర్, ఆర్డిఓ , ఏంఆర్ఓలు, పలుమార్లు ఫోన్ చేసిన మంత్రి వస్తానే పంపిణీ అనే సమాధానం చెప్పాడం సరైన పద్ధతి కాదు. ఎమ్మెల్యే రావడం అధికారులకు ఇబ్బంది అయితే అధికరులే పంపిణీ చేయండి. కానీ కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు ఇబ్బంది పెట్టితే ఊరుకొం . రేపు ఉదయం 11 గంటల వరకు లబ్దిదారులకు పంపిణీ చేయకపోతే ఏంఆర్ఓ ఆఫీసు దగ్గర ధర్నా చేస్తామని అన్నారు.

# కాంగ్రెస్ కోలుకొనేది ఎలా....

మహారాష్ట్ర ఎన్నికల చరిత్రలో తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ కేవలం 16 సీట్లు మాత్రమే గెలుచుకుంది. ఘోర పరాజయం తర్వాత ఆ పార్టీ ఈవీఎంలపై ఆరోపణలు చేసింది. ఈవీఎంల డేటా వల్లే ఎన్నికల్లో ఓడిపోయామని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ అన్నారు. జైరాం ప్రకటనతో పాటు మహారాష్ట్రలో కాంగ్రెస్ ఓటమికి కారణాలేవైనా కావొచ్చు కానీ.. ఆ ఓటమికి ప్రధానంగా ఐదుగురు నేతలే కారణమంటున్నారు పార్టీ వర్గాలు. లోక్‌సభలో అద్భుతమైన పనితీరు కనబరిచిన తర్వాత గెలుపు బాధ్యతను ఈ ఐదుగురు కాంగ్రెస్ నేతల భుజస్కందాలపై వేసుకున్నారు. అయితే దానిని విజయవంతం చేయడంలో ఈ నేతలు విఫలమయ్యారని చెబుతున్నారు.మొదటిగా వినిపిస్తున్న పేరు కేసీ వేణుగోపాల్. కేసీ వేణుగోపాల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి. అధ్యక్షులు తర్వాత కాంగ్రెస్‌లో ఈ పదవి అత్యంత కీలకమైనదిగా పరిగణిస్తారు. హర్యానాలో ఓటమి తర్వాత కేసీ వేణుగోపాల్ స్వయంగా మహారాష్ట్రకు డిప్యుటేషన్‌పై వచ్చారు. అతను ఇక్కడ పెద్ద నాయకుల సైన్యాన్ని రంగంలోకి దించారు. కానీ అవన్నీ ఇక్కడ ఫలించలేదు. కూటమి పార్టీలతో సమన్వయం చేయాల్సిన బాధ్యత కేసీ వేణుగోపాల్‌దే. అయినా సీట్ల పంపకం నుంచి ఓటింగ్ వరకు కాంగ్రెస్‌లో సమన్వయం కొరవడింది. సీట్ల పంపకాల సమయంలో నానా పటోలే, సంజయ్ రౌత్ మధ్య పోరు చర్చనీయాంశమైంది.ఎన్నికల సందర్భంగా మాజీ హోం మంత్రి సుశీల్ కుమార్ షిండే షోలాపూర్ సౌత్ స్థానంలో శివసేన (యుబిటి) స్థానంలో స్వతంత్ర అభ్యర్థిగా బహిరంగంగా ప్రకటించుకున్నారు. ఈ డ్యామేజ్‌ను కేసీ వేణుగోపాల్ కంట్రోల్ చేయలేకపోయారు. అలాగే షిండేపై ఎలాంటి చర్య తీసుకోలేదన్న అపవాదు మూటకట్టుకున్నారు. సుశీల్ కుమార్ షిండే కుమార్తె ప్రణితి షిండే ప్రస్తుతం షోలాపూర్ స్థానం నుంచి కాంగ్రెస్ ఎంపీగా ఉన్నారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేరళకు చెందిన శక్తివంతమైన నేత రమేష్ చెన్నితాలను కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్‌గా నియమించింది. వ్యూహం సిద్ధం చేయడం, సమన్వయం చేయడం, క్యాడర్‌ను బలోపేతం చేయడం ఇన్‌ఛార్జ్‌ల పని. ఈ మూడు పనులను చెన్నితలా సరిగ్గా చేయలేకపోయారన్న వాదనలు వినిపిస్తున్నాయి. విదర్భ కాంగ్రెస్‌కు బలమైన కోటగా పరిగణిస్తారు. అక్కడ కూడా పార్టీ ఘోరంగా ఓడిపోయింది. ముంబై, ఉత్తర మహారాష్ట్రలో కూడా కాంగ్రెస్ వెనుకబడింది. ముంబైలో చెన్నితాల స్థిరంగా ఉన్నారు. కానీ సరైన ఇన్‌పుట్‌లను సమన్వయం చేయడంలో, సేకరించడంలో విఫలమయ్యారు.మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు నానా పటోలే ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి కోసం ప్రధాన పోటీదారు.పటోల్ కూడా చాలాసార్లు ఈ విషయాన్ని బహిరంగంగా చెప్పారు. సీట్ల పంపకం, టిక్కెట్ల ఎంపికలో పటోలే మంచి పని చేసినా ఫలితాలు ఇవ్వడంలో పటోలే విఫలమయ్యారని తేలింది. పటోలే స్వస్థలమైన భండార్-గోడియాలో, కాంగ్రెస్ ఆరు అసెంబ్లీ స్థానాల్లో ఒకదానిని మాత్రమే గెలుచుకోగలిగింది. పటోలే తన సొంత నియోజకవర్గంలో 208 ఓట్లతో గెలుపొందారు. ఇదొక్కటే కాదు, పటోల్ కంచుకోట అయిన నాగ్‌పూర్‌లో కూడా కాంగ్రెస్ ఇరుక్కుపోయింది. ఇక్కడ 6 స్థానాలకు గానూ కాంగ్రెస్ కేవలం 2 మాత్రమే గెలుచుకుంది. నానా పటోలే మొత్తం ఎన్నికలలో సుమారు 55 ర్యాలీలలో ప్రసంగించారు, అయితే కాంగ్రెస్ పార్టీ ఒకటి రెండు సీట్లు మాత్రమే గెలుచుకోగలిగింది.మధుసూదన్ మిస్త్రీ మహారాష్ట్రలో టిక్కెట్ల పంపిణీ, స్క్రీనింగ్‌కు బాధ్యత వహించారు. మహారాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ 102 మంది అభ్యర్థులను నిలబెట్టగా, ఆ పార్టీకి చెందిన 86 మంది అభ్యర్థులు విజయం సాధించలేకపోయారు. పర్సంటేజీలో చూస్తే కాంగ్రెస్ అభ్యర్థులు 16 శాతం మాత్రమే గెలవగలరు. బాలాసాహెబ్ థోరట్, పృథ్వీరాజ్ చవాన్ వంటి కాంగ్రెస్ హేమా హేమీ నేతలు ఎన్నికల్లో ఓడిపోయారు.కొల్హాపూర్ నార్త్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికల మధ్య నామినేషన్ ఉపసంహరించుకున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మధుసూదన్ మిస్త్రీ ఏ ప్రాతిపదికన అభ్యర్థులను ఎంపిక చేశారనే ప్రశ్న తలెత్తుతోంది. క్షేత్రస్థాయిలో రాజకీయ పరిస్థితి గురించి అతనికి తెలియదా? అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. మధుసూదన్ మిస్త్రీ గతంలో పలు రాష్ట్రాల్లో స్క్రీనింగ్ కమిటీలకు అధిపతిగా ఉన్నారు. అయితే ఆ రాష్ట్రాల్లోనూ ఆ పార్టీ ఘోర పరాజయాన్ని చవిచూసింది.సునీల్ కానుగోలు కాంగ్రెస్ ఎన్నికల వ్యూహకర్త.

బీజేపీ వ్యూహాన్ని అర్థం చేసుకుని కాంగ్రెస్‌కు వ్యూహం సిద్ధం చేయడమే కానుగోలు బాధ్యత. మహారాష్ట్రలో బీజేపీ మైక్రో మేనేజ్‌మెంట్ వ్యూహాన్ని కానుగోలు బృందం అర్థం చేసుకోలేకపోయింది. ఈసారి మధ్యప్రదేశ్ తరహాలో మహారాష్ట్రలోనూ బీజేపీ మైక్రో మేనేజ్‌మెంట్ వ్యూహాన్ని సిద్ధం చేసింది. ఆ పార్టీ చేసిన ఈ వ్యూహం ఫలించి, ఇరుక్కుపోయిన సీట్లను కూడా బీజేపీ గెలుచుకుంది.హర్యానాలో ఓటమి తర్వాత సమీక్ష గురించి మాట్లాడిన కాంగ్రెస్, మహారాష్ట్రలో నెల రోజుల్లోనే కుప్పకూలింది. ఓటమిపై కాంగ్రెస్ హైకమాండ్‌పై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే తొలుత ప్రచారానికి దూరంగా ఉన్నారు. చివరికి, పెద్ద నాయకులు ఖచ్చితంగా తమ బలాన్ని ప్రయోగించారు. కానీ ప్రయోజనం లేదు. కాంగ్రెస్ పెద్ద నాయకులు మహారాష్ట్ర ఎన్నికల్లో దూకుడుగా ప్రచారం చేయడం గానీ, వ్యూహాలు పన్నేందుకు మహారాష్ట్రలో ఉండడం గానీ కనిపించలేదు. దీనికి విరుద్ధంగా, అమిత్ షా స్వయంగా మహారాష్ట్రలో బిజెపి వైపు నుండి రాజకీయ చదరంగం ఆడారు. ఇలాంటి పరిస్థితుల్లో ఓటమి తర్వాత కాంగ్రెస్ హైకమాండ్‌పై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

## ప్రతిపక్షాలు లేని రాష్ట్రాలు... ఆ జాబితాలో చేరిన మహారాష్ట్ర

ముంబై, నవంబర్ 25, దేశంలోనే మహారాష్ట్ర ఒక్క రాష్ట్రమే కాదు.. ప్రతిపక్ష నాయకుడు లేని రాష్ట్రాల జాబితాలో ఆంధ్ర ప్రదేశ్, గుజరాత్, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్, నాగాల్యాండ్, సిక్కిం లాంటి రాష్ట్రాలు ఉన్నాయి. ఈ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో అధికార పార్టీలు భారీ మెజారిటీతో విజయాన్ని నమోదు చేశాయి.మహారాష్ట్ర రాజీకాయాలు గత అయిదు సంవత్సరాలుగా థ్రిల్లర్ సినిమాకు తలపించే విధంగా ఉన్నాయి. ఇప్పుడు ఎన్నికలు ముగిసినా కొన్ని తేలని ప్రశ్నలు అలాగే మిగిలిపోయాయి. ఎన్నికల్లో ఆరు ప్రధాన పార్టీలు రెండు కూటములుగా తలపడ్డాయి. అయితే ఎన్నికల ఫలితాలు మాత్రం వార్ వన్ సైడే అన్నట్లు వెలువడ్డాయి. అధికార మహాయుతి పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధించింది. ఈ కూటమిలో బిజేపీ, అజిత్ పవర్ ఎన్సీపీ, షిండ్ శివసేన ఉండగా.. ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ కూటమిలో శరద్ పవార్ ఎన్సీపీ, ఉద్ధవ్ శివసేన, కాంగ్రెస్ ఉన్నాయి. అయితే ఎన్నికలు ముగిసిన ప్రతిపక్ష కూటమిలో ఏ పార్టీకి కూడా కనీసం 10 శాతం సీట్లు కూడా రాలేదు. దీంతో మూడు పార్టీలు కలిసి ప్రతిపక్ష నాయకుడిని ఎన్నుకుంటాయా? లేక ఆ పదవి కోసం కూడా పార్టీల మధ్య కుమ్ములాటలు ఉంటాయా? అనేది పెద్ద ప్రశ్నగా మారింది.మొత్తం 288 అసెంబ్లీ సీట్లలో అధికార కూటమికి 235 సీట్లు లభించాయి. ఇందులో బిజేపీ అత్యధికంగా 132 సీట్లు సాధించింది. దీంతో ముఖ్యమంత్రి పదవి బిజేపీ అభ్యర్థికే దక్కే అవకాశాలున్నాయి. మరోవైపు కొత్తగా కొలువుదీరిన అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీకి 16 మంది ఎమ్మెల్యేలు ఉండగా, శరద్ పవార్ ఎన్సీపీకి 10 సీట్లు మాత్రమే ఉన్నాయి. ప్రతిపక్ష కూటమిలో అత్యధికంగా ఉద్ధవ్ బాల్ థాక్రే శివసేన పార్టీకి 20 సీట్లు లభించాయి. కానీ నిబంధనల ప్రకారం.. అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా పొందడానికి ఒక పార్టీకి కనీసం 10 శాతం సీట్లు ఉండాలి. అయితే మొత్తం 288 అసెంబ్లీ సీట్లలో 29 సీట్లు ఒకే పార్టీ సాధించి ఉండాలి.ప్రతిపక్ష కూటమిలో ఏ పార్టీకి కూడా ఆ సంఖ్య దక్కలేదు. దీంతో 15వ మహారాష్ట్ర అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడు లేకుండానే కొనసాగుతుంది. దేశంలో 16వ లోక్ సభ కూడా ప్రతిపక్ష నాయకుడు లేకుండా సాగింది. అయితే ప్రతిపక్ష కూటమిలోని అన్ని పార్టీల ఎమ్మెల్యేల సంఖ్య కలిపితే పది శాతం కంటే ఎక్కువగా ఉన్నా.. నిబంధనల ప్రకారం ఒకే పార్టీకి 10 శాతం సీట్లు తప్పకుండా లేకుంటే ప్రతిపక్ష హోదా దక్కదు. అందుకుగాను ఒకే పార్టీలోకి మిగతా పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు మారాల్సి ఉంటుంది. ఇప్పటి రాజకీయాలలో అది కుదిరే పనికాదు. 18వ లోక్ సభ ఎన్నికల్లో బిజేపీ, ఎన్సీపీ, శివసేన కూటమి మహారాష్ట్రలో ఓడిపోయినా.. కేవలం అయిదు నెలల్లోనే అసెంబ్లీ ఎన్నికల్లో విజయదుందుభి మోగించింది. బిజేపీకి అత్యధికంగా 132 సీట్లు, షిండే శివసేనకు 57 సీట్లు, అజిత్ పవార్ ఎన్సీపీకి 41 సీట్లు వచ్చాయని ఎన్నికల కమిషన్ తెలిపింది.ఈ ఎన్నికలు మహారాష్ట్ర రాజకీయాలో కురువృద్ధుడు అయిన శరద్ పవార్ ఘోర పరాజయం చవిచూశారు. ఇనేళ్ల ఆయన రాజకీయ ప్రస్థానంలో ఆయన పార్టీ కేవలం 10 సీట్లు మాత్రమే సాధించడం అవమానకరంగా మారింది. అలాగే మహారాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీక బాలాసాహెబ్ థాక్రేకు వారుసుడైన ఉద్ధవ్ థాక్రే కు కూడా కేవలం 20 దక్కాయి. వీరిద్దరి పార్టీలు రెండుగా చీలి పోవడం వల్లనే వీరి రాజకీయ దుస్థితికి కారణమని రాజకీయ నిపుణులు చెబుతున్నారు.

# పవన్ ప్రచారంతో కమలానికి పెరిగిన ఓటు షేర్

విజయవాడ, నవంబర్ 25, మహారాష్ట్ర ఎన్నికల్లో మహా యూటీ కూటమి ఘనవిజయం సాధించింది. బిజెపి నేతృత్వంలోని ఆ కూటమి 230 సీట్లు సాధించి రికార్డు విజయాన్ని సొంతం చేసుకుంది. బిజెపి సొంతంగా 132 సీట్లు గెలుచుకోగా..శివసేన 57 స్థానాలు..ఎన్సీపీ 41 సీట్లు సాధించింది. కాంగ్రెస్ నేతృత్వంలోని మహా వికాస్ అఘాడి ఘోర పరాజయం చవిచూసింది. ఉద్ధవ్ థాక్రే శివసేన 20 చోట్ల, కాంగ్రెస్ 16 చోట్ల, శరద్ పవర్ నేతృత్వంలోని ఎన్సిపి పది చోట్ల విజయం సాధించాయి. అయితే ఈ ఎన్నికల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన కేకే సర్వే అంచనాలు నిజమయ్యాయి. ఆ సంస్థ వెల్లడించిన ఎగ్జిట్ పోల్స్ ఎగ్జాక్ట్ గా నిలిచాయి. ఈ సంస్థ అధినేత కిరణ్ కొండేటి ఆసక్తికర విషయాలను వెల్లడించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ ప్రచారం ప్రభావం పై మాట్లాడరు కూడా.మహారాష్ట్ర ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ప్రచారం చేశారు. ఐదు చోట్ల ప్రచార ర్యాలీలో, బహిరంగ సభల్లో మాట్లాడారు. బల్లార్ పూర్, చంద్రపూర్, పూణె కంటోన్మెంట్, హార్డ్ సర్ పూర్, కస్బపేట్, డెగ్లూర్, లాతూర్,సోలాపూర్నియోజకవర్గాల్లో ఆయన ప్రచారం చేశారు. పవన్ ప్రచారం చేసిన ప్రాంతాల్లో బిజెపి కూటమి ఘన విజయం సాధించింది. మహారాష్ట్ర ఎన్నికల్లో పవన్ ప్రభావం స్పష్టంగా కనిపించిందని కేకే సర్వే అధినేత కిరణ్ కొండేటి చెప్పారు. మహారాష్ట్రలో నివసిస్తున్న తెలుగు ప్రజలు పవన్ పిలుపునకు స్పందించారని.. బిజెపి కూటమిని ఆదరించాలని చెప్పుకొచ్చారు. పవన్ ప్రచారంతో బిజెపికి ఒకటి రెండు శాతం ఓటింగ్ పెరిగి ఉండొచ్చని కూడా అంచనా వేశారు. బిజెపికి ఇన్నాళ్లకు బలమైన ప్రజా ఆకర్షణకు ఉన్న పవన్ కళ్యాణ్ దొరికాడని తెలిపారు. బిజెపి మిత్రుడిగా పవన్ మరింత ఎదిగే అవకాశం ఉందని కూడా అంచనా వేశారు. ఏపీలో కూడా కేకే సర్వే అంచనాలకు అనుగుణంగా ఎన్నికల ఫలితాలు వచ్చాయి. ఏపీవ్యాప్తంగా 175 స్థానాలకు గాను టిడిపి కూటమికి 161, వైసీపీ 14 చోట్ల విజయం సాధిస్తుందని సర్వే పేర్కొంది. దానికి దగ్గరగానే ఈ ఫలితాలు వచ్చాయి. ఇప్పుడు మహారాష్ట్ర ఎన్నికల్లో సైతం బిజెపి కూటమి 225 సీట్లలో విజయం సాధిస్తుందని కేకే సర్వే తెలిపింది. కానీ ఆ కూటమికి 230 స్థానాలు వచ్చాయి. కేకే సర్వే వెల్లడించిన మాదిరిగానే సీట్లు రావడంతో ఆ సంస్థ పేరు జాతీయస్థాయిలో మార్మోగిపోతోంది.

## మారుమూల గ్రామాల్లో నివసించే వలస ఆదీవాసి ప్రజల సంక్షేమమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం : ఎస్పీ రోహిత్ రాజు

అశ్వాపురం వేములూరు గ్రామంలో ఆదీవాసి ప్రజలకు రోటరీ క్లబ్,భద్రాచలం వారి సహకారంతో అశ్వాపురం పోలీసుల అద్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ అశ్వాపురం మండలంలోని వేములూరు,మనుబోతులగూడెం, మల్లయ్య గుంపు,అయితయ్య గుంపు,సంతోష్ గుంపు, నాగేశ్వరరావు గుంపు,గుండ్ల మడుగు వలస గొత్తికొయ గ్రామాలలో నివసించే ఆదీవాసి ప్రజలకు వేములూరు గ్రామంలో అశ్వాపురం పోలీసుల ఆధ్వర్యంలో రోటరీ క్లబ్,భద్రాచలం వారి సహకారంతో ఈ రోజు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రారంభించారు.మొత్తం 07 గుత్తికోయ గ్రామాల నుంచి సుమారు 400 కుటుంబాలకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.నిపుణులైన వైద్యులచే వైద్య చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.అనంతరం అక్కడ ఉన్న యువతకు వాలీబాల్ కిట్లను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లాలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల సంక్షేమం కోసం జిల్లా పోలీసు శాఖ తరపున ఎల్లప్పుడూ కృషి చేస్తున్నామని తెలిపారు.ఇందులో భాగంగానే తెలంగాణ-చత్తీస్గఢ్ రాష్ట్రాల సరిహద్దు గ్రామాలలోని ఆదీవాసి ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని కూడా పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు.వాతావరణంలో మార్పుల కారణంగా దోమలు అధికమై మలేరియా,డెంగ్యూ లాంటి విషజ్వరాలు ప్రబలే ప్రమాదం ఉంటుంది కాబట్టి ప్రతి ఒక్కరు తమ చుట్టుప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.నిషేధిత సిపిఐ మావోయిస్టులు తమ మనుగడ కోసం ఆదివాసి ప్రాంతాలు అభివృద్ధి చెందకుండా అడ్డుకుంటున్నారని అన్నారు.అభివృద్ధి నిరోధకులుగా మారిన నిషేధిత మావోయిస్టులకు సహకరించవద్దని,మావోయిస్టుల గురించి ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువతీ,యువకులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకొని తమ తల్లిదండ్రులకు ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ మెడికల్ క్యాంపు ఏర్పాటుకు సహకరించిన రోటరీ క్లబ్ వారికి,వైద్య బృందానికి మరియు అశ్వాపురం పోలీస్ అధికారులకు ఈ సందర్భంగా ఎస్పీ గారు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవలు అందించిన వైద్యులను సన్మానించారు.అనంతరం వైద్య శిబిరంలో పాల్గొన్న వారితో ఎస్పీ గారు సహపంక్తి భోజనం చేశారు.అనంతరం మారుమూల గ్రామాలైన మనుబోతులగూడెం మల్లయ్య గుంపు గుత్తి కోయ గ్రామాలను ఎస్పీ గారు సందర్శించారు.ఈ కార్యక్రమంలో మణు గూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగ రాజు, అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి,ఎస్సైలు తిరుపతి రావు,రవుఫ్ మరియు రోటరీ క్లబ్ ప్రెసి డెంట్, భద్రాచలంబాలాజీగారుతదితరులు పాల్గొన్నా

# రాంగ్ రూట్ లో వస్తున్నారని ప్రశ్నించినందుకు యువకుల పై దాడి

## -బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో జవాన్ గా విధులు నిర్వహిస్తున్న చరణ్, అశ్విన్ పై 40 మంది యువకులు మెరుపు దాడి



రంగారెడ్డి మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాలాపూర్ కొట్రస్ వద్ద పుణ్యక్షేత్రానికి వెళ్లి తన బామ్మర్ది ఇంటి నుంచి సొంత గ్రామం బడంగ్ పెట్ కు బాలాపూర్ గ్రామం నుండి బయలుదేరిన చరణ్ ,అశ్విన్ బాలాపూర్ కోట్రస్ వద్ద రాంగ్రోట్లో లైట్ వేసుకోకుండా వచ్చిన వాహనాదారుడు ఎందుకు ఇలా రాంగ్ రూట్లో వస్తున్నారు అని ఇలా రాత్రి సమయంలో ఈ విధంగా రావడం వలన ఎదుటి వారికి యాక్సిడెంట్ జరిగి ప్రాణాలు పోయే అవకాశం ఉంటుందని



ప్రశ్నించిన చరణ్ నన్నే ప్రశ్నిస్తావా నేను ఎవరో నీకు తెలుసా అని నేను లోకల్ బాలాపూర్ వలనే ప్రశ్నిస్తవ అని చరణ్ అశ్విని పై మెరుపు దాడికి దిగి తక్షణమే వాళ్ళ మిత్రులకు ఫోన్ చేసి బాలాపూర్ గ్రామం నుంచి 30 నుంచి 40 మంది వచ్చి చరణ్ అశ్విన్లపై దాడి చేయడం జరిగింది. సమాచారం తెలుసుకున్న బాలాపూర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మల్లాపూర్ లో ఉన్న రికవర్ హాస్పిటల్ తరలించడం జరిగింది. బాలాపూర్ పోలీసులు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు..

# వారిద్దరి అధ్యాయం ముగిసినట్టేనా

ముంబై, నవంబర్ 25, (న్యూస్ పల్స్) మహారాష్ట్ర గెలిచింది. జార్ఖండ్ ఓడిపోయింది. మహారాష్ట్రలోనూ సొంతంగా కాదు కదా.. కూటమి పెట్టుకుంటేనే గెలిచింది కదా.. మహారాష్ట్ర గెలుపు పై కొంతమంది వ్యక్తం చేస్తున్న అభిప్రాయం. అది తప్పు కాదు. వారు ఊహించుకున్నట్టుగా తక్కువది కాదు.. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయం ఒకటి ఉంది.మహారాష్ట్ర ఎన్నికల్లో బిజెపి కూటమి గెలిచింది. షిండే మీద వస్తున్న ఆరోపణలకు చెక్ పెట్టింది. అజిత్ పవార్ బలాన్ని మరోసారి నిరూపించింది. దేవేంద్ర ఫడ్నవిస్ ను మరోసారి ముఖ్యమంత్రిని చేయబోతోంది.. ఇది మాత్రమేనా.. మొన్నటి పార్లమెంటు ఎన్నికల్లో వ్యతిరేక ఫలితాలను మూటగట్టుకున్న బిజెపికి బూస్ట్ ఇచ్చింది. మోడీషా ద్వయానికి శక్తి ఇచ్చింది. అయితే ఇదే ఫలితం మహారాష్ట్ర రాజకీయాల్లో ఇప్పటిదాకా తిరుగులేని శక్తిగా ఉన్న శరద్ పవార్ కు ఎర్ర చుక్క పెట్టింది. అంతేకాదు థాక్రే శిబిరానికి డేంజర్ సిగ్నల్ ఇచ్చింది.. ఇకపై ఇండియా కూటమిలో చేరే పార్టీలకు.. కాంగ్రెస్ పార్టీతో జతకట్టే పార్టీలకు హెచ్చరిక సంకేతాలు పంపింది.. ఇన్ని కోణాలు ఉన్నాయి కాబట్టే.. కాంగ్రెస్ పార్టీ మహా ఫలితాలపై సైలెంట్ గా ఉంది. సంజయ్ రౌత్ లాంటివాళ్ళు ఏవేవో మాట్లాడుతుంటారు గాని.. మహా ఫలితాల తర్వాత జరగబోయే పరిస్థితి ఏమిటో.. ఎదురయ్యే విపత్తు ఏమిటో రాహుల్ గాంధీకి తెలుసు. అందువల్లే కిమ్మనడం లేదు.మహా ఎన్నికల ఫలితాలు ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కు కూడా పెద్ద పాఠం. మొత్తంగా చూస్తే సాఫీగా సాగిపోతున్న కాషాయ పడవకు చిల్లులు పెట్టకంటూ జనమే ఇచ్చిన మాండేటరీ రిజల్ట్. ఇక ఈ ఫలితాలతో శరద్ పవర్ చరిత్ర దాదాపుగా తుది అంకానికి చేరుకున్నట్టే. ఆయన కుమార్తె సుప్రియ సులే పార్టీని నిలబెడుతుందా? బలపడేలా చేస్తుందా? అనే ప్రశ్నలకు కాలమే సమాధానం చెబుతుంది. ఇప్పు డున్న వయసు దృష్ట్యా శరద్ పార్టీని నడిపించలేరు. ఇప్పటికే ఆయన వచ్చే ఎన్నికల్లో నిలబడలేనని చెప్పేశారు. ఇక ఆ పార్టీ గుర్తు అజిత్ పవార్ చీలిక పార్టీకి దక్కింది. మహా ఫలితాలు వ్యతిరేకంగా వచ్చాయి కాబట్టి మిగతా కేడర్ కూడా అజిత్ వైపే వెళ్తారు..అందులో అనుమానం కూడా లేదు. అజిత్ కాబోయే డిప్యూటీ సీఎం.

శరద్ పవార్ పార్టీ మాత్రమే కాదు శివసేన (ఉద్ధవ్ థాక్రే) దుంప నాశనం అవుతుంది. ఇప్పటికే పార్టీ గుర్తు, పార్టీ పేరు షిండే సొంతమయ్యాయి. అతనిపట్ల మహారాష్ట్ర ప్రజలు అభిమానాన్ని ప్రదర్శించారు. ఒక్క శాతం కూడా వ్యతిరేకత కనిపించలేదు. ఇక సర్వేలలో దేవేంద్రకంటే షిండే మీదే ప్రజలకు ఆదరణ కనిపించింది. ముంబై లాంటి ప్రాంతాలలో ఆటోవాలాలు షిండే ను తమ వాడిగా చెప్పుకోవడం ఎన్నికల ప్రచారంలో కనిపించింది. ఉద్ధవ్ వైపు ఉన్న కేడర్ మొత్తం ఇప్పుడు షిండే వైపు వెళ్తారు. అంటే మొత్తంగా థాక్రే మరింత ఇబ్బంది పడే పరిస్థితి.. షిండే కేంద్రంలోకి వెళ్తాడు కాబట్టి.. ఆల్రెడీ బీజేపీ పెద్దలు సంకేతాలు ఇచ్చారు కాబట్టి.. ఇది మాత్రమే ఉద్ధవ్ కాస్తలో కాస్త ఊరట. అయితే అర్ణబ్ గోస్వామి లాంటివాళ్ళు అజిత్ పవార్ కు ఈసారి డిప్యూటీ సీఎం ఇవ్వకపోవచ్చని అంటున్నారు. అయితే అలాంటి తప్పు బిజెపి చేయకపోవచ్చు. ఎందుకంటే అజిత్ స్థాయి ఏమిటో బిజెపికి తెలుసు. ఎలాంటి పరిస్థితుల్లో అతడు వచ్చాడో తెలుసు. ఇప్పటికిప్పుడు మూలాన మర్చిపోతే వచ్చే నష్టం కూడా ఏమిటో బిజెపికి తెలుసు.. స్నేహ ధర్మానికి బిజెపి చెల్లు చీటీ ఇస్తుందని అజిత్ అనుకోడు. ఒకవేళ అదే జరిగితే బిజెపి క్రెడిబిలిటీ గంగలో కలిసిపోతుంది. ప్రస్తుతం అందుతున్న ఫలితాల ప్రకారం బిజెపి మహాలో 100కు పైగా సీట్లు గెలుస్తుంది.. కాబట్టి ముఖ్యమంత్రి పీఠాన్ని దేవేంద్రుడికి ఇచ్చి.. మిగతా డిప్యూటీ సీఎం పోస్టును అజిత్ కు ఇచ్చేసి.. షిండే ను కేంద్రంలోకి తీసుకుంటుంది.. ఇప్పటికైతే బీజేపీ పెద్దల మదిలో ఇవే ఆలోచనలు ఉన్నాయి.. ఇవి మారే అవకాశం కూడా కనిపించడం లేదు. ఎందుకంటే మహా ఇచ్చిన ఫలితం అటువంటిది కాబట్టి..

# ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 25 :** మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన గాయత్రి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం నస్పూర్లో ఏర్పాటు చేసిన గాయత్రి బ్యాంక్ 50వ శాఖను జిల్లా సహకార అధికారి బి.సంజీవరెడ్డి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, బ్యాంక్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వనమాల శ్రీనివాస్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంక్ శాఖ వినియోగదారుల ఆర్థిక ప్రగతికి చేయూత అందించాలని, 2000 సంవత్సరంలో స్థాపించబడిన గాయత్రి బ్యాంకు మల్టీస్టేట్ బ్యాంక్గా 2939.45 కోట్ల రూపాయల వ్యాపారాన్ని సాధించి 50 శాఖలతో ముందుకు సాగుతుందని, ఆర్థిక క్రమశిక్షణతో ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని తెలిపారు. జిల్లా సహకార అధికారి మాట్లాడుతూ 24 సంవత్సరాల కాలంలో తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 50 శాఖలతో, 7 లక్షల 39 వేల మంది వినియోగదారులను కలిగి ఉండి అన్ని విధాలుగా అభివృద్ధినిసాధించిందని అన్నారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకు యందు మొబైల్ బ్యాంకింగ్, ఎ.ఇ.పి.ఎస్., యు.పి.ఐ.ఎ.టి.ఎమ్. సేవలు,ఆర్.టి.జి.ఎస్.వంటి సాంకేతిక సేవలతో పాటుగా నిరక్షరాస్యులకు సహాయకంగా ఉండేందుకు ప్రత్యేక హెల్ప్ డెసన్ను ఏర్పాటు చేయడం, ఖాతాదారులకు అవసరమైన ఫోటో, జిరాక్సను బ్యాంకు యందే ఉచితంగా అందించడం,జరుగుతుందని తెలిపారు. బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ... సామాన్య, మధ్య తరగతి,వర్తక, వాణిజ్య వర్గాల ప్రజలకు కార్పోరేట్ బ్యాంకులకు ధీటుగా సేవలందించడమే బ్యాంక్ ముఖ్య ఉద్దేశ్యమని, అధునాతన డిజిటల్ సేవలను అందిస్తున్నామని, గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతా ద్వారా 1 లక్ష రూపాయల ప్రమాదభీమా సౌకర్యాన్ని అందిస్తున్నామనితెలిపారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ బింగి తిరుపతి, బ్యాంక్ జనరల్ మేనేజర్ శ్రీలత, సంబంధిత అధికారులు,బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# టీపీసీసీకి మహిళా అధ్యక్షురాలు...?

హైదరాబాద్, నవంబర్ 25,తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఎవరనే చర్చ మొదలైంది. ప్రస్తుతం ఉన్న ప్రెసిడెంట్ తానే కొనసాగేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తుంటే.. కొత్తవాళ్లు తమ ప్రయత్నాలను కూడా స్పీడప్ చేశారు. నాకు ఏదో ఒక పదవి ఇచ్చాకే, కొత్త వాళ్ళను పెట్టాలంటూ పేచీ పెడుతోందట ప్రస్తుత ప్రెసిడెంట్.ప్రస్తుతం మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ సునీతరావు పదవీకాలం ముగిసి ఐదు నెలలు అయింది. కొత్త ప్రెసిడెంట్ నియమకానికి పార్టీ కూడా కసరత్తు చేస్తుంది. కొత్త చీఫ్ నియమించటానికి పార్టీ చేసిన కసరత్తు స్పీడ్ అప్ అయింది. అయితే దీనికి బ్రేకులు వేసే పనిలో ప్రస్తుత అధ్యక్షురాలు సునీతరావు ఉన్నారట. దేశంలోనే ఎక్కువ సభ్యత్వం చేశా పార్టీ కోసం ఎన్నో ఉద్యమాలు చేశా.. 80 కి పైగా తనపై కేసులు ఉన్నాయంటూ జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వద్ద మొరపెట్టుకున్నారట సునీతరావు. కొత్త అధ్యక్షురాలు నియామకం చేపడితే మహిళా కాంగ్రెస్ కోసం తాను చేసిన కృషిని పరిగణలోకి తీసుకుని నామినేటెడ్ పోస్ట్ ఇవ్వాలని ఒత్తిడి పెంచుతుందట. ఇటు పార్టీ అటు ప్రభుత్వంలో ఉన్న పెద్దల ముందు డిమాండ్ పెట్టారట.అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో గోషామహల్ నియోజకవర్గం నుంచి సునీతారావు పోటీ చేసి ఓడిపోయారు. అప్పట్లో అనుబంధ సంఘం అధ్యక్షులు ఎవరికి కూడా టికెట్లు ఇవ్వలేదు. కేవలం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావుకి టికెట్ ఇచ్చింది పార్టీ. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అనుబంధ సంఘాల చైర్మన్ లందరికీ కార్పొరేషన్ చైర్మన్ పదవులను కట్టబెట్టింది. అయితే సునీత రావు పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో అనుబంధ సంఘాల చైర్మన్లను కార్పొరేషన్ పదవులు ఇచ్చిన నేపథ్యంలో తనకు కూడా అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారట. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్లు ఇచ్చిన వారికి ఇప్పుడు వెంటనే కార్పొరేషన్ పదవులు ఇచ్చే అవకాశం లేదని పార్టీ అధిష్టానం స్పష్టం చేసినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సునీతరావు కొంత నారాజులో ఉన్నారట.కొత్త అధ్యక్షురాలి నియమకంపై పార్టీ పెద్దలు కసరత్తు మొదలుపెట్టారు. దీంట్లో సామాజిక సమీకరణాలను కూడా పరిగణలోకి తీసుకుంటున్నట్టు సమాచారం. ప్రస్తుతం అధ్యక్షురాలుగా ఉన్న సునీతారావును మార్చాల్సి వస్తే, బీసీ సామాజిక వర్గానికి చెందిన మరో మహిళని అధ్యక్షురాలు చేయాలనేది పార్టీ ఆలోచనగా కనబడుతుంది. ఎఐసిసి కూడా బీసీ సామాజిక వర్గానికి చెందిన మహిళనే అధ్యక్షురాలుగా పెట్టాలని నిర్ణయం తీసుకుందట.హై కమాండ్ మరో సామాజిక వర్గానికి చెందిన మహిళా నాయకురాలు పేరు కూడా పరిశీలిస్తోందట. అవసరం వస్తే.. ఓసీకి పదవి ఇవ్వాల్సి వస్తే.. అనే కోణంలో పార్టీ పెద్దలు అలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఓ బీసీ.. మరో ఓసీ నాయకురాలి పేర్లను పరిశీలిస్తోందట పార్టీ. బీసీ సామాజిక వర్గానికి చెందిన గద్వాల మాజీ జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య తోపాటు, ఓసి సామాజిక వర్గానికి సంబంధించి బడంగ్‌పేట్ మేయర్ పారిజాత నరసింహారెడ్డి పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. అయితే సరితా తిరుపతయ్యకు సీఎం రేవంత్ మద్దతు కూడా ఉన్నట్లు పార్టీ వర్గాలలో ప్రచారం జరుగుతోంది. బీసీ సామాజిక వర్గానికి చెందిన సరిత తిరుపతతయ్యకే దాదాపుగా మహిళా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఖాయమైనట్టు ప్రచారం జరుగుతుంది.

ఇదంతా ఒక ఎత్తు అయితే సునీతరావుకు ఏదో ఒక పదవి కన్ఫర్మ్ అయ్యాకనే కొత్త మహిళా అధ్యక్షురాలి పదవి ఇవ్వాలనే ఒత్తిడి పెంచుతున్నారట. అయితే పార్టీ మాత్రం అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఇచ్చిన వారికి తిరిగి కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇవ్వకూడదని నిర్ణయం తీసుకుంది. కాబట్టి ప్రస్తుత అధ్యక్షురాలు సునీతరావు ఏఐసిసి వరకు తనకేదో పదవి ఇచ్చేంతవరకు కొత్త చీఫ్ ని పెట్టొద్దంటూ ఒత్తిడి పెంచుతున్నారట. మొత్తం వ్యవహారంలో హై కమాండ్ ఏం చేస్తుంది. రాష్ట్ర నాయకత్వం ఎలాంటి పరిష్కారం చూపబోతుంది అనేది చూడాలి..!

# 29న బీఆర్ఎస్ దీక్షా దివస్

హైదరాబాద్, నవంబర్ 25, ఈనెల 29న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహించాలని.. కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే తెలంగాణలో మళ్లీ అదే అంధకారమనే పరిస్థితి వచ్చిందన్నారు. తెలంగాణపై కేసీఆర్ ముద్రను ఎవరూ చేరిపేయలేరని స్పష్టం చేశారు.తెలంగాణ ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షకు అనుగుణంగా ఏప్రిల్ 27, 2001 నాడు గులాబీ జెండాను ఎగరవేసిన నాయకులు కేసీఆర్.. అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని మలుపు తిప్పి.. తెలంగాణ ఉద్యమ చరిత్రపై కేసీఆర్ అనే చెరిగిపోని సంతకం చేసిన మహానాయకులు అని స్పష్టం చేశారు. నవంబర్ 29, 2009న కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజని అందరికీ తెలుసన్నారు.'స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజుగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే శుభదినం. ఆనాడు కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ తెచ్చుడో అని తెగువ కనబరిచిన నాయకుడికి 3 కోట్ల మంది ప్రజలు ముక్త కంఠంతో అండగా నిలబడ్డారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశ రాజకీయ వ్యవస్థను ఒప్పించి, మెప్పించి.. కులాలకు మతాలకు అతీతంగా అందరినీ కలిపిన సందర్భం దీక్షా దివస్' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.'అప్పుడున్న సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో ప్రతి వర్గం, ప్రతి మనిషి బతుకు ఛిద్రం అయ్యింది. మళ్లీ ఈ రోజు అవే పరిస్థితులు కనిపిస్తున్నాయి. అవే నిర్భంధాలు, అవే అణచివేతలు, అవే దుర్భర పరిస్థితుల నేపథ్యం కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కనిపిస్తున్నాయి. ఆనాడు ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించిన కేసీఆర్ స్ఫూర్తితో.. నేడు మళ్లీ రెండు జాతీయ పార్టీల మెడలు వంచాల్సిన పరిస్థితి ప్రతి పౌరుని మీద ఉన్నది' అని కేటీఆర్ స్పష్టం చేశారు.'కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే తెలంగాణలో మళ్లీ అదే అంధకారమనే పరిస్థితి వచ్చింది. ఒక్క వర్గం కాదు.. సంపన్న వర్గాల నుంచి అట్టడుగు వర్గాల వరకు అందరూ బాధపడుతున్నారు. అందుకే దీక్షా దివస్ నుంచి స్ఫూర్తి పొంది.. కాంగ్రెస్ కబంధ హస్తల నుంచి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను కాపాడుకోవటానికి మరో సంకల్ప దీక్ష చేపట్టాల్సిన తరుణం ఆసన్నమైంది' అని కేటీఆర్ వివరించారు.స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష అని ప్రొఫెసర్ జయశంకర్ తరుచూ చెప్పేవారు. ఈ రోజు ప్రజలంతా కేసీఆర్ నాయకత్వాన్ని, ఆ నాటి పాలనను కోరుకుంటున్నారు. దాని కోసం మా పార్టీ శ్రేణులు కలిసికట్టుగా ముందుకు వెళ్లాల్సిన సందర్భం. నవంబర్ 29న 33 జిల్లాల్లో మా పార్టీ కార్యాలయాల్లో ఘనంగా దీక్షా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నాం. తెలంగాణపై కేసీఆర్ ఏ విధంగా చెరగని ముద్ర వేశారో మళ్లీ గుర్తు చేసుకుంటూ.. రెండు జాతీయ పార్టీలకు బుద్ది చెప్పేందుకు కదం తొక్కుతాం' అని కేటీఆర్ పిలుపునిచ్చారు. 29 నవంబర్ రోజు పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కదం తొక్కాలని పార్టీ నేతలకు పిలుపు ఇస్తున్నాం. ఈ కార్యక్రమాల నిర్వహణకు అన్ని జిల్లాలకు సీనియర్ నాయకులను ఇంఛార్జ్‌లుగా నియమించాం. దీక్షా దివాస్ కార్యక్రమ నిర్వహణ కోసం ఈ నెల 26న అన్ని జిల్లాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహిస్తాం. 29 నాడు దీక్షా దివస్ ఘనంగా నిర్వహించనున్నాం' అని కేటీఆర్ వివరించారు.'కేసీఆర్ తన దీక్షను ముగించిన డిసెంబర్ 9వ తేదీన మేడ్చల్ లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తాం. మా పార్టీ నాయకులంతా ఆరోజు పెద్ద ఎత్తున ఉత్సవాలు చేస్తూ తెలంగాణ తల్లికి ప్రణమిల్లుతాం. కేసీఆర్ దీక్షలో నిమ్స్ హాస్పిటల్ పాత్ర కూడా ఘనమైనది. ఆ రోజు నిమ్స్ ఉద్యమానికి కేంద్ర బిందువుగా మారింది. అందుకే ఆ రోజు నిమ్స్ హాస్పిటల్‌లో అన్నదానం, రోగులకు పండ్లు పంపిణీ చేసాం. దీక్షా దివస్ తోపాటు తెలంగాణ తల్లి విగ్రహా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గులాబీ కుటుంబ సభ్యులకు పిలుపుసున్నా. ఈ దుర్మార్గ కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలనే సంకల్పంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం' అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# పాదయాత్రల ట్రెండింగ్ పోయి,...

## అరెస్ట్ ల ట్రెండింగ్...

హైదరాబాద్, నవంబర్ 25,ఒకప్పుడు పాద యాత్ర చేసిన నేతలు సీఎం అవుతారు అన్న సెంటిమెంట్ ఉండేది. రెండు దశాబ్దాలుగా.. అరెస్టు అయితే సీఎం అవుతారు అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇది నిరూపితమవుతోంది.రాజకీయాల్లో ఉన్న ఏ పార్టీ అయినా అధికారంలోకి రావాలనుకుంటుంది. ఇందు కోసం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తుంది. ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడతాయి. ఎన్నికల సమయంలో ప్రజలకు హామీలు ఇవ్వడం ద్వారా, మేనిఫెస్టో ప్రకటించడం ద్వారా ప్రజలు పార్టీలను గెలిపిస్తారు. అయితే 2004 నుంచి ట్రెండ్ మారింది. దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పాదయాత్ర చేశారు. తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించారు. వైఎస్సార్ ముఖ్యమంత్రి అయ్యారు. దీంతో పాదయాత్ర సెంటిమెంట్‌గా మారింది. 2009లోనూ మరోమారు కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చారు. ఇక 2013 జగన్ కూడా పాదయాత్ర చేశారు. కానీ విభజిత ఏపీకి సీఎం కాలేదు. అయితే తర్వాత జగన్ అరెస్ట్ అయ్యారు. దీంతో 2019లో ఏపీలో భారీ మెజారిటీతో వైసీపీని గెలిపించారు. జగన్ సీఎం అయ్యారు. అప్పటి నుంచి అరెస్ట్ అయిన నేతలు సీఎం అవుతారు అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. 20015లో తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం నాడు టీడీపీ నేతగా ఉన్న రేవంత్‌రెడ్డిని అరెస్టుచేయించింది. తర్వాత రాజకీయ పరిణామాలతో రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. దీంతో ఆయన 2023లో సీఎం అయ్యారు. ఇక 2023లో ఏపీ సీఎం జగన్ చంద్రబాబు నాయుడును అరెస్టు చేశారు. స్కిల్ కేసులో 50 రోజులు జైల్లో పెట్టారు. దీంతో 2024లో జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించింది. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యారు.

సోరెన్‌కు కలిసి వచ్చిన అరెస్ట్..

తాజాగా జార్ఖండ్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ జేఎంఎం ఆధ్వర్యంలోని కూటమి విజయం సాధించింది. ఇందుకు మనీ ల్యాండరింగ్ కేసులో ఆయనను ఈడీ అరెస్టు చేయడమే కారణమని భావిస్తున్నారు. 2024, జనవరి 31న ఈడీ హేమంత్ సోరేన్‌ను అరెస్టు చేసింది. జూన్‌లో ఆయనకు బెయిల్ వచ్చింది. ఆరు నెలలపాటు ఆయన జైల్లో ఉన్నారు. ఈ సమయంలో చంపైన్ సోరేన్ తాత్కాలిక సీఎంగా ఉన్నారు. హేమంత్ సోరెన్ బెయిల్‌పై బయటకు వచ్చాక మళ్లీ సీఎం బాధ్యతలు చేపట్టారు. ఆయన సారథ్యంలోనే జేఎంఎం ఎన్నికలకు వెళ్లింది. 2019 ఎన్నికల్లో సొంతంగా అధికారంలోకి వచ్చిన జేఎంఎం.. ఈసారి కూటమిగా అధికారంలోకి వచ్చింది. దీంతో అరెస్టు కావడం ద్వారానే జేఎంఎం విజయానికి కారణం అన్న విశ్లేషణ జరుగుతోంది.

ఢిల్లీలో ఆప్ అధికారంలోకి వచ్చేనా..?

అరెస్టు అయిన నేతలు మళ్లీ సీఎం అవుతున్న సెంటిమెంట్ నేపథ్యంలో 2025, ఫిబ్రవరిలో జరిగే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తుందా అన్న చర్చ కూడా జరుగుతోంది. కేజ్రీవాల్‌ను మద్యం కుంభకోణం కేసులో ఈడీ అరెస్టు చేసింది. సుమారు రెండు నెలలు జైల్లో ఉన్నారు. జైల్లో ఉన్న సమయంలో సీఎంగా కొనసాగిన కేజ్రీవాల్.. బయటకు వచ్చాక రాజీనామా చేశారు. అతిషికి సీఎం పగ్గాలు అప్పగించారు. ఇప్పుడు వచ్చే ఎన్నికలకు సిద్ధమవుతన్నారు. 11 మందితో తొలి జాబితాను ప్రకటించారు. ఇప్పటికే ఆప్‌ను మూడుసార్లు గెలిపించిన ఢిల్లీ ప్రజలు ఈసారి ఎవరికి పట్టం కడతారో చూడాలి. అరెస్టు సెంటిమెంట్ అరవింద్ కేజ్రీవాల్‌కు కలిసి వస్తుందో లేదో ఫిబ్రవరిలో తేలిపోతుంది.

# చివరిదశకు కుటుంబసర్వే

హైదరాబాద్, నవంబర్ 25, తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే తుది దశకు చేరింది. మరోవైపు శనివారం నుంచి వివరాల కంప్యూటరీకరణ కూడా షురూ అయింది. ఈ నెలఖారులోపు ఈ ప్రక్రియను కూడా పూర్తి చేసే దిశగా అధికారులు కసరత్తు చేస్తున్నారు.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే తుది దశకు చేరింది. చాలా జిల్లాల్లో సర్వే ప్రక్రియ పూర్తి కాగా? మరికొన్నిచోట్ల 90 శాతం దాటింది. ఇప్పటి వరకు కోటికిపైగా నివాసాల్లో సర్వే పూర్తి అయింది. మరో పది శాతం ఇళ్లల్లో సర్వే పూర్తి అయితే వంద శాతం చేరుకుంటుంది.ఓవైపు సర్వేలో భాగంగా వివరాల సేకరణ ప్రక్రియ పూర్తి కావటంతో మరోవైపు డేటా ఎంట్రీపై అధికారులు దృష్టి పెట్టారు. పలు జిల్లాల్లో ఈ ప్రక్రియ ప్రారంభమైంది. శనివారం నుంచి వివరాలను కంప్యూటరీకరణ చేస్తున్నారు. ఎంపీడీవోతో పాటు పలు కార్యాలయాల్లో ప్రత్యేకంగా డేటాను ఎంట్రీ చేస్తున్నారు. నవంబర్ 30వ తేదీలోపు డేటా ఎంట్రీ పని పూర్తి అయ్యే దిశగా అధికారులు కసరత్తు చేస్తున్నారు. కొన్ని జిల్లాల్లో డిసెంబర్ మొదటి వారంలోపు ఈ ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉంది.మొత్తం 33 జిల్లాల్లో దాదాపు ఎనిమిది నుంచి 9 జిల్లాల్లో సర్వే పూర్తి కావొచ్చింది. ములుగు, జనగాం, వరంగల్ జిల్లాల్లో వంద శాతం వరకు చేరుకుంది. ఈ జిల్లాల్లో డేటా ఎంట్రీ పనులు ప్రారంభమయ్యాయి. మెదక్ జిల్లాల్లో 99.9 శాతం, యాదాద్రి భువనగిరి, జగిత్యాల, గద్వాలలో 99 శాతం సర్వే పూర్తి కావొచ్చింది.సర్వే ప్రక్రియ, డేటా ఎంట్రీపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు.మొత్తం 33 జిల్లాల్లో దాదాపు ఎనిమిది జిల్లాల్లో సర్వే పూర్తయినట్టు సమాచారం. ములుగు, జనగాం జిల్లాల్లో వందకు వంద శాతం పూర్తి కాగా నల్గొండ, మెదక్ జిల్లాల్లో 99.9 శాతం, యాదాద్రి భువనగిరి, జగిత్యాల, గద్వాలలో 99 శాతం సర్వే పూర్తయినట్టు తెలుస్తోందికామారెడ్డి జిల్లాలో 98.5 శాతం పూర్తికాగా.. మంచిర్యాల, ఆసిఫాబాద్, నిజామాబాద్, సిరిసిల్ల జిల్లాల్లో 98 శాతం సర్వే పూర్తి చేసినట్టు సమాచారం. జన సాంద్రత ఎక్కువగా ఉండటంతో.. గ్రేటర్ హైదరాబాద్, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో సర్వే కాస్త నెమ్మదిగా సాగుతోందని అధికారులు చెప్తున్నారు. వేరే ప్రాంతాల్లో నివాసముంటున్న వారు, తాళాలు వేసి ఉన్న ఇండ్లను మినహాయిస్తే.. మిగిలిన అన్ని కుటుంబాల సర్వే వంద శాతం పూర్తయిందని అధికారులు చెప్తున్నారు.మొదట్లో ఎన్నో అనుమానాలు, అపోహాలు.. వ్యక్తమైనప్పటికీ కుల గణనతోనే సామాజిక సాధికారత, భవిష్యత్తులో బీసీ, ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాల అభ్యున్నతికి సర్వే ఉపయోగపడుతుందని సీఎం రేవంత్ రెడ్డితో పాటు ప్రభుత్వ పెద్దలకు ప్రజలకు వివరిస్తుండటంతో.. అన్ని వర్గాల నుంచి సానుకూలత వ్యక్తమవుతోంది. ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు.. వివిధ దశల్లో దాదాపు లక్ష మందికి పైగా ఉద్యోగులు ఈ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాలుపంచుకుంటున్నారు.రాష్ట్రంలో మొత్తం 1,16,14,349 కుటుంబాలు ఉన్నట్లుగా సర్కార్ గుర్తించింది. నవంబర్ 06 నుంచి 08వ తేదీ వరకు ఇండ్ల గణన చేపట్టగా.. నవంబర్ 9వ తేదీ నుంచి అసలు కుల గణన సర్వేను సర్కార్ ప్రారంభించింది.

# పర్యాటక రంగానికి ఊపు కోసం కసరత్తు

హైదరాబాద్, నవంబర్ 25, తెలంగాణలో ఎన్నో పర్యాటక ప్రదేశాలు ఉన్నాయి. వాటిల్లో కొన్ని మినహా.. ఇతర ప్రాంతాలు అభివృద్ధి చెందలేదు. అయితే.. హైదరాబాద్ వెలుపల ఉన్న పర్యాటక ప్రదేశాలపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. 10 ప్రదేశాలను గుర్తించి అభివృద్ధి చేయనుంది. సరికొత్త అనుభూతిని పంచేందుకు ఏర్పాట్లు చేస్తోంది.తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో వింతలు, విశేషాలు ఉన్నాయి. చరిత్రకు అద్దంపట్టే ప్రదేశాలకు లెక్కలేదు. ఆహ్లాదం, ఆనందాన్ని పంచే ప్రాంతాలకు కొదవ లేదు. కానీ.. ఆ ప్రాంతాలపై దృష్టిపెట్టక అభివృద్ధికి నోచుకోలేదు. దీంతో ఆయా ప్రాంతాలకు పర్యాటకులు వచ్చినా.. సరైన సౌకర్యాలు లేవు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రధానంగా 10 సర్క్యూట్లపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. హైదరాబాద్ వెలుపల ఉండే పది ప్రత్యేక ప్రాంతాల్లో ప్రభుత్వం పెట్టుబడులను ప్రోత్సహించనుంది. తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత తొలిసారిగా పర్యాటక పాలసీని తయారుచేస్తున్నారు. ఇది తుది మెరుగులు దిద్దుకుంటుంది. ఈ ముసాయిదాపై త్వరలోనే సమావేశం నిర్వహించి మార్పుచేర్పులు చేయనున్నారు. ఆ తర్వాత కేబినెట్‌లో చర్చించి పర్యాటక విధానాన్ని ఖరారు చేయనుంది. గుర్తించిన ప్రదేశాల్లో ప్రభుత్వ భూములతో పాటు ప్రైవేటు భూముల్లోనూ ప్రాజెక్టులు చేపట్టేలా పాలసీ ఉంటుందని తెలుస్తోంది. పెట్టుబడులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం.. పెట్టుబడిని బట్టి రూ. 100 కోట్ల వరకు, రూ. 100–500 కోట్లు.. ఆ పైన ప్రాజెక్టులుగా వర్గీకరిస్తున్నట్లుగా టూరిజం అధికారులు చెబుతున్నారు.రాష్ట్రంలో పర్యాటక ప్రదేశాలు చాలా ఉన్నాయి. దీంతో ఈ రంగంలో ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించేందుకు రాయితీలు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ముఖ్యంగా క్యారవాన్ వాహనాలు, సాహస క్రీడలపై పెట్టుబడులను ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారంభాగ్యనగరానికి ఇప్పటికే అంతర్జాతీయ స్థాయి గుర్తింపు ఉంది. ఈ నేపథ్యంలో.. హైదరాబాద్ వెలుపల, మారుమూల ప్రాంతాల్లో పెట్టుబడులను ప్రోత్సహించాలని రేవంత్ సర్కారు భావిస్తోంది. పర్యాటక ప్రాజెక్టులపై పెట్టే ఖర్చు, ప్రాంతాన్ని బట్టి గరిష్ఠంగా రూ.25 లక్షల వరకు రాయితీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇలా ప్రైవేట్ పెట్టుబడులు పెరిగితే.. తెలంగాణ టూరిజం కొత్తపుంతలు తొక్కే అవకాశాలు ఉన్నాయి. హైదరాబాద్ నగరానికి కేవలం 180 కి.మీ దూరంలోని నాగర్‌కర్నూల్ జిల్లా సోమశిల నుంచి ఏపీలోని శ్రీశైలం వరకు క్రూయిజ్ షిప్‌లు అందుబాటులోకి వచ్చాయి. వీటిని ఏడాది పొడవునా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు తెలంగాణ టూరిజం డిపార్ట్‌మెంట్ కసరత్తు చేస్తోంది. మరో వైపు కేరళలోని అలప్పుజ, జమ్మూకశ్మీర్ శ్రీనగర్‌లోని దాల్ లేక్‌లో మాదిరి స్పీడ్ బోట్లు, హౌస్‌బోట్ల సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు సైతం ప్రణాళికలు రచిస్తోంది. ప్రస్తుతం కృష్ణానదిలో సమృద్ధిగా నీరు ఉండటంతో సోమశిల నుంచి శ్రీశైలం వరకు.. నాగార్జునసాగర్ నుంచి శ్రీశైలం వరకు క్రూయిజ్ షిప్ టూర్‌ని రెండ్రోజుల క్రితం ప్రారంభించారు. సోమశిల– శ్రీశైలం 120 కి.మీ. దూరం కాగా 6.30 గంటల్లో నది అందాలను చూస్తూ జర్నీ చేయవచ్చు.ఈ లాంచీ ప్రయాణంలో అబ్బురపరిచే దృశ్యాలెన్నో పర్యాటకులను కనువిందు చేస్తాయి. నాగార్జున సాగర్ నుంచి నందికొండ మీదుగా ఏలేశ్వరం, సలేశ్వరం, తూర్పు కనుమలు, నల్లమల అటవీప్రాంత అందాలను వీక్షించొచ్చు. నదికి ఓ వైపు తెలంగాణలో అమ్రాబాద్ పెద్దపులుల అభయారణ్యం ఉండగా.. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లోని నాగార్జునసాగర్ టైగర్ రిజర్వు ఉంది. ఈ అడవుల్లో ఉండే పెద్దపులులు ఈదుతూ కృష్ణా నదిని దాటతాయి. నీటి మట్టం అధికంగా ఉన్నప్పుడు తప్పితే మిగతా సమయాల్లో పెద్దపులులు నది మీదుగా నిత్యం రాకపోకలు సాగిస్తుంటాయి.త్వరలో హైదరాబాద్ నుంచి రోడ్డుమార్గంలో సోమశిల, నాగార్జునసాగర్ టూర్లను అధికారులు ప్లా?న్ చేస్తున్నారు. తిరుగు ప్రయాణంలో శ్రీశైలం నుంచి తీసుకురావడంతో పాటు అక్కడ బోర్డింగ్ వంటి సౌకర్యాల్ని కల్పించనున్నారు. సోమశిల నుంచి శ్రీశైలం వరకు నలుగురు ప్రయాణించేలా స్పీడ్ బోట్ల కొనుగోలుకు టూరిజం డిపార్ట్‌మెంట్ రెడీ అవుతోంది. 20 సీట్లతో డీలక్స్ బోట్‌ను కొనుగోలు చేయనుంది. ఇవి అందుబాటులోకి వస్తే. బోటు ప్రయాణాన్ని పర్యాటకురాలు ఆస్వాదించొచ్చు.ఇక నవంబర్ 2న ప్రారంభమైన క్రూయిజ్ షిప్‌ల ప్రత్యేక ప్యాకేజీ విషయానికొస్తే.. సింగిల్ వే పెద్దలకు రూ.2 వేలు, పిల్లలకు రూ.1,600గా నిర్ణయించారు.

# సినిమా



## మానవతా విలువలకు కేరాఫ్ 'మిస్టర్ మాణిక్యం'



దర్శకుడిగా ఎంతో మంచి పేరు సంపాదించుకున్న సముద్రఖని, నటుడిగానూ అన్ని భాషల ప్రేక్షకుల అభిమానాన్ని సొంతం చేసుకుంటున్నారు. 'అల వైకుంఠపురములో', 'క్రాక్' నుంచి మొదలు పెడితే 'హనుమాన్' వరకు ప్రతి సినిమాలోనూ తాను ధరించిన పాత్రలకు నూటికి నూరు శాతం న్యాయం చేశారు. తన అద్భుత నటనతో తెలుగువారికి చేరువైన సముద్రఖని ఇప్పుడు 'మిస్టర్ మాణిక్యం' ద్వారా ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఆయన ప్రధాన పాత్రలో నంద పెరియసామి దర్శకత్వంలో జీపీ రేఖా రవి కుమార్, చింతా గోపాలకృష్ణా రెడ్డి, రాజా సెంథిల్ ఈ చిత్రాన్ని నిర్మించారు. డిసెంబర్ 28న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ ఏషియన్ సునీల్ నారంగ్ చేతుల మీదుగా సినిమా ఫస్ట్ లుక్, రిలీజ్ డేట్ పోస్టర్ ఆదివారం జరిగిన ఒక కార్యక్రమంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా సముద్రఖని మాట్లాడుతూ,"విమానం' తర్వాత నేను ప్రధానపాత్రలో నటించిన సినిమా ఇది. ఈ సినిమా 'విమానం' సినిమాకి మించిన మంచి పేరు తెస్తుందన్న నమ్మకం ఉంది. మానవతా విలువలు ప్రధానాంశంగా రూపొందిన సినిమా ఇది. ప్రతి ఒక్కరి మనసులను హత్తుకునే అనేక అంశాలు ఇందులో వున్నాయి. కుటుంబంతో సహా థియేటర్లకు వచ్చి చూసేంత క్లీన్ కంటెంట్ ఉన్న సినిమా ఇది' అని అన్నారు. 'ఈ సినిమాకి పనిచేసిన సముద్రఖని, నాజర్, భారతీ రాజా.. ఇలా ప్రతి ఒక్కరూ ఒక మంచి సినిమాకు పనిచేశామన్న సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. నిర్మాతగా ఇది నాకు మొదటి సినిమా. చింతా గోపాలకృష్ణారెడ్డి, రాజా సెంథిల్ నుంచి ప్రోత్సాహం లభించడంతో మేం ముగ్గురం కలసి ఈ సినిమా నిర్మించాం' అని నిర్మాతలలో ఒకరైన రవి అన్నారు. దర్శకుడు నంద పెరియసామి మాట్లాడుతూ, 'మానవతా విలువలతో కూడిన, వాస్తవ సంఘటనలకు అద్దం పట్టే విధంగా ఉండే కథాంశంతో దీన్ని రూపొందించాను. ఇందులో సముద్రఖని భార్యగా అనన్య నటించారు' అని తెలిపారు.


## 'సినిమాటికా ఎక్స్‌పో' ఘనంగా నిర్వహిస్తాం



2004లో వచ్చిన అవార్డ్ విన్నింగ్ మూవీ గ్రహణం సినిమాతో సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టిన పి.జి. విందా, తన అసాధారణ ప్రతిభతో అనతికాలంలోనే గొప్ప ఛాయాగ్రాహకుడిగా పేరు పొందారు. ది లోటస్ పాండ్ చిత్రంతో దర్శకుడిగానూ తనదైన ముద్ర వేశారు. రెండు దశాబ్దాలుగా సినీ రంగానికి సేవ చేస్తున్న పి.జి. విందా, ఎప్పటికప్పుడు నూతన సాంకేతికలను పరిచయం చేయడంలోనూ ముందుంటున్నారు. ఈ క్రమంలోనే సినిమా నైపుణ్యం, సాంకేతిక ఆవిష్కరణల గొప్ప వేడుక 'సినిమాటికా ఎక్స్‌పో'కు శ్రీకారం చుట్టారు. ఇటీవల హైదరాబాద్‌లోని నోవాటెల్‌లో వైభవంగా జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ సెక్రటరీ ఎస్. కృష్ణన్ సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఎందరో సినీ దిగ్గజాలు ఈ కార్యక్రమంలో పాలు పంచుకున్నారు. ఈ క్రమంలో మీడియాతో పి.జి. విందా మాట్లాడుతూ "తెలుగు సినిమా పరిశ్రమలో ఎందరో గొప్ప దర్శకులు, ప్రతిభగల సాంకేతిక నిపుణులు ఉన్నారు. అలాగే హైదరాబాద్ సినీ రంగానికి అనువైన చోటు. అయితే అన్నీ ఉన్నప్పటికీ కొన్ని కారణాల వల్ల సాంకేతికంగా వెనకబడిపోయాం. ముఖ్యంగా కొత్త కెమెరాలు, క్రేన్‌లు, ఇతర ఎక్విప్‌మెంట్‌లు మనకు ఆలస్యంగా పరిచయమవుతున్నాయి. అందుకే ఈ సినిమాటికా ఎక్స్‌పో నిర్వహించాలని తలపెట్టాము. దీని వల్ల ప్రపంచవ్యాప్తంగా త్వరలో మార్కెట్‌లోకి రాబోతున్న ఎక్విప్‌మెంట్ గురించి ముందే తెలుస్తుంది. రామ్ గోపాల్ వర్మ, సందీప్ రెడ్డి వంగా సహా అందరి మద్దతు ఉంది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం, భాష, సాంస్కృతిక శాఖ మద్దతుతో ఈ సినిమాటికా ఎక్స్‌పోని మరో స్థాయికి తీసుకెళ్ళాలి అనుకుంటున్నాము. తెలుగు సాహిత్యం కోసం మా వంతు సహకారం అందించడంతో పాటు, యువ ప్రతిభ కోసం భవిష్యత్‌లో మరెన్నో కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నాము"అని అన్నారు.

## ఈ అమ్మడికి ఒక్క హిట్ లేదు..

స్టార్ కిడ్ గా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టి బ్యాక్ టు బ్యాక్ ఆఫర్స్ అందుకుంది. కానీ అంతగా సక్సెస్ కాలేకపోతోంది ఈ అమ్మడు. నటన పరంగా మంచి మార్కులు కొట్టేసినా కూడా అంతగా సక్సెస్ కాలేకపోతుంది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? సినిమా ఇండస్ట్రీలో చాలా మంది నట వారసులు ఉన్నారు. సినిమా బ్యాగ్రౌండ్ నుంచి వచ్చి హీరోలుగా, హీరోయిన్స్ గా రాణిస్తున్న వారు చాలా మందే ఉన్నారు. అయితే కొంతమందికి మాత్రం అదృష్టం కలిసి రావడం లేదు. వరుసగా సినిమాలు చేస్తున్నప్పటికీ సక్సెస్ కాలేకపోతున్నారు. అలాంటి వారిలో ఓ హీరోయిన్ కూడా ఉన్నారు. స్టార్ కిడ్ గా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టి బ్యాక్ టు బ్యాక్ ఆఫర్స్ అందుకుంది. కానీ అంతగా సక్సెస్ కాలేకపోతోంది ఈ అమ్మడు. నటన పరంగా మంచి మార్కులు కొట్టేసినా కూడా అంతగా సక్సెస్ కాలేకపోతుంది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఆమె అందంలోనూ అప్సరసే.. ఇంతకూ ఆమె ముద్దుగుమ్మ ఎవరో కాదు. సినిమా ఇండస్ట్రీలో ఎంతో మంది స్టార్స్‌గా ఎదిగారు. ఆ ముద్దుగుమ్మ ఎవరో కాదు శివాత్మిక రాజశేఖర్. స్టార్ హీరో రాజశేఖర్, జీవిత కూతురు శివాత్మిక. ఈ ముద్దుగుమ్మ దొరసాని సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది. తొలి సినిమాతోనే హీరోయిన్ గా మంచి మార్కులు కొట్టేసింది. కానీ ఈ సినిమా ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదు. ఆతర్వాత తమిళ్ ఇండస్ట్రీలో అదృష్టం పరీక్షించుకుంది. అక్కడ ఆనందం విలయదుం వీడు, నితమ్ ఒరు వానం సినిమాలు చేసింది. కానీ అంతగా గుర్తింపు రాలేదు. ఇక తెలుగులో బ్రహ్మానందం ప్రధాన పాత్రలో నటించిన పంచతంత్రం, కృష్ణవంశీ దర్శకత్వంలో తెరకెక్కిన రంగ మార్తాండ సినిమాలు చేసింది. కానీ ఆ సినిమాలు కూడా ఈ అమ్మడికి సాలిడ్ హిట్ అందించలేకపోయాయి. అందం, అభినయం ఉన్న ఈ అమ్మడు ఇప్పుడు కొత్త సినిమాల విషయం చాలా జాగ్రత్తలు తీసుకుంటుంది.



## థ్రిల్ చేసే సీరియల్ కిల్లర్



దర్శక, నిర్మాత మోహన్ వడ్లపట్ల తెరకెక్కించిన చిత్రం 'ఎం4ఎం' (మర్డర్ ఫర్ మోటీవ్). ప్రతిష్టాత్మక గోవా ఫిలిం ఫెస్టివల్‌లోని (ఇఫీ) కళా అకాడమీ వేదికపై ఇండియన్ మోషన్ పిక్చర్స్ ప్రొడ్యూసర్స్ అసోసి యేషన్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ చేతుల మీదుగా ఈ చిత్ర హిందీ ట్రైలర్ విడుదలైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ట్రైలర్ అద్భుతంగా ఉంది. సీరియల్ కిల్లర్ కాన్సెప్ట్ చాలా కొత్తగా ఉంది. ఆసక్తికర కంటెంట్‌తో ఇటువంటి చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల కోసం గొప్ప ప్రయత్నం చేసినందుకు దర్శక, నిర్మాత మోహన్ వడ్లపట్లను అభినందిస్తున్నాను. ఈ చిత్రం ద్వారా హీరోయిన్‌గా పరిచయం అవుతున్న జో శర్మకి ఈ సినిమా మంచి సక్సెస్ అవ్వాలి' అని అన్నారు. దర్శక, నిర్మాత మోహన్ వడ్లపట్ల మాట్లాడుతూ, 'ఈ సబ్జెక్ట్ యూనివర్సల్. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సినీప్రేక్షకులు మా మూవీని చూసి థ్రిల్ అవుతారు. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషలలో ఈ సినిమాని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నాం. ఈ సినిమాతో సంబీత్ ఆచార్య, జోశర్మలకు పాన్ ఇండియా స్కేల్‌లో కొత్త అధ్యాయం మొదలవుతుంది' అని తెలిపారు. 'మా మూవీ ట్రైలర్‌ను గోవాలో లాంచ్ చేయటం కొత్త అనుభూతిని ఇచ్చింది. సీరియల్ కిల్లర్ కాన్సెప్ట్ కొత్తగా, చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. ఇలాంటి కాన్సెప్ట్‌తో రావడం 110 ఏళ్ల సినీ చరిత్రలో ఫస్ట్ టైమ్. ఈ సినిమాలో హీరోయిన్‌గా చేయడం గర్వంగా ఉంది' అని జోశర్మ చెప్పారు.

## మరోసారి దొరికిపోయిన విజయ్, రష్మిక



టాలీవుడ్ రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందన జంట మరోసారి సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నారు. వీరిద్దరూ గత కొన్నాళ్లుగా ప్రేమలో ఉన్నట్లు సోసల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్న సంగతి తెలిసిందే. వీరు డేటింగ్‌లో ఉన్నట్లు పలుసార్లు నెటిజన్స్ ఫోటోలు వైరల్ చేశారు. ఫారెన్ ట్రిప్ లో ఒకే లొకేషన్ దిగిన పోటోలను జత చేస్తూ వీరిద్దరూ కలిసే వెళ్లారంటూ ప్రచారం జరిగింది. అంతేకాదు దీపావళి ఫెస్టివల్ సెలబ్రేషన్స్ ను రష్మిక, విజయ్ ఇంట్లోనే చేసుకుందని.. ఈ సందర్భంగా దిగిన ఫోటోలను సైతం వైరల్ చేశారు. దీనికి తోడు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో విజయ్ తాను సింగిల్ కాదని, ఓ హీరోయిన్‌తో డేటింగ్‌లో ఉన్నానని హింట్ ఇచ్చారు. ఈ క్రమంలో విజయ్, రష్మిక కెమెరాకు చిక్కారు. ఒక రెస్టారెంట్లో వీరిద్దరూ కలిసి కూర్చున్న ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది. దీంతో వీరిద్దరూ డేటింగ్ లో ఉంటున్నది నిజమేనని.. త్వరలోనే పెళ్లి చేసుకునే అవకాశం కూడా ఉందని కామెంట్స్ చేస్తున్నారు.

## సంక్రాంతి బరిలో 'గేమ్ ఛేంజర్'



'రామ్ చరణ్ కథానాయకుడిగా డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ ఛేంజర్'. అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాని ఎస్‌వీసీ, ఆదిత్యరామ్ మూవీస్ సంస్థలు తమిళంలో విడుదల చేస్తుండగా, హిందీలో ఏఏ ఫిలిమ్స్ అనిల్ తడాని రిలీజ్ చేస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి వచ్చిన పాటలు సోషల్ మీడియాను షేక్ చేశాయి. 'జరగండి', 'రా మచ్చా' పాటలు యూట్యూబ్‌లో చార్ట్ బస్టర్‌లుగా నిలిచాయి. ఇక మరోసారి శ్రోతల్ని, అభిమానుల్ని కట్టి పడేసేందుకు మూడో పాటను రిలీజ్ చేయబోతున్నారు. న్యూజిలాండ్‌లో రామ్‌చరణ్, కియారా అద్వానీలపై షూట్ చేసిన ఈ మెలోడీ గీతాన్ని ఈనెల 28న రిలీజ్ చేస్తున్నారు. ఈ అప్డేట్ తెలియజేస్తూ రిలీజ్ చేసిన పోస్టర్‌లో కలర్‌ఫుల్ బ్యాక్‌గ్రౌండ్‌లో రామ్‌చరణ్, కియారా ఎంతో కూల్‌గా కనిపిస్తున్నారు. డిసెంబర్ 21న అమెరికాలో చరిష్మా డ్రీమ్స్ రాజేష్ కల్లెపల్లి ఈచిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను అత్యంత భారీగా నిర్వహించబోతున్నట్లుగా ప్రకటించిన సంగతి తెలిసిందే. టీజర్‌తో అంచనాలు పెంచిన చిత్రయూనిట్ మున్ముందు మరిన్ని ప్రమోషనల్ కంటెంట్‌తో ఆడియెన్స్ ముందుకు రానుంది. రామ్ చరణ్ ఈ చిత్రంలో రెండు పవర్‌ఫుల్ పాత్రల్లో మెప్పించనున్నారు. కార్తీక్ సుబ్బరాజ్ కథ అందించారు. సరిగమ ద్వారా ఈ చిత్ర ఆడియో రిలీజ్ అవుతోంది. నార్త్ అమెరికాలో ఈ చిత్రాన్ని శ్లోకా ఎంటర్టైన్మెంట్స్ భారీ ఎత్తున రిలీజ్ చేయనుంది. ప్రపంచవ్యాప్తంగా ఈసినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న విడుదల ప్రేక్షకుల ముందుకు రానుంది.

# మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పై అసత్య ఆరోపణాలు సరైనది కాదు

## టీయూడబ్ల్యూజే ఐజేయు నిర్మల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొండూరు రవీందర్, వెంక గారి భూమయ్య



**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..** సోషల్ మీడియా ను ఉపయోగించుకొని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పై గ్రేటర్ ప్రెస్ క్లబ్ పై తప్పుడు ఆరోపనలు చేస్తూ పోస్టులు పెడుతూ అసత్య ప్రచారం చేస్తున్న వారి పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని నిర్మల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండూరు రవీందర్, వెంక గారి భూమయ్య డిమాండ్ చేశారు. సోమవారం రోజున ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిజం పై అవగాహన లేకుండా జర్నలిస్ట్ యూనియన్లు,గ్రేటర్ ప్రెస్ కబ్ల్ పై మీడియా అకాడమీ పై పనికట్టుకొని ఆరోపణలు చేయటమే కాకుండా యూట్యూబ్ సోషల్ మీడియా ద్వారా విష్రపచారం చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు.

దశాబ్దాలుగా ఎన్నో పోరాటాలు చేసి జర్నలిస్టుల పక్షపాతిగా, జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసిన నాయకుడు తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆయనను తప్పుపట్టేలా పోస్టులు పెట్టటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.

జర్నలిజం పై కనీస అవగాహన లేకుండా ఇష్టారీతిన యూట్యూబ్ పోస్టింగులు పెడుతు న్న వారుఇప్పటికైనా పద్దతి మార్చుకోవాలి.ఇటివల ఓ కార్యక్రమం లో మీడియా అకాడమీ చేర్మెన్ శ్రీనివాస్ రెడ్డి కి గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సభ్యత్వం ఇప్పించాలని వినతిపత్రం ఇవ్వడమే కాకుండా ఫోన్ చేసి...ఫోన్ లో మాట్లాడిన కాల్ రికార్డు చేయటం,దానిని సోషల్ మీడియా లో పెట్టడం సబబేనా..? కొందరు సీనియర్ జర్నలిస్టులు యూనియన్ నిబంధనలను అతిక్రమించి సస్పెండ్ కు గురయ్యారు. అలాంటి వారి చర్యలను ఖండించటం మాని తప్పుడు సలహాలు ఇస్తూ పెద్దలను ప్రశ్నించటం నీతిమాలిన చర్యగా,వ్యక్తగత క్రమశిక్షణ లేని ఇలాంటి వారి వల్ల వర్కింగ్ జర్నలిస్టులు సమాజంలో చులకన అవుతున్నారని,ఇప్పటికైన ఏమైన సమస్యలు ఉంటే యూనియన్ పరంగా అయితే యూనియన్ నాయకుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.

# మహిళకు మహిళ చట్టాలపై అవగాహన కల్పించాలి

## మహిళ రక్షణలో భారత దేశం 113 వ స్థానంలో వుంది

## ఎస్ ఎఫ్ ఐ జిల్లా బాధ్యులు జగన్



**మెదక్ తూప్రాన్ ప్రాజబలం న్యూస్ :-**మహిళ హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మెదక్ జిల్ల తూప్రాన్ మండలం లో పలు కళాశాలలో సెమినార్ నిర్వహించడం జరిగిందని ఎస్ ఎఫ్ ఐ జిల్లా బాధ్యులు జగన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నిశ్శబ్ద రూపంలో మహిళలపై దాడులు అత్యాచారాలు పెరుగుతున్నాయని ఆయన అన్నారు స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు అవుతున్న చిన్నపిల్లల పై మహిళల పై హత్యలు ఆగడం లేదని అన్నారు దేశంలో ప్రతీ 16 నిమిషాలకు ముగ్గురి మహిళలు అత్యాచారానికి గురైతున్నారని అన్నారు 1981 నవంబర్ 25 తేదీ నుంచి మహిళ హింస వ్యతిరేక దినోత్సవం గా జరుపుకుంటున్న మని నేటికీ 43 సంవత్సరాలు అవుతుందని అన్నారు పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని రాష్ట్ర వ్యాప్తంగా లింగ వివక్ష కొనసాగుతుందని అంతరిక్షంలో దేశం అడుగు పెట్టి ముందున్న మహిళను గౌరవించడం లో వెనుకడుగు లో వుందని అన్నారు ఇప్పటికైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు రక్షణగా రద్దీ వున్నా ప్రదేశాలలో సీసిటివిలు ,షి టీమ్స్ పోలిష్ నిగా వుండేలా చూడాలని మారుమూల గ్రామాలలో ఉన్నత అధికారులు మహిళ చట్టాల పై అవగాహన కల్పించాలని మహిళలు శ్రీ విద్యను నేర్చుకోనీ ధైర్యంగా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి కార్తిక్ , మండల ఉపాధ్యక్షులు శివాజీ, నాయకులు వినయ్, కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.

# సర్వే వివరాలను స్పష్టంగా నమోదు చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 25** : ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య,ఉపాధి, రాజకీయ,కుల సర్వే ప్రక్రియలో కేటాయించిన ఎన్యుమరేషన్ బ్లాక్లో సేకరించిన కుటుంబ సభ్యుల వివరాలను ఆన్లైన్ పోర్టల్లో పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని హాజీపూర్ మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయాన్ని తహశిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ కలిసి సర్వే వివరాల నమోదు ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియలో ప్రత్యేక అధికారులు, సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లను నియమించి జిల్లాలోని అన్ని కుటుంబాల వివరాలను నిర్థిష్ట నమూనాలో పొందుపరిచిన అంశాల ప్రకారం పూర్తి స్థాయిలో సేకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో సేకరించిన సమాచారాన్ని నమోదు చేయడంలో డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చి ఆన్లైన్ పోర్టల్లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.ఆపరేటర్లు రోజులో వారికి కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి స్థాయిలో చేయాలని, ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం వహించకుండా వివరాల నమోదులో శ్రద్ధ వహించాలని తెలిపారు.అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలోని తరగతి గదులు,వంటశాల, మూత్రశాలలు, పరిసరాలు, రిజిస్టర్లు, ఆహార సామాగ్రి నిల్వలు, భోజన నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... విద్యార్థులకు మెను ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన సామాగ్రిని వినియోగించాలని తెలిపారు.వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, కార్యచరణ ప్రకారం సిలబస్ పూర్తి చేయాలని తెలిపారు. తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాలలో అందిస్తున్న ఆహారం నాణ్యతపై విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. తరగతి గదిలో విద్యార్థులను ప్రశ్నలు అడిగి విషయాలలో వారి సామర్థ్యాన్ని పరీక్షించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మిడ్ డే మీల్స్ కేంద్రం తనిఖీ

## పౌష్టికమైన రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలి

## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతం



**ప్రజా బలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 25:**మిడ్ డే మీల్స్ హైదరాబాద్ రంగారెడ్డి మేడ్చల్ జిల్లాలలోని పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించే మిడ్ డే మీల్స్ తయారీ కేంద్రాన్ని సోమవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతం తనిఖీ చేశారు ఉప్పల్లోనే మన్నా ట్రస్ట్ ద్వారా రోజు 80,000 మంది విద్యార్థులకు మిడ్ డే మీల్స్ వండి ప్యాక్ చేసి అందించే కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు భోజనం వండే విభాగాన్ని స్టోరేజ్ రూమ్ను గోడౌన్ ను కలెక్టర్ పరిశీలించారు రోజుకు ఎంత మంది విద్యార్థులకు భోజనం అందజేస్తారని ఎప్పటినుండి వంట మొదలు పెడతారని కేంద్ర నిర్వాహకులు రమణారెడ్డిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు పౌష్టికమైన రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని కలెక్టర్ సూచించారు అదే విధంగా వంట సామాగ్రిని ఎవరు సప్లై చేస్తారని నాణ్యమైన సామాగ్రిని వాడాలని ఎక్స్పైరీ డేట్ చెక్ చేయాలని కలెక్టర్ సూచించారు వంట సామాగ్రిని తడి లేకుండా జాగ్రత్తగా భద్రపరచాలని కలెక్టర్ సూచించారు ఈ కార్యక్రమంలో ఉప్పల్ తహసిల్దారు వాణి జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ని కలిసి మక్కా ప్రసాదం అందజేత

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి సలీం



**జమ్మికుంట ప్రజా బలం ప్రతినిధి నవంబర్ 25** సోమవారం రోజు జమ్మికుంట పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యం.డి.సలీం మక్కాకు పోయివచ్చిన సందర్భంగా సోమవారం నాడు తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ డా,, బల్మూర్ వెంకట్ ని హైదరాబాద్ లోని నారాయణగూడ తన నివాసంలో కలిసి మక్క నుండి తీసుకొని వచ్చిన ఎంతో పవిత్రమైన జం జం వాటర్ మరియు ఖర్జూర ప్రసాదం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కసుబోజుల వెంకన్న,యండి.సలీం పాషా, ఎగ్గని శ్రీనివాస్, రాష్ట్ర ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ చిన్నింటి నాగేంద్ర, కరీంనగర్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ ఉపాధ్యక్షుడు యం డి.ఇమ్రాన్, ఎడ్ల మహేందర్ పాల్గొన్నారు.

# అందుబాటులోకి క్యూ ఆర్ కోడ్

హైదరాబాద్, నవంబర్ 25, ప్రయాణికులు, వినియోగదారులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. నగదు సమస్యను పరిష్కరించడానికి క్యూఆర్ కోడ్ సదుపాయాన్ని తీసుకొచ్చింది. సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలోని 6 డివిజన్లలో దీన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. దీంతో పేమెంట్ సులభం అవుతుందని అధికారులు చెబుతున్నారు.నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించడానికి, డిజిటల్ చెల్లింపులను పెంచడానికి, దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. జోన్లోని ఆరు డివిజన్లలో ఉన్న రైల్వే స్టేషన్లలోని 35 ప్రధాన పార్శిల్ కార్యాలయాలలో 'క్యూఆర్ కోడ్' సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది.సికింద్రాబాద్ డివిజన్లోని సికింద్రాబాద్, హైదరాబాద్, వరంగల్, బీదర్, కాజీపేట, లింగంపల్లి, హైదరాబాద్ డివిజన్లోని కాచిగూడ, నిజామాబాద్, విజయవాడ డివిజన్లో విజయవాడ, రాజమండ్రి, ఏలూరు, సామర్లకోట, గుడివాడ, తెనాలి, గూడూరు, కాకినాడ టౌన్, కాకినాడ పోర్టు, మచిలీపట్నం, నర్సాపూర్, గుంతకల్ డివిజన్లోని కడప, అనంతపురం, రాయచూర్, ధర్మవరం, తిరుపతి, గుంతకల్, రేణిగుంట, ధోనే, చిత్తూరు, నంద్యాల, గుంటూరు డివిజన్లో ఈ సౌకర్యాన్ని ప్రవేశపెట్టిందిసికింద్రాబాద్ డివిజన్లోని సికింద్రాబాద్, హైదరాబాద్, వరంగల్, బీదర్, కాజీపేట, లింగంపల్లి, హైదరాబాద్ డివిజన్లోని కాచిగూడ, నిజామాబాద్, విజయవాడ డివిజన్లో విజయవాడ, రాజమండ్రి, ఏలూరు, సామర్లకోట, గుడివాడ, తెనాలి, గూడూరు, కాకినాడ టౌన్, కాకినాడ పోర్టు, మచిలీపట్నం, నర్సాపూర్, గుంతకల్ డివిజన్లోని కడప, అనంతపురం, రాయచూర్, ధర్మవరం, తిరుపతి, గుంతకల్, రేణిగుంట, ధోనే, చిత్తూరు, నంద్యాల, గుంటూరు డివిజన్లో ఈ సౌకర్యాన్ని ప్రవేశపెట్టింది. ఈ సదుపాయం పార్సెల్ మేనేజ్మెంట్ సిస్టమ్పై ప్రభావం చూపుతుందని అధికారులు భావిస్తున్నారు. క్యూఆర్ కోడ్ డిస్ప్లే పరికరాలను పార్శిల్ కార్యాలయాల వద్ద ఇన్స్టాల్ చేసినట్టు వెల్లడించారు. వీటిని పార్సెల్ మేనేజ్మెంట్ సిస్టమ్తో అనుసంధానించినట్టు వివరించారు.ఈ సదుపాయం పార్శిల్ బుకింగ్ లావాదేవీలను త్వరగా పూర్తి చేయడానికి ఉపయోగపడుతుందని.. సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ వివరించారు. వినియోగదారులకు అవాంతరాలు లేని, సురక్షితమైన, సౌకర్యవంతమైన చెల్లింపు విధానం అని జైన్ అభిప్రాయపడ్డారక్యూఆర్ కోడ్ ద్వారా చెల్లింపుల విషయంలో ఎలాంటి సమస్య తలెత్తినా.. అధికారులు వెంటనే పరిష్కరిస్తారని సౌత్ సెంట్రల్ రైల్వే స్పష్టం చేస్తోంది. వినియోగదారులు వీటి ద్వారానే చెల్లింపులు చేయాలని సూచిస్తోంది. క్యూఆర్ కోడ్ ఏర్పాటుపై వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పడిపోతున్న ఎయిర్ క్వాలీటీ ఇండెక్స్

హైదరాబాద్, నవంబర్ 25, ఒకవైపు చల్లటి గాలులతో పాటు వాయు కాలుష్యం కూడా నగరాల్లో విపరీతంగా పెరిగిపోతుంది. హైదరాబాద్ కూడా డేంజర్ బెల్స్ మోగిస్తుంది. ఢిల్లీతో సమానంగా హైదరాబాద్ లో కూడా వాయు కాలుష్యం పెరిగిపోతుంది. ఇలాగే కొనసాగితే హైదరాబాద్ కూడా ఢిల్లీకి అతి త్వరగా చేరువయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. హైదరాబాద్ లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ పడిపోయాయి. దీంతో ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశముందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాంక్రీట్ జంగిల్ గా మారిన నగరంలో అనేక కారణాలు వాయు కాలుష్యానికి కారణాలుగా అధికారులు చెబుతున్నారు. ప్రజలు అప్రమత్తంగా లేకపోతే వ్యాధుల బారిన పడతారని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. తట్టుకోలేకపోతున్న తెలంగాణ జనం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్... హైదరాబాద్ నగరంలో ఒక్కసారిగా వాయు కాలుష్యం పెరిగిపోయింది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ పడిపోయాయి. ప్రధానంగా కూకట్ పల్లి, మూసాపేట, బాలానగర్, నాంపల్లి, మొహిదీపట్నంలో ప్రమాదకర స్థాయికి వాయు కాలుష్యం చేరుకుందని నిపుణులు చెబుతున్నారు. ఈ ప్రాంతంలో ప్రయాణించే వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. వీలయితే మాస్క్ లను ధరించడం ఉత్తమమని చెబుతున్నారు. ఈ ప్రాంతాల్లో వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటంతో పాటు ఒక్కసారిగా వాయు కాలుష్యం పెరిగిందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఈ ప్రాంతాల్లో ఉన్న వారు బయటకు వస్తే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు ఈ ప్రాంతాల్లో హైదరాబాద్ నగరంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ మూడు వందలకు క్రాస్ అయిందని చెబుతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే మరింత కాలుష్యం పెరిగే అవకాశముందని హెచ్చరికలు జారీ అవుతున్నాయి.

# 2024 ఆగస్టు 1 ప్రజాస్వామ్యానికి చీకటి రోజు.

## అంబేద్కర్ ఆశయాలపై గొడ్డలి పెట్టు గా మారింది.

## మనువాద దళితుల్ని విభజించి ఓటు బ్యాంక్ గా చూసే కుట్రకు తెరలేపారు.



**తూప్రాన్, నవంబర్, 25 ప్రజాబలం న్యూస్ :-** **2024** ఆగస్టు 1 ప్రజాస్వామ్యానికి చీకటి రోజు అని అంబేద్కర్ ఆశయాలపై గొడ్డలి పెట్టు గా మారిందని మనువాద దళితుల్ని విభజించి ఓటు బ్యాంక్ గా చూసే కుట్రకు తెర లేపారని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ అన్నారు. సోమవారం సాయంత్రం తూప్రాన్ చేరుకున్న మాలల మహా పాదయాత్ర తూప్రాన్ కు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలోని అంటరాని కులాలన్నింటిని కలిపి ఒకే సమూహంగా చూపుతూ సామాజిక వివక్షత కోణంలో 341 ఆర్టికల్ లో విభజించాలని చూడడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం



అని అన్నారు. నేడు పాదయాత్ర ద్వార ఈ చారిత్రక సత్యాన్ని ప్రజాక్షేత్రంలో నిలపడానికి మాల మహానాడు విస్తృత పర్యటన చేస్తుందన్నారు. న్యాయ వ్యవస్థ రాజకీయ ప్రభావితం కావడం దురదృష్టకరమని అన్నారు. ఒక వర్గం పనికట్టుకుని ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేస్తూ సమాజాన్ని తప్పుత్రోవ పట్టిస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ తోపాటు అద్దంకి దయాకర్, ఖైరీ రమేష్, సిద్దంతుల కొండబాబు, బత్తుల లింగం, మన్నె బాబురావు, అశోధ భాస్కర్, ధార సత్యం, గోలి సైదులు, కనిగిరి రవి కుమార్, సామల అశోక్ కుమార్,మామిడి వెంకటేష్, ఏర్పుల రాంప్రసాద్,దొంతి రాజు, ప్రవీణ్ కుమార్, అనిల్ కుమార్, పసుల నర్సింగ్ రావు, మరాఠి రాజు, జోగారి యాదగిరి, అంబేద్కర్ సంగం అధ్యక్షులు పసుల నర్సింగరావు, మున్సిపల్ కౌన్సిలర్లు మామిడి వెంకటేష్, భైరం సత్య లింగం, మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సామల అశోక్ కుమార్, నాయకులు, ఎర్రుల లక్ష్మణ్, కొరబోయిన ప్రవీణ్ కుమార్,దొంతి రాజేశ్వర్, పర్స ప్రభాకర్, చిట్టిమిళ్ల సత్యం, పర్స పోచేందర్, చిట్టిమిళ్ల అనిల్ కుమార్, ఎర్రుల రామ్ ప్రసాద్, ఎర్రుల బాల్ రాజ్, సాయి ప్రసాద్, శాస నాగేంద్ర ప్రసాద్, చిట్టిమిళ్ల బాలు, నవీన్ కుమార్, నర్సాపురం నాగ రాజు, ప్రసాద్, స్వామి లు పాల్గొన్నారు.

# నకిలీ వైద్యులపై టీజీఎంసి కొరడా



**రాజన్న సిరిసిల్ల జిల్లా. 25 నవంబర్ 2024. ప్రజాబలం ప్రతినిధి.** వేములవాడ సిరిసిల్ల నకిలీ వైద్యుల క్లినిక్స్ పై టీజీఎంసీ బృందం తనిఖీలు తెలంగాణా వైద్య మండలి చైర్మన్ డా మహేష్ కుమార్, రిజిస్ట్రార్ డాక్టర్ లాలయ్య ఆదేశాల మేరకు సభ్యులు డాక్టర్ బండారి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ని యాంటీ క్వేకరి బృందం పలు నకిలీ వైద్యుల సెంటర్స్ పై తనిఖీ లు నిర్వహించారు.

ఈ తనిఖీలలో... సిరిసిల్లలోని గాంధీ గోపాలరావు నగర్ కి చెందిన బాబా క్లినిక్ నిర్వహిస్తున్న మాదాసు లక్ష్మణ్,

పోతుగల్ రోడ్డు ముస్తాబాద్ లోని ముక్తార్ హాస్పిటల్ నిర్వహిస్తున్న ఆర్ఎంపి ముక్తర్ మరియు వేములవాడ లోని గాంధీ నగర్ కి చెందిన అశ్విని క్లినిక్ నిర్వహిస్తున్న బెజ్జంకి రవీందర్

విచ్చలవిడిగా యాంటీబయాటిక్ ఇంజక్షన్లు ఇస్తున్నట్లు గుర్తించారు.

వీరి వద్ద హేతు బద్ధత లేకుండా రోగులకు ఇచ్చిన యాంటీబయాటిక్ ఇంజక్షన్లు వందల సంఖ్యలలో బయటపడ్డాయి.

ఆసుపత్రి రిజిస్ట్రేషన్ లేకుండా ఆధునిక వైద్యం చేయడానికి కనీస విద్య అర్హత లేకుండా కొంతమంది పదవ తరగతి మాత్రమే చదివి ఐదు నుంచి పది బెడ్స్ వేసి ఇన్ పేషెంట్ వైద్యం కూడా చేస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది

పలు నకిలీ వైద్యులు అల్లోపతి వైద్యం చేస్తూ పట్టుబడ్డారు. పలు సెంటర్స్ ఓపెన్ చేసి అర్హత లేకుండా వైద్యం చేస్తున్నారని వెలుగులోకి వచ్చింది.

తనిఖీలలో విచ్చలవిడిగా ఆంటిబయోటిక్స్, స్టెరోయిడ్స్ ఇస్తునట్టు గుర్తించి తగు ఆధారాలు సేకరించారు.

%చీఎష% చట్టం 34,54 ప్రకారం వీరిపై కేసు నమోదు చేయనున్నారు. ఎన్ఎంసి చట్టం ప్రకారం విద్యార్హత లేకున్నా అల్లోపతి వైద్యం చేసినందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేయనున్నారు.

ఇలాంటి నకిలీ వైద్యులపై ఇప్పటివరకు 300 నమోదయినాయి. త్వరలో కోర్టులో హాజరు పరిచి చట్టపరంగా శిక్షించబడతారు అని టీజీఎంసీ మెంబర్ డాక్టర్ బండారి రాజ్ కుమార్ గారు పేర్కొన్నారు

చట్ట ప్రకారం అర్హత లేని వ్యక్తులకు ట్రెనింగ్ ఇవ్వడం, ప్రాక్టీస్ చేయడం చట్ట విరుద్ధ%శీ% అని గతం లో కూడా దేశం లో ఎక్కడ లేని విధంగా పలు సార్లు జి.ఒ లు ఇవ్వగా కోర్టు లు ఆ జి.ఒ లను రద్దు చేసిందని గుర్తు చేసారు.

ఈ తనిఖీలలో టీజీఎంసీ మెంబర్ డాక్టర్ బండారి రాజకుమార్, భరత్ గారు సహా ఆంటీ క్వాకరీ బృందం మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు. త్వరలో వీరందరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి కఠినంగా శిక్షించబడతారని తెలంగాణ వైద్య మండలి 30 బృందాలు రాష్ట్రమంతట ప్రతి జిల్లాలలో, ప్రతి గ్రామంలో ఈ తనిఖీలు ఇలాగే కొనసాగుతాయి అని పరిమితి మించి వైద్యం చేసినట్టు గాని గుర్తిస్తే ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడినందుకు కఠినంగా శిక్షించడంలో ఉపేక్షించేది లేదని టీజీఎంసి మెంబర్ డాక్టర్ బండారి రాజ్ కుమార్ గారు హెచ్చరించారు.

## టి డబ్ల్యూ జె ఎఫ్ హుజురాబాద్ నియోజకవర్గ కమిటీ యధావిధిగా కొనసాగింపు..



**హుజురాబాద్ ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 25** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టి డబ్ల్యూ జె ఎఫ్) హుజురాబాద్ నియోజకవర్గ కమిటీ యధావిధిగా కొనసాగింపు చేస్తున్నట్లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తిరుపతి రెడ్డి,బాబురావు ల సమక్షంలో ఆదివారం జమ్మికుంట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో సభ్యులందరు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కమిటీ అధ్యక్షులుగా (కన్వీనర్ ) సొడమల్ల యోహాను, కార్యదర్శిగా (కో కన్వినర్) యెబూషి సంపత్ లు నియోజకవర్గ మహాసభలు జరిగే వరకు ఈ యొక్క కమిటీ కొనసాగిస్తున్నట్లు ఏకగ్రీవ తీర్మానం చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై భవిష్యత్తులో జర్నలిస్ట్ అందరం ఐక్యంగా ఉంటూ మనం ఎదుర్కొంటున్న సమస్యలను ,మన హక్కులను సాధించుకోవాలని అన్నారు.

# ఖమ్మం చెరుకూరి తోటలో విజయవంతంగా ముగిసిన సఖీ జాతీయ మహిళా మండలి వనభోజనాలు

## నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ




**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 25 (ప్రజాబలం)** ఖమ్మం ఖమ్మం చెరుకూరి తోటలో వనభోజనాలు విజయవంతంగా ముగిసినాయి . మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు . ఖమ్మం సఖి జాతీయ మహిళా మండలి సోదరీమణులు ఆనందంగా ఉత్సాహంగా పాల్గొనడం సంతోషదాయకం అనిపించింది కులాలకు అతీతంగా , మతాలకు అతీతంగా ప్రాంతాలకు అతీతంగా సఖి జాతీయ మహిళా మండలి వనభోజనాలు నిర్వహించడం చాలా సంతోషదాయకమని ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు . తెలుగువారి ఆచార సంప్రదాయాలకు ప్రతీక వనభోజనాలు . ప్రతి సోదరీమణి ఎంతో ఆనందంగా ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది . సఖి జాతీయ మహిళా మండలి సోదరీమణులు ఆటపాటలతో అలరించడం జరిగింది . సఖీ జాతీయ మహిళా మండలి సోదరీమణులు మన సంస్కృతిని సాంప్రదాయాలను కట్టుబాట్లను తెలియజేశారు . వనభోజనాలు అంటే వనములో అందరము కలిసి చిన్న పెద్ద తేడా లేకుండా కుల మత తేడాలు లేకుండా అందరం కలిసికట్టుగా సంతోషదాయకంగా కలిసి భోజనం చేయడము . ఖమ్మం సఖిజాతీయ మహిళా మండలి సోదరీమణులు పెద్ద మొత్తంలో పాల్గొని సఖీ జాతీయ మహిళా మండలి వనభోజనాలను విజయవంతం చేసినందుకు పేరుపేరునా వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు



## యాదవ వనసమారాదన కార్యక్రమం ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 25 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం నాడు జరిగిన యాదవ కురుమ బంధువుల మన సమారాధన కార్యక్రమం లో భారీ ఎత్తున వేలాదిగా పాల్గొని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ గౌరవాధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ ధన్యవాదములు తెలిపినారు.

సోమవారం నాడు అఖిలభారత మహాసభ ఖమ్మం జిల్లా కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేవలం మూడు రోజుల సమయంలోనే ఈ కార్యక్రమం నిర్ణయం తీసుకొని ఏర్పాట్లు చేయడం జరిగిందని, అయినా కూడా అఖిల భారత యాదవ మహాసభ పిలుపుమేరకు వేలాదిగా కుటుంబాలతో సహా పాల్గొనడం యాదవుల ఐక్యతకు నిదర్శనమని, ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి రమేష్ యాదవ్ తో పాటు కొమురెల్లి మల్లన్న దేవస్థానం మాజీ చైర్మన్ సంపత్ యాదవ్, గొర్ల యశ్వంత్ యాదవ్ తదితరులు పాల్గొని వారి ప్రసంగాలతో యాదవులకు, కురుమ లకు రాజకీయ చైతన్యం కలగాలని, స్ఫూర్తినింపడం చాలా సంతోష దాయకమని హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, మొరిమేకల కోటయ్య,పొదిలి సతీష్, బండారు ప్రభాకర్ పొదిలి ఆదినారాయణ తెల్లబోయిన రమణ చేతుల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు

## రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానం.

- ఫాం హౌస్ టూ సచివాలయం పరిపాలన కొనసాగుతుంది.
- రైతులకు నమ్మకం కలిగించేలా మార్కెట్ కమిటీ పనిచేయాలి.
- అట్టహాసంగా ప్రమాణస్వీకార కార్యక్రమం.



**హుజురాబాద్ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 25** రైతును రాజుగా చేయడమే తమ ప్రభుత్వ విధానమని,రైతులకు నమ్మకం కలిగించేలా మార్కెట్ కమిటీ పనిచేయాలని,కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం నాడు హుజురాబాద్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ ఇటీవల కేటీఆర్ చేసిన ట్వీట్ పై స్పందించారు ప్రణవ్,తాను ప్రజల పక్షాన పోరాడే వ్యక్తినని సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంచకుండా రీల్స్ చేస్తూ టైంపాస్ చేసే ఎమ్మెల్యేకు పేద ప్రజల కష్టాలు ఏం తెలుసని అన్నారు.ఉపఎన్నిక సమయంలో ఇక్కడ పోటీ చేసి ఓడిపోయిన గెల్లు శ్రీనివాస్ యాదవ్ చేత చెక్కులను ఎలా పంపిణీ చేశారని ప్రశ్నించారు.తాను ఓడిన పేద ప్రజల పక్షాన ఉంటానని తెలిపారు.పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్క కార్యకర్తకు తాను అండగా ఉంటారని తెలిపారు.

## హక్కుల సాధన కోసమే సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమ్మె.

## పర్మనెంట్ కార్మికుల సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి.


కమాన్ పూర్ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల హక్కుల సాధన కోసమే సమ్మె చేయడం జరుగుతుందని బసంత్ నగర్ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మిక సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి అన్నారు.కెసోరాం సిమెంట్ కర్మాగారంలో సోమవారం కార్మికులు సమ్మె ప్రారంభించారు. కార్మిక నాయకులు పర్మనెంట్ యూనియన్ అధ్యక్షులు బయ్యపు మనోహర్ రెడ్డి ప్యానెల్మెరుగైన బోనస్ ఇవ్వాలని గత నెల రోజులుగా పలు దఫాలుగా చర్చలు జరిపి ,పది రోజులు రిలే నిరాహార దీక్షలు చేపట్టినప్పటిన తరుణం లో కంపెనీ యాజమాన్యం దిగివచ్చి హామీలు ఇస్తూ , మాట తప్పుతూ కార్మికులకు న్యాయం చేయడం లేదు ..మెరుగైన బోనస్ చెల్లించడం లేదు.కార్మికుల హక్కుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ,నాయకత్వ పోరాటాలకు సైతం పూర్తి స్థాయిలో స్పందించని తరుణం లో ఈరోజు ఉదయం 6 గంటలకు కార్మికులందరూ విధులకు గైర్హాజరయ్యారు నాయకులు బయ్యపు మనోహర్ రెడ్డి ప్యానెల్ ఆధ్వర్యంలో సమ్మెకు దిగారు .52000 బోనస్ వెంటనే చెల్లించాలని డిమాండ్ తో సమ్మె కొనసాగుతోంది . ఇట్టి కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి దాడి మహేష్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ పర్శవేని శ్రీనివాస్ యాదవ్,క్లబ్ సెక్రటరీ పోతుల ప్రసాద్ ,బాడీ మెంబర్లు ,పర్మనెంట్ కార్మిక సోదరులు, కన్నాల రాణపూర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్రో స్టేషన్ ల ల్లో మార్పులు జరగాలి.



విషయం :- కొత్త మెట్రో స్టేషన్ ల్ల లో చేయవలసిన మార్పుల (ఏర్పాట్ల )గురించి
ఇవాళ ఆధునిక నగరాల్లో కిక్కిరుస్తున్న జన జీవన ప్రవంతి మెట్రో ప్రజల జీవితాల్లో అత్యంత ప్రాధన్యత స%శీ%పాదించుకుంది..
మెట్రో రెండో విడత పనులు పెద్ద ఎత్తున మొదలవుతున్నాయి.
ఇప్పుడు నడుస్తున్న మెట్రో స్టేషన్లో కొన్ని సమస్యలు వున్నవి అవి రాబోయే స్టేషన్ల లో ఉండకూడదు.
కొన్ని స్టేషన్లో అసౌ కర్యాలు న్నాయి
1,ప్రతి స్టేషన్ లో ఎక్కడానికి దిగడానికి రెండు వైపులా నాలుగు
ఎస్కలేటర్లు తప్పనిసరిగా ఉండాలి...
అవి పనిచేస్తూ ఉండాలి. ఇప్పుడు చాలా చోట్ల మెట్లు మాత్రమే వున్నవి.
2,వాష్ రూములు కూడా పైన టికెట్ కౌంటర్ ల దగ్గర రెండు వైపులా రెండు ఉండాలి. ఇప్పుడు ఒక్కటే ఉన్నది. దీనివల్ల వప్రయాణికులకు చాలా ఇబ్బంది గా వుంది.
3,మెట్రో లో ప్రయాణికుల సంఖ్య బాగా పెరిగింది. రైలు కాసేపే ఆగుతుంది కాబట్టి ఎక్కేవాళ్ళు ది గేవాళ్ళు
నెట్టుకుంటూ కొట్టుకుంటూ ఘర్షణ పడాల్సి వస్తుంది.
అలాకాకుండా ఎక్కడానికి దిగడానికి వేరు వేరు ద్వారాలు ఏర్పాటు చేయాలి
మెట్రో ఎక్కేవాళ్ళకోసం దిగేవాళ్ళకోసం వేరు వేరు ద్వారాలు తలుపులు ఏర్పాటు చేయాలి. ఇది చాలా ముఖ్యం. ఎక్కేవాళ్ళు ఎక్కడం అవసరం దిగేవాళ్లకు దిగడం అవసరం. వీటిని హక్కులుగా గుర్తించి.
అందుకు వీలుగా ద్వారాలు ఏర్పాటు చేయాలి.
ఎక్కేవాళ్ళకోసం రైలు బయట ద్వారం కు ఆకు పచ్చ రంగు వేయాలి. అది ఆగేచోట ప్లాట్ ఫామ్ పైన కూడా ఎక్కేవాళ్ళు నిలబడటానికి ఆకుపచ్చ రంగు వేయాలి.
ఆ ద్వారం గుండా మాత్రమే ఎక్కాలి అది ఎక్కేవాళ్ళకోసం కేటాయించి హక్కుగా ఏర్పాటు చేయాలి. అందులోనుంచి లోపలి వాళ్ళు దిగకుండా ఎర్ర రంగు వేయాలి..
లోపలి వాళ్ళు బయటకు రావడానికి ఇంకో ద్వారం దగ్గర ఆకుపచ్చ రంగు వేయాలి. అక్కడనుండే దిగాలి. ఆ ద్వారానికి బయట ఎర్ర రంగు వేయాలి. నెలమీద కూడా ఎర్ర రంగు వేయాలి.
ఆకుపచ్చ రంగు ద్వారం నుంచే ఎక్కాలి దిగాలి ఎర్ర రంగు ద్వారం నుంచి దిగడం ఎక్కడ%శీ% చేయకూడదు.
రెండు రంగులు రెండు ద్వారాలు వేరు వేరు గా ఏర్పాటు చేస్తే ఒక వైపు నుంచి ది గుతారు ఇంకో వైపు నుంచి ఎక్కుతారు.
ఇవన్ని తప్పని సరిగా అమలు చేయాలి.
ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు కలిగించాలి...

# అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠకు, భవనానికి మణికొండ మున్సిపాలిటీ నిరాదరణ.



Bharatha Rashtra Samithi
Manikonda Municipality, Gandipet Mandal, R.R.District

To
The Commissioner,
Manikonda Muncipality,
Manikonda.

Dt. 5th Nov 2024

Inward No. 3886 Date 5/11/24


Sir,

Sub:- Negligence in construction of Ambedkar Bhavan, Puppalaguda – Formation of way to Puppalaguda burial ground from Puppalaguda village – Request for action – Reg.

It is to bring to your kind notice that an Ambedkar Bhavan was proposed at an estimated cost of Rs.45 lakhs and foundation stone was laid for the same on 12.7.2019. But unfortunately, the building meant for the poor people of puppalaguda village In the name of the Architect of our Indian Constitution was very much neglected for the best reasons known to the Municipal Council and other than laying foundation stone nothing was moved (photo enclosed). It is nothing but ignoring the poor people of Puppalaguda village and insulting Dr.Baba Saheb Ambedkar. Hence, we request to take up the construction of Ambedkar Bhavan immediately and also not to allow any other construction in place of Ambedkar Bhavan.

Previously, the present burial ground of Puppalaguda use to have access through Puppalaguda village to burial ground straight by crossing the road. But now the access is Via BRC to Lanco Hills road and the access road is occupied by a RMC Plant, which is causing lot of inconvenience to the villagers of Puppalaguda. Hence, please take necessary action in the matter for access to the Burial ground as was there in the past and arrange to remove the RMC plant which has closed the access. Even as per PCB norms the RMC should not be continued in the middle of the residential area and the same should be closed and shifted at the earliest.

**రాజేంద్ర నగర్ ప్రజా బలం ప్రతినిధి 25 నవంబర్ 2024** 75 వ భారత రాజ్యాంగ దినోత్సవం నవంబర్ 26 న పురస్కరించుకొని దేశమంతా రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపు కుంటున్న శుభ తరుణంలో మణికొండ కౌన్సిల్ అంతర్గతంగా పుప్పాలగూడ గ్రామ పరిధిలోని భవన నిర్మాణానికి శంకుస్థాపన జరిగిన స్థలంలో ఒకటి, తానాషా నగర్ హుడా కాలనీ అంబేద్కర్ పార్కు వద్ద రెండవది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట అనుమతి కొరకు నవంబర్ 9 న మున్సిపల్ కమిషనర్ కు అర్జీ ఇవ్వడం, వారు దానిని బుట్ట దాఖలు చేసి అవమాన పర్చడం జరిగినది. 2019 లో 45 లక్షల బడ్జెట్తో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరున భవనాన్ని నిర్మించడానికి శంకుస్థాపన, శిలా ఫలకం ఏర్పాటు చేయడం, అట్టి శంకుస్థాపన విషయమై మున్సిపల్ కమిషనర్ తో ప్రస్తావించి నప్పుడు ప్రస్తుతం నిర్మించ బడుతున్న భవనం అంబేద్కర్ భవనమా లేక వేరేదా తెలియ పరచమని నవంబర్ 5 న కమిషనర్ కి విన్నపం ఇవ్వడం జరిగిందని, అందుకు కూడా వారి నుంచి స్పందన రాకపోవడం, కనీసం ఆ విషయమై పై అధికారులకు తెలియ జేయక పోవడం ఆ అర్జీ పై ఎటువంటి బాధ్యత చేపట్టక పోవడం చాలా బాధాకర విషయమని, దారి మళ్ళిన 45 లక్షల బడ్జెట్ విషయమై తెలియ చెప్పని మునిసిపల్ కమిషనర్ పాత్ర అత్యంత శోచనీయమని కానీ నిజ నిర్ధారణ ఏమిటంటే శంకుస్థాపన జరిగిన చోట అంబేద్కర్ భవన్ కు బదులుగా వేరొక బిల్డింగ్ కట్టుబడి అవుతున్న నేపథ్యంలో కమిషనర్ ను అందుకు పూర్తి బాధ్యునిగా పరిణగిస్తు ముమ్మందు తలబెట్ట బోయే కార్యాచరణకు సంసిద్ధం కావలసిన అవసరం పుర జనులకు ఎంతైనా ఉన్నది. భారత రాజ్యాంగ నిర్మాత విగ్రహ ప్రతిష్ట మంజూరు అర్జి దరిమిలా దర్యాప్తు చేస్తే, మునిసిపల్ నిధులతో అంబేద్కర్ భవనం బదులు వేరే బిల్డింగ్ కట్టడానికి నిర్ణయించి నందున కట్టడం కొనసాగు తున్నదని అంతకు మించి తనకు పాత విషయాలు ఏమీ తెలియవని కమిషనర్ చెప్పడం విడ్డూరమని, ఈ విషయమై పుప్పాలగూడ గ్రామ వాసులు ఏకమై ముందుకు వచ్చి జరుగుతున్న పరిణామాలను గమనించి భారత రాష్ట్ర సమితి మణికొండ కార్య



Bharatha Rashtra Samithi
Manikonda Municipality, Gandipet Mandal, R.R.District

Dated the 9th Nov 2024

To
The Commissioner,
Manikonda Municipality,
Manikonda, RR District.

Inward No. 3922 Date 9/11/24

Sir,
Sub:- Permission for installing the statue of Dr.Baba Saheb Ambedkar ji – Request – Regarding.
...

You are aware that 26th Nov is our Constitution Day and this year being 75th Year of our Constitution Day, we intend to install the statue of the Architect of the Indian Constitution Dr.Baba Saheb Ambedkar ji either at the Ambedkar Bhavan, Puppalaguda (adjacent to G where the foundation stone was laid) or at Ambedkar Park, Tanasha Nagar, HUDA Colony. In case, if you are pleased to give permission in both the places, we will be very happy install in both the places or else please give permission at least in one place. Further, in anticipation of the permission, we are going ahead with the preparations please and request you to give permission at the earliest.

Thanking you,

Yours sincerely,

(SITARAM DHULIPALA) President | (KUMBHAGALLA DHANRAJ) Working President | (P.RUPA REDDY) President – Mahila Wing

కర్తలు తలపెట్టే కార్య చరణలకు పూర్తి మద్దతు పలుకుతే అందరం కలసి ముందుకు సాగుతూ అధికారులను నిలదీయాలనె ప్రస్తావన ఉన్నది. నవంబర్ 26న 75 వ రాజ్యాంగ దినోత్సవం జరుపుకునే రోజుల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి మణికొండ మున్సిపాలిటీ వారు తగిన గౌరవం ఇవ్వకపోవడం అందరూ గర్హించ దగ్గది. కావున ఈ విషయంపై సి.డి.ఎం.ఏ మరియు జిల్లా కలెక్టర్ సత్వరమే స్పందించి తగు చర్యలు తీసుకుంటారని ఆశిస్తూ. భారత రాష్ట్ర సమితి మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, కార్యనిర్వాహక అధ్యక్షుడు కంబగళ్ల ధనరాజ్, మహిళా విభాగం అధ్యక్షురాలు రూపా రెడ్డి.

# దళారులను నమ్మి మోసపోవద్దు,రైతు సంక్షేమం దిశగా కాంగ్రెస్ సీ ఎం పాలన

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాందేని చిన్న వెంకటేష్



**ప్రజాబలం లక్షెట్టిపేట మండల రిపోర్టర్ నవంబర్ 25 :** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,రైతు సంక్షేమం దిశగా సీఎం రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతుందని యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రాందేని చిన్న వెంకటేష్ అన్నారు.సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 7,8వ వార్డ్ లో మెప్మా అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...చివరి వరి గింజ వరకు వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని,రైతులెవరు ఆందోళన చెండకూడదన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వడ్డేపల్లి రాయలింగు,8వ వార్డ్ కౌన్సిలర్ రాందేని వెంకటేష్,దుమ్మని లచ్చన్న,రాందేని తిరుపతి, అంకతి కిషన్,వడ్డేపల్లి మల్లేష్,మెప్మా సిబ్బంది, హమాలీలు పాల్గొన్నారు.

# వసతి గృహాల తనిఖీ విధ్యార్థులకు పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించాలి

## మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి



ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 25:రెసిడెన్షియల్, వెల్ఫేర్ హాస్టళ్లలో ఉండే విద్యార్థులకు పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించి వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని వార్డన్లను మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి ఆదేశించారు.
సోమవారం ఘట్ కేసర్ మండలంలోని ప్రభుత్వ బిసి కాలేజీ బాలుర హాస్టల్, ఎస్సీ కాలేజీ బాలుర హాస్టల్, ఎస్సీ బాలుర హాస్టల్, ఎస్సీ కాలేజీ బాలికల హాస్టల్, ప్రభుత్వ బిసి కాలజీ, ప్రభుత్వ గిరిజన బాలికల పోస్ట్ మెట్రిక్ హాస్టల్, మేడిపల్లి మండలంలోని మహత్మా జ్యోతిబా పూలే, బిసి వెల్ఫేర్ బాలుర రెసిడెన్షియల్ స్కూల్ , టిఎంఆర్ఎస్ మల్కాజిగిరి బాలికల స్కూళ్లను మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి తనిడీఖీ చేసారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ హాస్టళ్లలోని విద్యార్థులకు పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించాలని, అంతే కాకుండా వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన అన్నారు. స్కూలులోని వంట శాలను, స్టోరురూంను కలియ తిరిగి పరిశీలించారు. స్టోరురూంలోని వంట సామాగ్రిని పరిశీలించి తడి లేకుండా సామాగ్రిని నిలువ ఉంచాలని అదనపు కలెక్టరు స్టోర్ ఇంఛార్జిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి తహసీల్దారు హాసీనా, ఘట్ కేసర్ తహసీల్దారు, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖాధికారి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఖ

# ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించాలి

## మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 25**:జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓ హరిప్రియతో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (67) ఫిర్యాదులు అందాయన్నారు.
ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లా ఆఫీసర్, చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ పెరిగిన రియల్ వ్యాపారం

హైదరాబాద్, నవంబర్ 25, హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటుంది. గడచిన ఆరు నెలల్లో దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లో హైదరాబాద్ స్థిరాస్తి మార్కెట్ బలమైన వృద్ధిని కనబరిచిందని స్థిరాస్తి కన్సల్టెన్సీ సంస్థ నైట్ ఫ్రాంక్ ఇండియా నివేదిక తెలిపింది. అక్టోబర్లో హైదరాబాద్ లో స్థిరాస్తి రిజిస్ట్రేషన్లు 20 శాతం పెరిగాయని, రియల్ ఎస్టేట్ మార్కెట్ కార్యకలాపాలలో చెప్పుకోదగ్గ పెరుగుదలను కనిపించిందని ఈ సంస్థ సర్వే రిపోర్టు తెలిపింది. అక్టోబర్ నెలలో మొత్తం 5,985 రెసిడెన్షియల్ యూనిట్లు విక్రయించారు. రూ. 3,617 కోట్ల గృహాల అమ్మకాలు జరిగాయని సర్వే తెలిపింది. హైదరాబాద్ నగరంలో నివాస ప్రాపర్టీ లావాదేవీలలో ఏడాదికి 14 శాతం పెరుగుదల నమోదు అవుతున్నట్లు నైట్ ఫ్రాంక్ సంస్థ తెలిపింది.ఆగస్టు, సెప్టెంబరులో రియల్ ఎస్టేట్ అమ్మకాలు క్షీణించాయని, అయితే అక్టోబర్ బలమైన రికవరీ సాధించినట్లు నైట్ ఫ్రాంక్ సంస్థ తెలిపింది. ఆగస్టులో 27 శాతం, సెప్టెంబరులో 24 శాతం రియల్ ఎస్టేట్ విక్రయాలు క్షీణించాయి. అక్టోబర్లో 20 శాతం స్థిరాస్తి మార్కెట్ పుంజుకున్నట్లు సర్వేలో స్పష్టమైంది.అక్టోబర్ నెలలో రంగారెడ్డి 43 శాతం, మేడ్చల్-మల్కాజిగిరి 41 శాతం, హైదరాబాద్ 16 శాతం ఆస్తి రిజిస్ట్రేషన్లు జరిగాయని నైట్ ఫ్రాంక్ సంస్థ తెలిపింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్లో ఇండ్ల విక్రయాలు బలంగా ఉన్నాయి. 59 శాతం గృహాలు రూ. 50 లక్షల కంటే తక్కువ ధరకు విక్రయించారు. అలాగే ప్రీమియం ఇళ్ల కొనుగోలుపై వినియోగదారుల ఆసక్తి పెరుగుతున్నట్లు నివేదిక పేర్కొంది. అలాగే రూ. 1 కోటి కంటే ఎక్కువ ధర ఉన్న ఆస్తుల విక్రయాలు గత ఏడాదితో పోలిస్తే 36 శాతం పెరిగాయి. దీంతో పాటు పెద్ద ఇళ్లకు అంటే 2 వేల చదరపు అడుగుల కంటే ఎక్కువ విస్తీర్ణం ఇండ్లకు డిమాండ్ పెరిగిందని ఈ సంస్థ తెలిపింది. వీటి రిజిస్ట్రేషన్లలో 12 శాతం పెరిగిందని పేర్కొంది. ఇది గత సంవత్సరంలో 11 శాతంగా ఉందని వెల్లడించింది.
హైదరాబాద్లో రెసిడెన్సియల్ ప్రాపర్టీల సగటు ధర కూడా అక్టోబర్లో 7 శాతం పెరిగింది. సంగారెడ్డిలో 13 శాతం పెరుగుదలలో నమోదైంది.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయండి .

### – మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు డీజేయూ ఆధ్వర్యంలో వినతి





**కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, నవంబర్ 25(ప్రజాబలం )** భద్రాద్రి జిల్లాలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు వెంటనే మంజూరు అయ్యేలా చూడాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, సహకార, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు డెమోక్రటిక్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కమిటీ కన్వీనర్ సీమకుర్తి రామకృష్ణ, కో-కన్వీనర్ అఫ్జల్ పఠాన్ వినతి పత్రం అందిచారు. గత కొన్ని సంవత్సరాలుగా వివిధ పత్రికల్లో, చానళ్ళలో రిపోర్టర్లుగా ఉంటూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారన్నారని, అందులో చాలామంది పేదరికంతో ఉన్న కుటుంబాలే ఎక్కువగా ఉండగా కనీసం సొంత ఇల్లు లేక కిరాయి ఇళ్లలో ఉంటూ ఆర్థిక ఇబ్బందులతో జర్నలిస్టులు సతమతమవుతున్నారన్నారు. సొంత ఇల్లు లేని జర్నలిస్టులకు అద్దె చెల్లించడం భారంగా మారిందని, గత ప్రభుత్వం కొత్తగూడెం జర్నలిస్ట్ ల కోసం స్థలాన్ని సేకరించినప్పటికీ ఆ స్థలాన్ని సొసైటీకి అప్పగించడంలో జాప్యం చేసిన విషయాన్ని మంత్రి ద్రుష్టికి తీసుకెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని, ఇళ్ల స్థలాలు అందిస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో, ఇందిరమ్మ రాజ్యంలోనైన జిల్లాలో అర్హులైన జర్నలిస్టులను గుర్తించి వెంటనే వారికి ఇళ్ల స్థలాలు కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని డెమోక్రటిక్ జర్నలిస్ట్ యూనియన్ తరపున విన్నవించారు.




## సమస్యల వలయంలో మణికొండ ప్రజానీకం






**రాజేంద్ర నగర్ ప్రజా బలం ప్రతినిధి 25 నవంబర్ 2024** భారత రాష్ట్ర సమితి నాయకులు బుద్ధోల్ బాబు, మాల్యాద్రి నాయుడు, అందె లక్ష్మణ్ రావుల ఆద్వర్యంలో ఆదివారం రోజున తలపెట్టిన ప్రజాభిప్రాయ సేకరణలో రాజేంద్రనగర్ విధానసభలో దిన దినాభి వృద్ధి చేందుతూ ప్రసిద్ధి గాంచిన మణికొండ కౌన్సిల్ పరిధిలోని జనాభాకు అనుకూలంగా రహదారుల నిర్వహణ లేదని ఉదయం సాయంత్రపు వేళల్లో పైప్ లైన్ రోడ్డు పూర్తిగా వాహనాలతో అష్ట దిగ్బంధం కావడం వలన వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని, హుడా కాలనీ శ్రీజ కూడలిలో, సెక్రటేరియట్ కాలనీ రేణుకా ఎల్లమ్మ గుడి నుండి లాలమ్మ గార్డెన్ దిలీప్ సూపర్ మార్కెట్ కూడలి వరకూ రహదారి పరిస్థితి అతి దుర్భరంగా తయారయ్యిందని, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేనందు వలన వాగులై పారుతున్నదని ఈ నేపథ్యంలో గతంలో నిన్న వర్షా కాలంలో త్రవ్వకాలు చేసిన విషయం, ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయమై మునిసిపల్ అధికారులకు బీ.ఆర్.ఎస్ పార్టీ తరపున సమాచారం ఇచ్చినను నిమ్మకు నీరెత్తినట్టు మిన్నకుండి అట్టి రహదారులు భాగు చేయక పోవడం విడ్డూరంగా ఉన్నది. సాయిరాం కాలనీలో వైన్స్ షాప్ మూలంగా అక్కడి ప్రజలు నానా అవస్థలకు గురవు తున్నారని, మూత్ర విసర్జనలతో అట్టి ప్రాంతం కంపు వాసనలతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కుంటు ఆవేదన చెందుతూ, స్థానిక ఎల్లమ్మ మందిరంకు ఎదురుగా 100 మీటర్ల దూరం లోపే సంబంధిత అధికారులు వైన్స్ షాప్ పర్మిషన్ ఎట్లా ఇస్తారని ప్రశ్నింస్తు వెంటనే వైన్ షాప్ తరలించాలని లేనిచో రాబోయే కాలంలో ప్రజల మద్దతుతో నిరసన కార్యక్రమాలు చేపడతామని మణికొండ భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మణికొండ భారత రాష్ట్ర సమితి తరఫున ముత్తంగి లక్ష్మయ్య, యాలల కిరణ్, హరి, శ్రీనివాసా చారి, బీట్లగో రాజు, కిరణ్, శ్రీనివాస్, రాములుతో పాటూ స్థానిక నివాసులు తమ నిరసనను వ్యక్తం చేయడం, ప్రజా సంక్షేమం దృష్ట్యా ఇప్పటికైనా సంబంధిత అధికారులు మేలుకొని అద్వానముగా ఉన్న రహదారులను బాగు చేస్తు డ్రైనేజీ వ్యవస్థను సరి చేస్తే స్థానిక ప్రజలకు, వాహన చోదకులకు, బాటసారులకు మేలు చేసిన వారౌతారని, అట్లాగే ట్రాఫిక్ నియంత్రణకు సరియగు ఏర్పాట్లు చేయాలని పోలీస్ యంత్రాంగం పూనుకోవాలని డిమాండ్ చేస్తూ మరియు వైన్ షాప్ ను వెంటనే అక్కడినుండి తరలించాలని బీ.ఆర్.ఎస్ పార్టీ తరపున మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ తెలిపినారు.

## జాతీయ వ్రేస్టలింగ్గ్ చాంపియన్కు సన్మానం



రాజేంద్ర నగర్ ప్రజా బలం ప్రతినిధి 25 నవంబర్ 2024 ఉత్తరాఖాండ్ లో జరిగిన జాతీయ వ్రేస్టలింగ్గ్ చాంపియన్షిప్ 92 కిలోల పోటీలలో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించిన మణికొండ క్వార్టర్స్ నివాసి గొర్రె సునిల ప్రభాకర్ల సుపుత్రుడు కైలాష్ కిరణ్ కు ఆదివారం రోజున బంధు మిత్రుల బృందం ఆదరణతో ఆప్యాయతతో మిఠాయిలు పంచు కుంటు ఆనందంగా ఆట పాటలతో వీధి పొడుగునా టపాకాయలు పేల్చుతూ డప్పు వాయిద్యాలతో ఊరేగింపు జరిపిన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించిన మణికొండ యువజన బృందం ఠాకూర్ దీపక్ సింగ్ కార్యక్రమంలో పాల్గొన్న సాయి కిరణ్, భాను చందర్, బుద్ధోల్ బాబు, అందె లక్ష్మణ్ రావు, శక్తీమన్, శ్రవణ్, ఆదిత్య, కార్తీక్, చోటులాల్ సింగ్, అనీష్, నరేందర్, మహేష్, జ్ఞానేశ్వర్, భాను, రాజు, మోక్షిత్, తది తర స్నేహ బృందం పాల్గొన్నారు.



## ఇంకా ఎన్నాళ్లు అడవి బిడ్డలకు ఈ కష్టాలు .

- పాలకుల ప్రేమ మాటల్లోనే.. చేతల్లో కాదా?
- ప్రభుత్వాలు, పాలకులు మారిన మారని గిరిజనుల తలరాతలు .
- ఏళ్లు గడుస్తున్నా పూర్తికాని ఇసుక వాగు బ్రిడ్జి నిర్మాణం .
- కలెక్టర్ సాబ్ మీరైనా ఈ గిరి పుత్రుల రహదారి కష్టాలను తీర్చండి.

సామాజిక కార్యకర్త , లాయర్ కర్నే రవి



**భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రతినిధి , నవంబర్ 25 (ప్రజాబలం ) : –** ఐదు సంవత్సరాలకు ఒకసారి ప్రభుత్వాలు పాలకులు మారుతున్న గిరిపుత్రుల తలరా

తలు మాత్రం మారడం లేదని, గిరిజన గ్రామాల ప్రజలు సరైన రహదారి సౌకర్యం లేక చెప్పుకోలే

ని కష్టాలతో మగ్గిపోతున్నారని వారి కనీస అవసరాలు తీర్చుకో

వడం కోసం ఓ యుద్ధమే చేయాల్సి వస్తుందని, సామాజిక కార్యకర్త , లాయర్ కర్నే రవి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన అశ్వాపురం మండలంలోని ఆదివాసి గ్రామాలై

న ఎలకల గూడెం, గొందిగూడెం గ్రామాలను సందర్శించి గిరిజన ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కర్నె రవి మాట్లాడుతూ...

మండల పరిధిలోని గొందుగూడెం తుమ్మలచెరువు గ్రామ పంచాయ

తీలలో గల లోతు వాగు, ఇసుక వాగుల పై బ్రిడ్జిలు నిర్మాణం అసం

పూర్తిగా నిలిచిపోవడంతో దశా



బ్దాల కాలంగా ఆయా గ్రామ పం

చాయతీల పరిధిలోని గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు

న్నారని, పేర్కొన్నారు.ఇసుక వాగు పైనా గత పాలకులు అతి ఉత్సాహంతో వంతెన నిర్మాణం చేపట్టారని కానీ , పనులను కాంట్రాక్టర్ మధ్యలోనే నిలిపివేశారని, ప్రస్తుతం పాలకులు బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయకుండా గిరిజన ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఆయన ఆరోపించారు. ఇసుక వాగు వంతెనకు ఆరు కొట్ల యాభై లక్షల రూపాయలు నిధులు విడుదలైన బ్రిడ్జి నిర్మాణా

లను హడావుడిగా ప్రారంభించి ఎందుకు వదిలేశారో గిరిజన ప్రజ

లకు సమాధానం చెప్పాలన్నారు. బ్రిడ్జి నిర్మాణాల పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే సందంగా ఉందని, ఫలితంగా 16 గిరిజన గ్రామాల ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం లేకపోవడంతో వర్షాకాలం వచ్చిందంటే సకాలంలో వైద్య సేవలు పొందలేని దుస్థితి నెలకొందన్నారు. గర్భిణీలు, వృద్ధుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నా

యన్నారు. గిరిజన సంక్షేమం కోసం ఎంతో ఖర్చు చేస్తున్నామని, చెప్తు

న్నా పాలకుల మాటలు కేవలం కాగితాలకే పరిమితం అవుతుం

దని, ఎద్దేవా చేశారు.కేవలం ఎన్నికల సమయంలో కనిపించే నాయకులకు గిరిజన ప్రజల కష్టాలు కన్నీళ్లు తుడిచే సమయం లేదా అని ప్రశ్నించారు.ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇసుక వాగు లోతు వాగు బ్రిడ్జి నిర్మాణాలను వెంటనే ప్రారంభించి, గిరిజన ప్రజల కష్టాలను తీర్చాలని డిమాండ్ చేశారు.గొంది

గూడెం ,ఎలుకలగూడెం , మనుబోతుల గూడెం, భీమవరం, కొత్తూరు,తుమ్మలచెరువు, వెంకటాపురం తదితర గ్రామాల ప్రజల సౌకర్యం కోసం వంతెన,రహదారి నిర్మాణ

లపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించాలని కర్నె రవి విజ్ఞప్తి చేశారు.

## కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం



**కమలాపూర్ ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 25** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా బిసి కార్మిక శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మానకొండూరు శాసనసభ్యులు సత్యనారాయణ, హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వోడితల ప్రణవ్, హాజరయ్యారు. అనంతరం తౌటం ఝాన్సీ రాణి రవీందర్ వ్యవసాయ కమిటీ చైర్పర్సన్ గా ప్రమాణ స్వీకారం చేశారు. వైస్ చైర్మన్ గా దేశిని ఐలయ్య గౌడ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ ఆర్ గ్యారంటీలలో ఇప్పటివరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే ఇస్తుందని అలాగే రైతులకు రుణమాఫీ రెండు లక్షల వరకు చేసిందని ఇంకా రెండు లక్షల పై ఉన్న వారికి కూడా తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. సన్న రకం పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ వారి అకౌంట్లో ప్రస్తుతం జమవుతున్నాయని తెలిపారు. తప్పకుండా మిగతా వాటిని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. మన నియోజకవర్గంలో ఇల్లు లేని వారికి ఇల్లు కట్టిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సురేష్ సురేష్ కుమార్, కమలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చరణ్ పటేల్, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్,మాజీ ఎంపీటీసీ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## తాడికల్ లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి పొన్నం

కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం కేశవపట్నం మండలం తాడికల్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఏమైనా సమస్యలు ఉన్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు లేవని వడ్లు కొనుగోలు చేసిన 24 గంటల లోపే ధాన్యం డబ్బులు పడుతున్నాయని మంత్రి కి రైతులు వివరించారు. ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్ల కొనుగోలు కి క్వింటాలు కి 500 బోనస్ ఇస్తుందని మంత్రి తెలిపారు. తనకి బోనస్ డబ్బులు జమ అయ్యాయని మంత్రి కి రైతులు చూపించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ఆన్లైన్ లో ఎంట్రీ చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. ప్రతిపక్షాలు కావాలని కొన్ని కొనుగోలు కేంద్రాల వద్ద రాజకీయ డ్రామా లు చేశారని రైతులకు ఎక్కడ ఇబ్బందులు లేవని తెలిపారు..

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com